Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| కడప KADAPA | సంపుటి : 02 | సంచిక : 91 | బుధవారం | జనవరి 28, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 02 | Issue No :91 | Wednesday | 28 JANUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# కాసుల కోసం కీచులాటలు..!

- జంజాల మధ్య మొదలైన జగడం
- జేబులు నింపుకోవడానికే జాగ్రత్తలు
- జగన్నాథుని సన్నిధిలోనే చెండాలం శ్రేష్ఠలు
- భక్తులకు దేవుడి కరుణ కావాలి
- భగవంతునికి భక్తునికి మధ్య బేరాలు ఉండాలి
- భేరాలలో బెడిసిగొట్టిన వైనం
- భగవంతుణ్ణి బజారు కీడుస్తున్న వైనం
- పేరుకు సనాతనాన ధర్మ పరిరక్షకులు
- చేసేది పనికి మాలిన ధర్మపు పనులు
- సత్య దేవునికి సత్యంకే సవాళ్లు..?

(పట్నాయక్ ప్రజా భూమి ప్రతినిధి, ఉభయగోదావరి జిల్లాలు)

**ప్రపంచవ్యాప్తంగా ప్రజల ఆరాధ్య పరమ పవిత్రమైన దైవమైన అన్నవరం శ్రీ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో జరుగుతున్న హిందూ సనాతన ధర్మానికి ఎన్ని అగజాట్లు వచ్చినో నని భక్తులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లోని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన అన్నవరం శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో జరుగుతున్న అక్రమాలు తవ్వేకొలది ఊట నీరుల అనేక అక్రమాలు బయటపడుతూనే ఉన్నాయి. సత్యదేవ మీ పవిత్రమైన సన్నిధిలో ఏమిటి అసత్య పనులు..అంటూ భక్తులు ముక్కు మీద వేరే వేసుకుంటున్నారు. సాక్షాత్తు భగవంతునికి నిజరూపమైన బ్రాహ్మ ణోత్తమలు కానుకుల కోసం కీచు లాడు కుంటున్నారు.**





అన్నవరం సత్యదేవునికి దర్శనార్థం వచ్చే భక్తులు ఎంతో నిష్టా గరిష్టతతో వ్యవహరించి వ్రతాలు పూజలు భక్తిశ్రద్ధలతో ఆచరించడం ఈ పుణ్యక్షేత్రంలో ఆనవాయితీ.. అలాంటి పుణ్యక్షేత్రంలో కాలు తీసి కాలు వేస్తే బ్రాహ్మణోత్తములు దర్శనం తో పాటు ప్రతిక్షణం మడితో భక్తిశ్రద్ధలతో ఆ భగవంతుడైనా శ్రీ శ్రీ శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి వారి పాదాల చెంత వ్యవహరిస్తూ భక్తుల పాలిట సాక్షాత్తు దేవుడే అని అభిప్రాయం కలిగిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి సన్నిధిలో వ్రతాలు పూజలు నిర్వహించేందుకు సుమారు 260 మంది ఉండవలసి ఉండగా వీరిలో 20 మంది

2 పేజీలో..



## మాల్దీవులపై ప్రధాని మోదీ పోస్టును వివాదాస్పదంగా అనువదించిన 'గ్రోక్'

- గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మాల్దీవులు అధ్యక్షుడు
- ఇరుదేశాల ప్రయోజనం కోసం పనిచేస్తామని మోదీ ట్వీట్
- మాల్దీవులు ప్రభుత్వం భారత వ్యతిరేక ప్రచారాల్లో పాల్గొందని మోదీ రాసినట్లు గ్రోక్ అనువాదం

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాల్దీవులపై రాసిన పోస్టును 'ఎక్స్' ఏఐ సాధనం 'గ్రోక్' మార్చివేయడం చర్చనీయాంశమైంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాల్దీవుల నుంచి వచ్చిన శుభాకాంక్షలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలుపుతూ సమాధానమిచ్చారు. అయితే 'గ్రోక్' ఈ దౌత్యపరమైన సందేశాన్ని మార్చివేయడం పలు విమర్శలకు తావిచ్చింది. 77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలుపుతూ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు.

- మిగతా 2లో..



## సోషల్‌మీడియాను నిషేధించే బిల్లు ఆమోదం

పారిస్ : 15ఏళ్లలోపు చిన్నారుల సోషల్ మీడియా వినియోగంపై నిషేధం విధించే బిల్లును ఫ్రెంచ్ చట్టసభ సభ్యులు ఆమోదించారు. దిగువ సభలో సోమవారం రాత్రి నుండి మంగళవారం తెల్లవారుజాము వరకు సుదీర్ఘంగా జరిగిన సెషన్‌లో 130 నుండి 21 ఓట్ల తేడాతో తీర్మానం ఆమోదం పొందింది. ఫ్రాన్స్ ఎగువ సభ అయిన సెనెట్ ఆమోదం కూడా పొందితే ఈ తీర్మానం చట్టంగా మారుతుంది. అధిక స్క్రీన్ సమయం నుండి చిన్నారులను రక్షించే చర్యగా అధ్యక్షుడు మాక్రాన్ ఈ చర్యను అభివర్ణించారు. దేశంలో చిన్నారులు మరియు టీనేజర్స్‌ను రక్షించడానికి వేసిన ఈ ఓటు ప్రధాన చర్యగా ఆయన ప్రశంసించారు.

- మిగతా 2లో..



# వారు పడగొడితే.. మనం నిలబెడదాం

**10 జిల్లాల్లో 20కు పైగా ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు**

- పూర్వోదయ నిధులతో సమగ్రాభివృద్ధి
- 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తుల లక్ష్యంగా ప్రణాళికలు
- గ్రామీణ రహదారుల నెట్ వర్క్, లాజిస్టిక్స్ అభివృద్ధిపై దృష్టి
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యానరంగ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : గ్లోబల్ మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. దానికి అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పతులను పండించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా చేపట్టే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు.

2 పేజీలో..

పూర్వోదయ, సాస్కి, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమయంలో సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని... చాలా వరకు ప్రాజెక్టులను పెండింగులో పెట్టేసిందని మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని... అలాగే తక్కువ నిధులను కేటాయిస్తే త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను తొలుత చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.



## దక్షిణ కొరియా దిగుమతులపై సుంకాలు 25శాతానికి పెంపు

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

వాషింగ్టన్ : ఆటోలు, కలప మరియు ఫార్మాస్యూటికల్స్ సహా దక్షిణ కొరియా వస్తువులపై సుంకాలు పెంచనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోమవారం ప్రకటించారు. అమెరికాతో కుదుర్చుకున్న గత వాణిజ్య ఒప్పందానికి అనుగుణంగా దక్షిణ కొరియా వ్యవహరించడం లేదని ఆరోపించారు. తాజా పెంపుతో ఆ దేశంపై సుంకాలు 15శాతం నుండి 25శాతానికి చేరనున్నాయి. వారి ప్రత్యేక హక్కు అయిన మా చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని దక్షిణ కొరియా శాసనసభ అమలు చేయడం లేదని తన సోషల్ మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. టారిఫ్‌ల పెంపు గురించి ముందస్తుగా తమకు తెలియదని దక్షిణ కొరియా అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది.

- మిగతా 2లో..

# మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి

- మంత్రి నారా లోకేశ్
- టీడీపీ బలం, బలగం కార్యకర్తలేనన్న నారా లోకేశ్
- గ్రామ స్థాయి కార్యకర్త పొలిట్ బ్యూరో వరకు ఎదగాలని ఆకాంక్ష
- పార్టీ పదవులకు టర్మ్ లిమిట్ ఉండాలని ప్రతిపాదన
- పెన్షన్లకే ఏటా రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్న మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలోనూ మార్పులు రావాలని, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షుడు పొలిట్‌బ్యూరో స్థాయి వరకు ఎదిగేలా సంస్కరణలు చేపట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని, వారి త్యాగాల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ నిలబడి ఉందని స్పష్టం చేశారు.

6 లో



# ఏపీకి రానున్న రాహుల్ గాంధీ...

- షర్మిల ఆహ్వానానికి గ్రీన్ సిగ్నల్
- ఢిల్లీలో రాహుల్ గాంధీతో సమావేశమైన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల
- ఉపాధి హామీ పరిరక్షణ ఉద్యమంలో పాల్గొనాలని రాహుల్‌కు ఆహ్వానం
- షర్మిల విజ్ఞప్తికి సానుకూల స్పందన... ఏపీకి వస్తానని రాహుల్ హామీ
- వైఎస్సార్ పథకాన్ని ప్రారంభించిన బండ్లపల్లి నుంచే ఉద్యమం ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు.

వివరాలు 2లో..

## సంపాదకీయం

# ఆధునికత–పేదరికం



పెట్టుబడిదారీ సమాజంలో నిరంతరాయంగా కొత్త ఉత్పత్తుల ను మార్కెట్‌లోకి ప్రవేశపెడుతూనే వుంటారు. ప్రధానంగా మధ్యతర గతికి చెందిన వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రక్రియ సాగుతుంది. కొత్త ఉత్పత్తుల వినియోగానికి ఈ తరగతి ప్రజల్లో అత్యధికులు క్రమంగా అలవాటు పడ్డాక పాత నమూనాల ఉత్పత్తులను తయారు చేయడం తగ్గించి వేస్తారు. అప్పుడు మొత్తం జనాభా అంతా కొత్తగా ప్రవేశపెట్టిన సరుకులకే అలవాటు పడవలసివస్తుంది. ఐతే ఆర్థికవేత్తలు మాత్రం వినియోగదారులకు పాత-కొత్త నమూనాల మధ్య ఎంచుకునే స్వేచ్ఛ ఉన్నట్టు, వారిలో అత్యధికులు కొత్త నమూనాలను ఎంచుకుం టున్నారు గనుక దానిని బట్టి పేదరికం తగ్గిపోతున్నట్టు చిత్రించడానికి పూనుకుంటారు. ఇక్కడ ప్రధాన అంశం సామాన్య ప్రజలు కొత్త నమూనాలను వాడుతున్నారా, లేక పాత వాటినా అన్నది కాదు. ఈ కొత్త నమూనాలను కొనుగోలు చేయడం కోసం వారి వద్ద తగినంత ధనం ఉందా, లేక తమ ఇతర నిత్యావసరాలను కుదించుకుంటే తప్ప ఈ కొత్త నమూనాలను వారు కొనుగోలు చేయలేని పరిస్థితి ఉందా అన్నది ప్రధానం. కొన్ని సందర్భాల్లో, శాస్త్ర, సాంకేతిక పురోగమనం ఫలితంగా ప్రజల జీవన స్థాయి మెరుగుపడే పరిస్థితులు ఏర్పడతాయి. ముఖ్యంగా వైద్య రంగంలో మనం దీనిని చూడవచ్చు. ఇంగ్లాండ్ రాజు 8వ హెన్రీ కాలికి అల్సర్ ఏర్పడి అది నయం కానందువలన మరణించాడు. అప్పటికి యాంటీ బయాటిక్స్ ఇంకా కనుగొనలేదు. ఒకవేళ కనుగొని వుంటే ఆ రాజు మరికొంతకాలం బతికి వుండేవాడు. అదే ఇప్పటికాలంలో ఒక పేదవాడికి అదే అల్సర్ వస్తే యాంటీ బయాటిక్స్ వాడి దానిని నయం చేసుకోగలుగుతాడు. దానిని బట్టి ఈ పేదవాడు ఇంగ్లాండ్ రాజు కన్నా ఆర్థికంగా మెరుగైన స్థాయిలో ఉన్నాడని చెప్పగలమా యాంటీ బయాటిక్స్ కనుగొన్న కారణంగా యావత్తు ప్రజానీకం ఆరోగ్య స్థాయిని మెరుగుపరచుకోగలిగింది. అంతే తప్ప పేదరికం నుంచి బైట పడిపోయిందని నిర్ధారించలేము. కాబట్టి పేదరికాన్ని నిర్వచించడానికి మార్కెట్‌లోకి కొత్తగా వచ్చిన సరుకుల వినియోగం చేయగలగడం అనేది ప్రాతిపదిక కాదు. మరోలా చెప్పాలంటే 'ఆధునికత' వేరు, 'పేదరికం' వేరు. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన సరుకులను పొందడానికి ఆ కుటుంబం తనకు అత్యవసరమైన ఇతర సరుకుల వినియోగాన్ని తగ్గించుకోవలసిన పరిస్థితి ఏర్పడితే ఆ కుటుంబం పేదరికం నుంచి బైట పడినట్టు అవ్వదు. కేవలం ఆధునిక సరుకుల వినియోగం బట్టి పేదరికం తగ్గిపోయిందని చెప్పడం సరైంది కాదు. ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు (యుఎన్‌డిపి), పేదరికాన్ని, మానవాభివృద్ధిని అధ్యయనం చేసే ఆక్స్‌ఫర్డ్ సంస్థ (ఒపిహెచ్‌ఐ) కలిసి పేదరికాన్ని నిర్ధారించే ఒక కొత్త, ప్రాతిపదికను రూపొందించాయి. అదే మల్టీ డైమన్షనల్ పావర్టీ ఇండెక్స్. ఒక వ్యక్తి పేదవాడు అవునా కాదా అన్నది నిర్ధారించడానికి ఈ కొత్త పేదరిక సూచీ పది వేర్వేరు అంశాలను ప్రాతిపదికగా తీసుకుంది. అవి స్కూలు చదువు ఎన్ని సంవత్సరాలపాటు సాగింది, శిశు మరణ రేటు, విద్యుత్?సౌకర్యం, తాగునీరు, తాటాకుల పైకప్పు కాకుండా వేరే పైకప్పు ఉన్న ఇల్లు , వంటగ్యాస్ వంటివి పొందగలుగుతున్నారా, బాడీ-మాస్ ఇండెక్స్, బిఎంఐ ( అంటే ఒకానొక ఎత్తు, ఒకానొక వయస్సు ఉన్న వ్యక్తి ఎంతు బరువు కలిగివుండాలి అన్నది తెలియజేస్తుంది), ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం (అంటే బ్యాంక్ అకౌంట్ ఉందా అన్నది) వంటి ప్రాతిపదికలను ఎంచుకున్నారు. ప్రతీ అంశానికీ కొంత వెయిటేజి ఇచ్చారు. వాటిని బట్టి ఆ వ్యక్తి పేదవాడా కాదా అన్నది నిర్ధారిస్తారు. ఐతే, ఈ సూచీ ఆ వ్యక్తి ఆదాయాన్ని కాని, అతడి వినియోగాన్ని కాని ప్రాతిపదికగా తీసుకోలేదు. ఈ కొలబద్దలను బట్టి పేదరికాన్ని నిర్ణయించగలమా ఉదాహరణకు... ఒక వ్యక్తికి బ్యాంక్ అకౌంట్ ఉంది కాని అందులో బాలెన్సు లేదనుకోండి. అప్పుడు అతడు పేదవాడు అవుతాడా కాదా అతడు నివసించే ఇంటి పైకప్పు తాటాకులు కాకుండా టిన్ను రేకులతో ఉందనుకోండి. అప్పుడు అతడి పేదరికం పోయినట్టేనా అతడి బిడ్డలు స్కూలుకు ఎక్కువకాలమే పోయినప్పటికీ, ఆ స్కూలు సక్రమంగా నడవలేదనుకోండి, లేదా, ప్రభుత్వం టీచర్ ను నియమించలేదనుకోండి. అప్పుడు అతడి బిడ్డలకు నాణ్యత కలిగిన చదువు లభించినట్టు భావించాలా అతడు పుట్టుకతోటే పెద్దగా ఎత్తుగా లేడనుకోండి. అప్పుడు అతడి బరువు సూచీ ఉండవలసిన స్థాయిలోనే ఉందని ఎలా నిర్ధారిస్తారు అందుచేత పైన పేర్కొన్న ప్రాతిపదికలను బట్టి యాంత్రికంగా ఆ వ్యక్తి పేదవాడా కాదా అన్నది నిర్ధారించడం సరైంది కాదు.

**ఇక రెండవ అంశం:** ఆధునిక నమూనాల సరుకులను వాడడాన్ని బట్టి పేదరికం నుండి బైటపడ్డాడని నిర్ధారించడం కూడా సరైనది కాదు. ఆ సరుకును కొనుగోలు చేయడం కోసం అతడు తనకు అత్యవసరమైన ఇతర సరుకులను వాడడం మానివేయవలసివచ్చిందా అన్నది చూడాలి. ఉదాహరణకు... పౌష్టికాహారాన్ని పొందడానికి కావలసిన ఆహార వస్తువుల కొనుగోలు అతడు తగ్గించుకున్నాడా అన్నది చూడాలి. ఇక్కడ పౌష్టికాహారం అన్నది మాత్రమే చూస్తే సరిపోతుందని నేననడం లేదు. కాని, ఒక వ్యక్తి పేదవాడా కాదా అన్నది తేల్చడానికి పౌష్టికాహార లభ్యత అన్నది తప్పకుండా ఒక కీలకమైన ప్రాతిపదికగా ఉంటుంది. ఇది మరీ ముఖ్యంగా వెనుకబడ్డ, అభివృద్ధి చెందుతున్న దేశాల విషయంలో కీలకం. అందుకే మన ప్రణాళికా సంఘం పౌష్టికాహార ప్రాతిపదికకు ప్రాధాన్యతనిచ్చింది. కనీస స్థాయిలో ఎన్ని కేలరీల శక్తిని పొందగలగాలి అన్నది నిర్ధారించింది.

మల్టీ డైమన్షనల్ పావర్టీ ఇండెక్స్ వ్యక్తి ఎంత ఆదాయాన్ని పొందుతున్నాడు అన్నది పరిగణనలోకి తీసుకోకుండా తప్పు చేసింది. ఇక ప్రపంచబ్యాంక్ కేవలం ఒక కుటుంబం ఎంత వ్యయం చేస్తోంది అన్నది మాత్రమే పరిగణనలోకి తీసుకుని తప్పు చేస్తోంది. అక్కడ ప్రాతిపదికగా తీసుకుంటున్న ధరల సూచీ మాత్రం తప్పులతడకగా రూపొందించుతున్నది. బేస్ ఇయర్‌గా ఒక సంవత్సరాన్ని ఎంచుకుని ( 1990 లేదా 2000 - ఇలా) ఇక అక్కడినుంచీ పెరుగుతున్న ధరల ప్రాతిపదికన దానిని సవరిస్తూ పోతారు. ఇందులో ఒక ప్రధాన లోపం ఉంది. బేస్‌ఇయర్ తర్వాత కాలంలో వచ్చిన మార్పులను పరిగణనలోకి తీసుకోరు. ఉదాహరణకు: 1990 తర్వాత విద్య, వైద్యం ప్రైవేటుపరం అయిపోయాయి. 1990లో ప్రమాణాన్ని నిర్ణయించినప్పుడు ప్రైవేటుపరం కాలేదు. అప్పుడు చదువుకయ్యే ఖర్చు లేదా వైద్యానికయ్యే ఖర్చు చాలా పరిమితంగా ఉండేది. ఇప్పుడు వాటి ఖర్చు విపరీతంగా పెరిగిపోయింది. కాని ప్రపంచబ్యాంక్ పేదరికాన్ని నిర్ణయించే విధానం ఈ మార్పును పట్టించుకోదు. అందువలన వాస్తవ పేదరిక స్థాయి కన్నా తక్కువగా ఉన్నట్టు నిర్ధారణకు అది దారి తీస్తుంది. యుఎన్‌డిపి తీసుకున్న మొదటి విధానం కుటుంబ ఖర్చును అసలు పరిగణనలోకి తీసుకోనే తీసుకోదు. ఇక ప్రపంచబ్యాంక్ కేవలం కుటుంబ వ్యయాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. కాని మొత్తం మీద రెండు పద్ధతులూ పేదరికాన్ని చాలా తక్కువ చేసి చూపుతాయి. అందుకే ఇప్పుడు మనం ఒక అర్థం పర్థం లేని పరిస్థితిని చూస్తున్నాం. ఒక పక్క ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం ఆకలిగొన్న జనాభా అత్యధికంగా ఉన్న దేశాల్లో భారతదేశం ముందుంది. మనది ఇప్పుడు 115 దేశాలకు గాను 100వ స్థానం కన్నా ఎక్కువగానే ఉంది. మరో పక్క మన దేశంలో పేదరికం దాదాపు అదృశ్యం అయిపోయినట్టు లెక్కలు ప్రకటిస్తున్నాయి ! పేదరికం స్థాయి కన్నా దిగువన ఉన్నవారు ఆ లెక్కల ప్రకారం 2 శాతం కన్నా తక్కువగానే ఉన్నారు. కాని ప్రజానీకంలో అత్యధికశాతం నెలనెలా వచ్చే 5 కిలోల ఉచిత బియ్యం కోసం ఎదురు చూస్తూనే వున్నారు ! గతంలో సోవియట్ యూనియన్ ఉనికిలో ఉన్న కాలంలో అక్కడ పేదరికం పూర్తిగా నిర్మూలించబడింది. దాని వల్ల ఇంటింటికీ ప్రభుత్వం సరఫరా చేసే ఆహారధాన్యాన్ని ఆ ప్రజలు పూర్తిగా వినియోగించవలసిన పరిస్థితి లేక అది వృధా అయ్యేది. దానికి ఇప్పుడు ఇండియా పూర్తి భిన్నంగా ఉంది. ఇక్కడ ప్రభుత్వం సరఫరా చేసే ఆ ఉచిత బియ్యమే కోట్లాది ప్రజల జీవనాధారం అయిపోయింది.

ప్రణాళికాసంఘం గతంలో నిర్ధారించిన ప్రమాణాల ప్రకారం పట్టణాల్లో రోజుకు 2100 కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని, గ్రామాల్లో 2200 కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని ప్రతి వ్యక్తీ పొందగలిగివుండాలి. అలా పొందలేకుంటే ఆ వ్యక్తి పేదరిక స్థాయికి దిగువన ఉన్నట్టే. 1993-94 నుంచి 2017-18 మధ్య కాలంలో , అంటే నయా ఉదారవాద సంస్కరణలు అమలు జరగడం మొదలైన తర్వాత, జాతీయ శాంపిల్ సర్వే వెల్లడించిన గణాంకాలు పేదరికం ఎంతగా పెరిగిపోయిందని చెప్పాయంటే ఆ గణాంకాలను బైట పెట్టడానికి మోడీ ప్రభుత్వం సిద్ధం కాలేదు. వాటిని తొక్కిపెట్టింది. అంతే కాక, ఆ తర్వాత కాలంలో శాంపిల్ సర్వేకు ఉపయోగించే పద్ధతినే మార్చివేసింది. ఇలా ప్రభుత్వం పేదరికాన్ని వాస్తవంగా తగ్గించడానికి పూనుకునే బదులు, వాస్తవంగా ఉన్న పేదరికాన్ని తొక్కిపెట్టి నాటకం ఆడుతోంది. ఒకప్పుడు ప్రపంచంలోనే అతి నాణ్యమైన గణాంక విధానాన్ని అనుసరించే దేశంగా మనకు పేరుండేది. కాని ఇప్పుడు చివరికి ఐఎంఎఫ్? కూడా భారత గణాంక వివరాలను నమ్మదగ్గవిగా లేవని ప్రకటించింది!

## వారు పడగొడితే..

# మనం నిలబెడదాం



గాలేరు-నగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ దిశగా సుమారు 20కు పైగా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, అలాగే 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు అందించవచ్చని అధికారులు సీఎంకు తెలిపారు. సీమ ప్రాజెక్టులతో పాటు... ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలవరం ఎడమ కాల్వ పనులు పూర్తి అయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లవచ్చున్నారు. అప్పుడు పోలవరం-వంశధార నదుల అనుసంధానం ప్రాజెక్టు చేపట్టవచ్చని సూచించారు. ఈలోగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ప్రాధాన్యతల వారీగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రపంచంలో అతిపెద్ద ఉద్యాన క్లస్టర్‌గా రాయలసీమ**

ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించినట్టు మంత్రి అచ్చెన్నాయుడు సీఎంకు తెలిపారు. అలాగే ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మూడేళ్లల్లో 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు విస్తరించేలా ప్రణాళికలు చేపట్టినట్టు వివరించారు. రాయలసీమ ప్రాంతం ఉద్యాన ఉత్పత్తుల విషయంలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని... ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్ గా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. దుబాయికి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి సమావేశంలో వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో రాయలసీమ ప్రాంతం ఉద్యాన రంగంలో అభివృద్ధి చెందడానికి ఆస్కారం మెండుగా కన్పిస్తోందని.. దీనికి అనుగుణంగా ఎకో సిస్టం డెవలప్ అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. దీంట్లో భాగంగా అంతర్జాతీయ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా ఉద్యాన రంగ అభివృద్ధికి అవసరమైన రూరల్ రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ, గ్లోబల్ కనెక్టివిటీ వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పూర్వోదయ ద్వారా వచ్చే నిధులతో పాటు ఉద్యాన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ తదితర లాజిస్టిక్స్ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్ సహా ఆర్థిక, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, పోర్టులు, ఆర్ అండ్ బి శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా

# పార్టీలో మార్పులు రావాలి

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా నియమితులైన 25 పార్లమెంట్ నియోజకవర్గాల కమిటీల కోసం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు**

దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని బలమైన కార్యకర్తల వ్యవస్థ ఒక్క తెలుగుదేశానికే సొంతమని లోకేశ్ అన్నారు. "స్వర్గీయ ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ స్థాపించారో కానీ, మన బలం, బలగం మన కార్యకర్తలే. పుంగనూరులో నామినేషన్ పత్రాలు లాక్కున్నప్పుడు మీసాలు మెలేసిన అంజిరెడ్డి తాత, మాచర్లలో రక్తమోడుతున్నా పోలింగ్ బూత్‌లో నిలబడిన మంజుల, విజయవాడలో కంటిచూపు కోల్పోయినా జై టీడీపీ అన్న చెన్నుపాటి గాంధీ, మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు అని ప్రాణాలు విడిచిన తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే నాకు స్ఫూర్తి" అని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు.

**దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్**

దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిందే టీడీపీ అని లోకేశ్ గుర్తుచేశారు. "1983లోనే రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తి హక్కు వంటివి ఎన్టీఆర్ తెచ్చారు. ఆయన స్ఫూర్తితో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిలా చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ ఆయనే. 75 ఏళ్ల వయసులో కూడా ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల యువకులు ఉన్నారు. నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తారు" అని కొనియాడారు.

**కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11**

చంద్రబాబు ముందుచూపు వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని లోకేశ్ తెలిపారు. 1995లో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని, కానీ నేడు సైబరాబాద్ వల్లే లక్షలాది కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. "మన నాయకుడు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే, కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి 'టీం 11' బ్రాండ్ అంబాసిడర్లు" అంటూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి సంస్థలు ఏపీకి రావడానికి చంద్రబాబుపై ఉన్న నమ్మకమే కారణమన్నారు.

**ఒక్క పెన్షన్ లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం**

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని లోకేశ్ తెలిపారు. "దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం. వికలాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. ఒక్క పెన్షన్లకే ఏడాదికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, 150 రోజుల్లో 16 వేల డీఎస్సీ పోస్టుల భర్తీ వంటివి పూర్తిచేశాం" అని వివరించారు.

**చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది**

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నేతలపై ఉందని లోకేశ్ సూచించారు. "మనం పనులు చేయడం ఎంత ముఖ్యమో, చేసిన పనులను చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. పెన్షన్ చరిత్రను ప్రజలకు వివరించాలి. రూ.200 ఉన్న పెన్షన్?ను మనమే రూ.2 వేలు చేసి, ఇప్పుడు రూ.4 వేలకు పెంచామని స్పష్టంగా చెప్పాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

**గ్రామ పార్టీ అధ్యక్షుడు**
**పొలిట్ బ్యూరో వరకు ఎదగాలి**

పార్టీలో అంతర్గత సంస్కరణల ఆవశ్యకతను లోకేశ్ నొక్కిచెప్పారు. "పార్టీలో ప్రతి పదవికి టర్మ్ లిమిట్ ఉండాలి. ఒకే వ్యక్తి ఒక పదవిలో రెండుసార్లు కంటే ఎక్కువ ఉండకూడదు. వారు ప్రమోట్ కావాలి. ఒక సామాన్య గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్‌బ్యూరో వరకు ఎందుకు రాకూడదు దీనికోసం పొలిట్ బ్యూరోలో పోరాడాను" అని తెలిపారు.

**రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది**

మహానాడులో తీర్మానించిన 'ఆరు శాసనాలను' పార్టీ నాయకులు తప్పనిసరిగా పాటించాలని లోకేశ్ ఆదేశించారు. కార్యకర్తలకే పెద్దపీట వేయాలని, యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహించాలని, సామాజిక న్యాయం పాటించాలని, మహిళలను గౌరవించాలని సూచించారు. అన్నదాతకు అండగా నిలుస్తూ, తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.

# కాసుల కోసం కీచులాటలు..!

పురోహితులు ఇంకా నియమించవలసి ఉంది. ఈ పురోహితులు వారికి వ్రతం యొక్క విశిష్టత స్థల పురాణం వంటి కథలతో భక్తులలో నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో వ్రతాల ఆచరించుకున్న భక్తులు కానుకలు ఇవ్వాలని తద్వారా స్వామివారి కటాక్షం వస్తుందని పురోహిత మహాశయులు భక్తులకు విన్నవిస్తూ వచ్చేవారు.

తద్వారా రోజుకి వేలాది రూపాయల ఆదాయం పురోహిత మహానుభావులకు వచ్చేది. సత్యనారాయణ స్వామి కథానంతరం భక్తులను బ్రాహ్మణోత్తములు కానుకలు వేస్తేనే కటాక్షం వస్తుందని వ్రతమాచరించిన భక్తులకు వాతలు పెడుతూ ధనార్ధనతో సెంటిమెంటు పేరుతో ఆయింట్మెంట్ రాసేవారు. అయితే కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడిన అనంతరం భక్తుల దోపిడీకి గురి అవుతున్న ఆలయాలలో కఠిన నిర్ణయాలను తీసుకుని వాటిని అమలు పరచడంతో బ్రాహ్మణుల ఆదాయానికి అడ్డుకట్ట వేయడం జరిగింది. దీనితో అన్నవరం దేవాలయంలో వ్రత పురోహితులు సత్యనారాయణ స్వామి వారి కథ అనంతరం ఎటువంటి కానుకలు భక్తులను వేయమనడం మానేశారు. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తదితర ముఖ్య నాయకులు సూచనల మేరకు రాష్ట్రంలోని ఉన్న అన్ని దేవాలయాల్లో ఇటువంటి మాటలు చెప్పడం బ్రాహ్మణులు దాదాపు మానివేశాలనే చెప్పవచ్చు. అయితే గత 20 సంవత్సరాలుగా అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి సన్నిధిలో పనిచేస్తున్న కొంతమంది వ్రత పురోహితులు వారి ఇస్తానుసారంగా వ్యవహరించి భక్తుల సొమ్మును కొట్లాది రూపాయల లోనే కొల్లగొట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మచ్చుక మాత్రంగా చిన్న విషయాన్ని భక్తులమందు పాఠకుల ముందు ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాను. ఈ పవిత్ర పుణ్యమైన క్షేత్రంలో ఒక సాధారణ పురోహితుడు గత 20 సంవత్సరాలుగా పనిచేసే వ్రతాలకు స్వస్తి చెప్పి పురోహిత సంఘాలను ఈ పుణ్యక్షేత్ర ఉన్నతాధికారుల మన్ననలను ఉంది వారి తలలో నాలికల వ్యవహరిస్తూ సుమారు కోటన్నర రూపాయలు స్వాహా చేసి ఇటీవల గుండెపోటు అనే నెపంతో ఆత్మహత్య చేసుకున్న సవితాల వీర వెంకట రమణ అలియాస్ వీరబాబు అన్ అనే బ్రాహ్మణుడు వ్యవహారమే అందరి నోటిలో నానుతుంది. ఇతగాడు ఈ పుణ్యక్షేత్ర కార్యాలయంలో అన్ని తానే అంటూ క్రింది స్థాయి నుండి ఈవో చైర్మన్ సాయి వరకు అందర్నీ ఆకట్టుకుని వారి వారికి ఇవ్వవలసినవి ఇస్తూ పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగినట్లుగా వ్యవహరించి దేవుని సొమ్ము కాజేస్తూ వచ్చాడు. ఇతగాడు దోచుకున్న సొమ్ము విషయమై ఇటీవల నూతనముగా వచ్చిన బ్యాంక్ అధికారుల దృష్టిలో పడటంతో ఆ అధికారులు వీరబాబు ని పిలిపించి విషయం వెల్లడించి ఆ సొమ్మును తిరిగి కట్టాలని లేకపోతే పోలీస్ కంప్లైంట్ ఇస్తామని హెచ్చరించడంతో వారం పది రోజుల్లో ఆ వ్యవహారాన్ని చక్కబెట్టడానికి సమయం ఇవ్వగా వారి ఇంటిలో ఉన్న కొంత బంగారాన్ని తాకట్టు పెట్టుకొని సుమారు 28 లక్షల రూపాయలు బ్యాంకులో జమ చేయగా మిగతా సొమ్మును కూడా జమ చేయమని అతనికి బ్యాంక్ అధికారులు హుకుం చేశారు. ఈ నేపథ్యంలో వీరబాబు మరణం అనంతరం ఎవరెవరు ఈ వ్యవహారంలో చేతులు కలిపారో వారి నుండి బ్యాంక్ అధికారులు సొమ్మును వాపస్ చేయించుకున్నారు. ఇంకా మిగతా సొమ్ము సుమారు ఏడు న్నర లక్షల రూపాయలు ఉందని అధికారులు తెలపడం జరిగింది. మొత్తం మీద అరకోటి రూపాయలకు పైగానే ఆ బ్రాహ్మణోత్ముని నుంచి అధికారులు ఇప్పటికే రాబట్టగలిగారు. ఈ నేరస్తుడికి సహకరించిన వారిపై మరి దేవస్థానం అధికారులు ఎటువంటి శిక్ష వేస్తారో వేచి చూడాలి.మొత్తం 59న్నర లక్షలు బ్యాంకు లో వ్రత పురోహితులు నిధి కట్టాలి.అయితే 15 మంది పురోహితులు తో పాటు నేరస్తుడు కట్టాలి. ఇప్పటిదాకా 52 లక్షలు వరకు రికవరీ అయినట్లు తెలిసింది. ఇంకా ఏడున్నర లక్షలు కట్టవలసి ఉంది.అయితే అకౌంట్స్ లో ఇంత వరకు పడిన సొమ్ము ఈ 15 మంది అకౌంట్స్ పడుతుండగా వారు ఆ దొంగ సొమ్ము ని యాదేచ్ఛగా వాడు కొంటు న్నారు. ఈ వ్యవహారం బయటకు వస్తే గాని ఆ సొమ్ము ని తిరిగి బ్యాంకు కి కట్టడం జరుగుతుంది ఇప్పుడు.మరి ఈ సొమ్ము ని ఇంత కాలం వాడుకోవడం నేరం కదా.?అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నేరం చేసినా, నేరానికి ప్రోత్సహిస్తే శిక్ష ఒక్కటే.. ఒక దొంగ దొంగతనం చేసి తరువాత ఆ దొంగ దొరికితే వాడు దొంగిలించిన సొమ్ము తిరిగి చెల్లిస్తే ఆ నేరం పోతుందా..? ఆ విధంగా పరిశీలిస్తే ఈ నేరం లో ఎవరైతే సహకరించరో వారందరి పై కూడ పోలీస్ కేసు నమోదు చేసి, వారి పై క్రమం శిక్షణ చర్యలతో పాటు క్రిమినల్ చర్యలు కూడా తీసికోవాలని పరిశీలకు భావిస్తున్నారు. ఈ నేరాన్ని కప్పిపుచ్చుకొనేందుకు కొంతమంది మధ్యావర్థులు అధికారుల సహకారం తో ఈ కేసు మాఫి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ పుణ్యక్షేత్రంలో ఉన్న బ్రాహ్మణులు ఆటలు మూడు పువ్వులు ఆరు కాయలు మాదిరిగా జరిగేవి. ఈ బ్రాహ్మణోత్వానికి సన్నిహితుడుగా వ్యవహరించిన బ్రాహ్మణోత్తముడు మరొక మహానుభావుడు గురించి దేశ ప్రజలతో పాటు విదేశీయ భక్తులు కూడా సవివరంగా ముందు వచ్చే సంచికలో తెలుసుకోగలరు.

## మాల్దీవులపై ప్రధాని మోదీ పోస్టును

**వివాదాస్పదంగా అనువదించిన 'గ్రోక్'**


ఇరుదేశాల్లో ప్రజల ప్రయోజనం కోసం కలిసి పనిచేస్తామని, మాల్దీవుల ప్రజల శ్రేయస్సుతో పాటు వారికి ఆనందంతో నిండిన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ఆయన మాల్దీవులు అధికారిక భాష 'దివేహి'లో పేర్కొన్నారు.

అయితే 'ఎక్స్' ఏఐ సాధనం 'గ్రోక్' మోదీ పేర్కొన్న సందేశాన్ని వివాదాస్పదంగా మార్చి ఆంగ్లంలోకి అనువదించింది. "మాల్దీవుల్లో భారత 77వ స్వాతంత్ర వేడుకలు జరిగాయి. అందులో మాల్దీవుల ప్రభుత్వం పాల్గొన్నది. ఈ ప్రభుత్వం భారత వ్యతిరేక ప్రచారాల్లో పాల్గొంది" అని వివాదాస్పదంగా అనువదించింది. అంతేకాకుండా గణతంత్ర దినోత్సవం స్థానంలో స్వాతంత్ర దినోత్సవం అని అనువాదం చేయడం గమనార్హం. దీంతో 'ఏఐ' మీద పూర్తిగా ఆధారపడటం మంచిది కాదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ ఫీచర్లన్నీ ప్రయోగదశలో ఉన్నాయని సంబంధిత సంస్థలు కూడా చెబుతున్నాయి. మహిళలు, చిన్నారుల అసభ్యకర చిత్రాలను గ్రోక్ సృష్టిస్తోందంటూ ఇదివరకే భారత్?లో ఆరోపణలు వెల్లువెత్తాయి.

## సోషల్‌మీడియాను నిషేధించే బిల్లు ఆమోదం

2026 విద్యా సంవత్సరం ప్రారంభం నుండి చర్యలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు. సెప్టెంబర్ 1 నుండి నిషేధం అమల్లోకి వచ్చేలా ఫిబ్రవరి మధ్య నాటికి సెనెట్ బిల్లును ఆమోదిస్తుందని ఆశిస్తున్నట్లు దిగువ సభలో మాక్రాన్ పార్టీ రెనీయసెన్స్‌కి నాయకత్వం వహిస్తున్న మాజీ ప్రధాని గాబ్రియేల్ పేర్కొన్నారు. 16ఏళ్లలోపు చిన్నారులు సోషల్‌మీడియా వినియోగించడంపై ఆస్ట్రేలియా ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో నిషేధం విధించిన సంగతి తెలిసిందే. చిన్నారుల సోషల్ మీడియా వినియోగంపై నిషేధం విధించిన రెండవ దేశంగా ఫ్రాన్స్ నిలవనుంది.

## దక్షిణ కొరియా దిగుమతులపై సుంకాలు 25శాతానికి పెంపు



ప్రస్తుతం కెనడాలో ఉన్న వాణిజ్య మంత్రి కిమ్ జంగ్-క్వాన్, అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్‌తో ఈ అంశంపై చర్చలు జరిపేందుకు వాషింగ్టన్ వెళ్లనున్నా రని ఒక ప్రకటనలో పేర్కొంది. అమెరికా మరియు దక్షిణ కొరియా వాణిజ్యం మరియు భద్రతా ఒప్పందాన్ని కుదుర్చుకున్న కొన్ని నెలల తర్వాత, ఉద్రిక్త చర్చలు ముగిసిన అనంతరం ట్రంప్ నుండి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. గతేడాది అక్టోబర్‌లో ట్రంప్ దక్షిణ కొరియా అధ్యక్షుడు లీజే మ్యూంగ్‌తో సమావేశమైన తర్వాత ఈ ఒప్పం దం ఖరారైంది. అమెరికా సుంకాల తగ్గిం పులతో పాటు దక్షిణకొరియా పెట్టుబడి వాగ్దానాలను కూడా చేర్చింది. అయితే ఈ ఒప్పందానికి దక్షిణకొరియాలో చట్టపరమైన అవరోధం ఎదురవుతోంది. అమెరికాకు దక్షిణకొరియా ఎగుమతుల్లో ఆటో పరిశ్రమ 27శాతం వాటాను కలిగి ఉంది. ఇది దేశం యొక్క కార్ల ఎగుమతుల్లో సుమారు సగం ఉంటుంది.

## ఏపీకి రానున్న రాహుల్ గాంధీ...

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఉద్యమంలో పాల్గొనాలని ఆమె చేసిన ఆహ్వానానికి రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించారు. ఏపీ పర్యటనకు వస్తానని, పార్టీ పోరాటంలో భాగస్వామ్యం అవుతానని ఆయన హామీ ఇచ్చినట్టు షర్మిల తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని 10 జనపథ్‌లో ఉన్న రాహుల్ గాంధీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ ఉద్యమంలో పాల్గొనాల్సిందిగా షర్మిల రాహుల్‌ను కోరారు. ఇందుకు రాహుల్ అంగీకరించారని, త్వరలోనే ఏపీకి వస్తానని మాట ఇచ్చారని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వచ్చే నెల 2వ తేదీతో ఉపాధి హామీ పథకం ప్రారంభమై 20 ఏళ్లు పూర్తికానుంది. ఈ నేపథ్యంలో, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామం నుంచే ఈ ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్టు షర్మిల వివరించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆమె వెల్లడించారు.

# తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ పెట్టండి

**క్లోరినేషన్ క్లీనింగ్ బైలాజికల్ టెస్టులు సకాలంలో చేయండి...**
**రక్షిత తాగునీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి...**
**రక్షిత తాగునీటి పథకాల పనులను వేగవంతం చేయండి...**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
రక్షిత తాగునీటి సరఫరా పై నిరంతర పర్యవేక్షణ చేయాలని క్లోరినేషన్ క్లీనింగ్ బైలాజికల్ టెస్టులు నిర్వహించి అనంతరం మాత్రమే తాగునీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.తాగునీటి పథకాల నిర్వహణ సురక్షిత మంచినీటి సరఫరా గ్రామీణ నీటి సరఫరా పథకాల పనుల ప్రగతి పై మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ నందు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావే శం నిర్వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాఆరోగ్యం పట్ల అధికారులు ప్రత్యే శ్రద్ధ తీసుకోవాలని తాగునీటిని సరఫరా పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేసి పరిశుభ్రమైన నీటిని మాత్రమే సరఫరా చేయాలని క్లోరినేషన్ క్లీనింగ్ బైలాజికల్ టెస్టులను సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, మెడికల్ అండ్ హెల్త్, భూగర్భజల శాఖ, విద్యా, మహిళ శిశు సంక్షేమ తదితర శాఖాల అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తాగునీటికి సంబంధించి ఎప్పటికప్పుడు ఓవర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్ చేయడం క్లోరినేషన్ కలిపిన మాత్రమే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రతి నెల బైలాజికల్ టెస్టులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలలు, పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు పంచాయతీలలో తాగునీటి టెస్టులకు సంబంధించిన తేది నివేదిక వివరాలను పొందుపరుస్తూ తప్పనిసరిగా డిస్ప్లే బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సరఫరా చేసేందుకు జలజీవన్ మీషన్ పథకం ద్వారా 534 పనులను మంజూరు కాగా వీటిలో 433 పనులు పూర్తి చేయడం జరిగిందని మరో 101 పనులు పూర్తి చేయవలసి ఉందని వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించే గుత్తేదారులు అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తాగునీటి సరఫరాలో సాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓఓ అండ్ ఎం) పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని అవసరమైన చోట్ల మరమ్మతులు చేయడం, పైపులైన్ల లీకేజీలు వంటివి లేకుండా చూడటం, పంపు హౌస్, మోటార్లు సక్రమంగా పనిచేసేలా చూడటం వంటివాటిపై క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో కె. కన్నమనాయుడు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ సిహెచ్ తిరుమల కుమార్, ఐసిడిసి పిడి షేక్ రుక్సానా సుల్తానా బేగం, జిల్లా వ్యవసాయ అధికారిణి డిఎంఎఫ్ విజయ కుమారి, డిఇవో చంద్రకళ, డిఎం & హెచ్ ఓ, డా. ఎం. సుహాసిని, డిపివో లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీగా పిళ్ళా శ్రీనివాస్ నియామకం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ, తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీగా విజయవాడ కు చెందిన ప్రముఖ న్యాయవాది పిళ్ళా శ్రీనివాసరావు (పి.సి) నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకుడిగా మంచి గుర్తింపు పొందిన శ్రీనివాస రావు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహా లక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కోశాధికారిగా సేవలందిస్తున్నారు. కాగా తన నియామకం పట్ల తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం అధ్యక్షురాలు గద్దె అనురాధ తదితరులకు పిళ్ళా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు

## పకడ్బందీ ఏర్పాట్లతో ఏపీపీఎస్సీ పరీక్షలకు..

### తొలి రోజు 5,718 మందిగాను 2,056 మంది అభ్యర్థులు హాజరు



**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ..**
ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ;
నేటి నుండి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహించనున్న అంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) పరీక్షలను సునిశిత పర్యక్షణలో పకడ్బంది ఏర్పాట్లతో కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ తెలిపారు.నగరంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరీక్షల కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించారు. బిషప్ అజరయ్య కళాశాల పడమట జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నగరంలో ఈనెల 27 నుండి 31వ తేదీ వరకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ లెక్చరర్ (లైబ్రేరియన్ సైన్స్), ఏఈఈ (సివిల్), హార్టికల్చర్ ఆఫీసర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల పోస్టుల భర్తీకి సంబంధించి 17 నోటిఫికేషన్లకు సంబంధించి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలి రోజు పరీక్షలకు సంబంధించి 24 కేంద్రాలలో 5,718 మంది హాజరు కావల్సి ఉండగా 2,056 మంది అభ్యర్థులు హాజరు కావడం జరిగిందని 3,662 మంది అభ్యర్థులు గైరుహాజరు అయిన్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలలో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ, విద్యుత్, వైద్య ఆరోగ్యం, రవాణా, పోలీస్ తదితర శాఖలు పర్యవేక్షణలలో పకడ్బంది ఏర్పాట్లతో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం ఏర్పాటు చేయడం జంరిగిందని విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా సంబందిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ తెలిపారు.

## వైసీపి గ్రామ కమిటీలు చురుగ్గా పనిచెయ్యాలి

**సమావేశంలో ప్రసంగిస్తున్న వైసీపి రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరీ రెడ్డి**



ప్రజాభూమి, సిద్దవటం
గ్రామ కమిటీలతోనే వైఎస్ఆర్సిపి అభివృద్ధి చెందు తుం దనివైఎస్ఆర్సిపి రాష్ట్ర మహి ళా ప్రధాన కార్యదర్శి ఏకు ల రాజేశ్వరి రెడ్డి అన్నారు. సిద్ధవటం మండలం పెద్దపల్లి పంచాయతీ, కాశిరెడ్డి నాయన స్వామి ఆలయ సమీపంలో మ ంగ ళ వార ం వైయస్సార్సీపి రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, రాజంపేట నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కెవి సుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ,జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి,మండల పరిశీలకులు కూండ్ల ఓబుల్ రెడ్డి,రైతు విభాగం మండల కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, మండల యూత్ కన్వీనర్ కృష్ణ చైతన్య, మండల ఉపాధ్యక్షుడు నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, వావిళ్ళ శ్రీనివాసుల రెడ్డి పార్టీ నాయకులు మండల బీసీ నాయకుడు కాడే శివయ్య నాయుడు, మండల యూత్ నాయకుడు కేవై.వెంకటసుబ్బయ్య తదితరులు మాట్లాడుతూ 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైయస్సార్సీపి పార్టీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిచేసిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. 2029లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తధ్యమని దాన్ని ఎవరు ఆపలేరన్నా రు. ప్రతి గ్రామం నుంచి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరికి మేలు జరిగే లా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక ర్తలకు ఏదైనా జరిగితే వారిని ఆదుకునేందుకు వైసీపీ గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ గుర్తింపు కార్డు ద్వారా భీమా సౌకర్యం కల్పించాలని పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు.

అందులో భాగంగానే గ్రామపంచాయతీలో తొమ్మిది రకాల అనుబంధ కమిటీలు 15మందితో గ్రామ కమిటీని ఎన్నుకున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీష్, పిడుగు సుబ్బారెడ్డి, కెవి సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, షేక్ సర్దార్, అనుపల్లయ్య, రామ్మూర్తి, రామిరెడ్డి,మల్లారెడ్డి, దీపం సుబ్బయ్య, రాయుడు, పెద్దపల్లి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశాంతికి భంగం కల్గించే వారిపై జీరో టాలరెన్స్

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS**
**బౌండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ నేరాలకు పాల్పడిన రౌడీషీటర్ పై పుట్లూరు పోలీసులు కఠిన చర్యలు**
**బౌండోవర్ సమయంలో ఇచ్చిన ష్యూరిటీ అమౌంటు కట్టించేలా పోలీసుల చర్యలు**
**పాత పంథా కొనసాగిస్తూ నేరాలు చేస్తే పోలీసులు గుర్తించరనుకునే వారికి ఇదొక కనువిప్పు**

ప్రజాభూమి, పుట్లూరు
పుట్లూరు మండలం గరుగుచింతలపల్లి గ్రామానికి చెందిన మంజుల నవీన్ పై రౌడీషీట్ ఉంది. ఇతను 2014 నుండీ మొత్తం 12 నేరాలకు ఒడిగట్టాడు. వివిధ నేరాలకు పాల్పడుతూ ప్రజాశాంతికి భంగం కల్గిస్తుండటంతో 2023 సంవత్సరంలో పి.డి.యాక్టు ప్రయోగించి జైలుకు తరలించారు. బయటికొచ్చాక ముందస్తు చర్యలులో భాగంగా ఇతను సత్ప్రవర్తనతో కొనసాగేందుకు పుట్లూరు మండల తహశీల్దార్ ముందు బౌండోవర్ చేయించారు. ఆ సందర్భంగా రూ. 50 వేలుకు ష్యూరిటీ బాండ్లు ఇచ్చాడు. అయినప్పటికీ ఇతనిలో మార్పు రాలేదు. మళ్లీ పాత పంథా కొనసాగించాడు. గత ఏడాది 2 నేరాలకు పాల్పడ్డాడు. ( క్రైం నంబర్ లు 48/2025, 76/2025 ) ఈనేపథ్యంలో ఇతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పుట్లూరు సి.ఐ సత్యబాబు పుట్లూరు మండల తహశీల్దార్ కు లేఖ రాశారు.

దీంతో మంజుల నవీన్ నుండీ బౌండోవర్ షూరిటీ అమౌంటు కట్టించుకున్నారు. అరాచకాలు, నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం.బౌండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ప్రజా శాంతిని భంగం చేసే వ్యక్తులపై పోలీస్ శాఖ ఏ సహనం చూపదు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై తక్షణం కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే చట్టంలోని గరిష్ట శిక్షలను కూడా అమలు చేస్తాం" అని జిల్లా ఎస్పీ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే ప్రతి వ్యక్తి, ఏ స్థాయిలోనైనా ఉన్నా, నిష్పక్షపాతంగా, కఠినంగా చర్యలు ఎదుర్కొంటాడు. ప్రజలకు విజ్ఞప్తిఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. ప్రజా శాంతి భద్రతను భంగం చేసే ప్రయత్నాలు ఎప్పటికీ సహించబడవు ప్రజా శాంతిని భంగం చేసేవారిపై ఏమాత్రం ఉపేక్షించం చట్టపరంగా కఠినంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.





## కబేళ వద్ద యు పిహెచ్ సీ ఆకస్మిక తనిఖీ

**పలు రికార్డులు పరిశీలించిన ఏపీ మహిళా కమిషన్ సభ్యులు బూసి వినీత**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ రోటరీ నగర్ లో ఉన్న పట్టణప్రాథమిక హెల్త్ కేంద్రాన్ని ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలు భూసి వినీత ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, సిబ్బంది పనితీరు, మౌలిక సదుపా యాల గురించి, రోగులను అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వినీత మాట్లాడుతూ సిబ్బంది అంకితభావంతో బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. ఈతనిఖీలో భాగంగా సిబ్బందిహాజరు వివరాలు తదితర రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి చంద్ తదితరు సిబ్బంది పాల్గొన్నారు.

## జోగిని కలిసిన మైనార్టీ సోదరులు




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ రూరల్, వైఎస్సార్ కాలనీ అక్రమ కేసులో విడుదలైన మాజీమంత్రి జోగి రమేష్ ను గొల్లపూడి 10వ సెగ్మెంట్ ఎంపీటీసీ షేక్ హిమావలి ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులు సోమవారం జోగి స్వగ్రామమైన ఇబ్రహీంపట్నం లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా హిమావలి జోగి కి స్వీట్ తినిపించి సానుభూతిని తెలిపారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశా కిరణం జోగి రమేష్ పై అక్రమ కేసులు బనాయించి కూటమి ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందన్నారు అక్రమ కేసులు చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.. జోగికి అండగా ఉన్న వైఎస్సార్ కార్యకర్తలపై, నాయకులపై ఎన్ని కేసులు పెట్టిన బెదిరేది, చెదిరేది లేదని హిమావలి అన్నారు.జోగి రమేష్ కుటుంబానికి వైఎస్సార్ కుటుంబ సభ్యులు అండగా ఉంటుందన్నారు. సంక్షేమ పథకాల్లో, అభివృద్ధి లో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 2029లో తిరిగి వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం తధ్యమన్నారు.. అన్నింటికీ కాలమే తగు జవాబు ఇస్తుందని.పేర్కొన్నారుకార్యక్రమంలో పెద్ద ఎత్తున మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.



## 8వ అనంతపురం షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ఘనంగా ప్రారంభ వేడుకలు

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
అనంతపురం నగరంలోని కే ఎం టి ఫంక్షన్ హాల్లో అనంతపురం షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ఎనిమిదవ వార్షికోత్సవం ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సీఐ శేఖర్, డాక్టర్ సుప్రజ, రవికాంత్ రమణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీధర్ రావు, రవీంద్రనాథ్ రెడ్డి, ప్రొఫెసర్ సుధాకర్ బాబు, ఆర్ టి ఐ వ్యవస్థాపక అధ్యక్షులు హోన్నూరప్ప, ఆర్టిఏ జిల్లా ఉపాధ్యక్షురాలు బ్రహ్మకల్ అనంత కుమారి, తోట బాలన్న, నాగమల్లి ఓబులేసు, తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ అవగాహనలో భాగంగా "నిర్లక్ష్యం" అనే లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. అలాగే సమాచార హక్కుపై రూపొందించిన లఘు చిత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ, అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ 8వ వార్షికోత్సవానికి దాదాపు 150 లఘు చిత్రాలు వచ్చినట్లు తెలిపారు.వివిధ కేటగిరీల్లో 50 వరకు బెస్ట్ షార్ట్ ఫిలిం అవార్డులు అందజేయనున్నట్లు నిర్వాహకులు రషీద్ భాష (అనంతపురం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు) సభ్యులు, యాంకర్ రమేష్ వెల్లడించారు. అలాగే రెండు జిల్లాలకు చెందిన సోషల్ మీడియా తమ ప్రతిభను చాటుతున్న యూట్యూబర్ 20 మందికి, అత్యుత్తమ ప్రతిభ చూపించిన నటీనటులకు , సాంకేతిక నిపుణులకు 18 విభాగాల్లో ఈ నెల 31వ తేదీన అనంతపురం నగరంలోని రాంనగర్ 80 ఫీట్ రోడ్డులో ఉన్న రాజు గార్డెన్ నందు అవార్డు ఫంక్షన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లఘుచిత్ర నిర్మాతలు, దర్శకులు, నటీనటులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో కెఎంటీ ఫంక్షన్ హాల్ అధినేత మేహేరాజ్ హుస్సేన్, రైస్ మిల్ భాష, ఘంటసాల రామయ్య, రాక్స్ రామాంజి, ఇంజనీర్ రిటైర్డ్ సుధాకర్ బాబు, జిల్లావ్యాప్తంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు తదితరులు పాల్గొన్నారు.





## రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
జిల్లాలోని రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జి జయలక్ష్మితో కలిసి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో భూ సమస్యలకు సంబంధించిన పిజిఆర్ఎస్ అర్జీల పురోగతి, మ్యుటేషన్లు, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, సుమో మోటో కుల ధృవీకరణ పరిశీలన తదితర అంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ ల ద్వారా అందే అర్జీల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వాటిపై సంబంధిత తహసి ల్దార్లు, వీఆర్వోలతో సమీక్షించాలన్నారు. రీ సర్వేకు సంబంధించి గుడివాడ, మచిలీపట్నం డివిజన్ లో జాయిం ట్ ఎల్పీఎంలు అత్యధికంగా ఉన్నాయని, వాటి సంఖ్య తగ్గింపుకు కృషి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్వో కే చంద్రశేఖరరావు, కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డీపీఎమ్ డీసీ నారాయణ, బందరు, గుడి వాడ, ఉయ్యూరు ఆర్డీవోలు పోతురాజు, జి బాలసుబ్రమ ణ్యం, బిఎస్ హేలా షారోన్, సర్వే ఏడి లక్ష్మణరావు, కలెక్టరే ట్ ఏవో రాధిక, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా సమన్వయకర్త రవి కాంత్, ల్యాండ్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెదపాడు పీ ఎం శ్రీ జడ్పీ హైస్కూలు వార్షికోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు.

విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని, సృజనాత్మకతను, ఐక్యతను పెంపొందించడానికి పాఠశాలల్లో వార్షికోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని పెదపాడు పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పెదపాడు పీఎం శ్రీ జడ్పీ హైస్కూల్లో మంగళవారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హెచ్ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు, నృత్యాలు, నాటకాలు ,సంగీత ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొని విద్యార్థులు రాణించాలన్నారు. అకడమిక్ అంశాలతో పాటు క్విజ్ ,వ్యాసరచన, డిబేటింగ్ ,డ్రాయింగ్ , అన్ని సబ్జెక్టులలో ప్రాజెక్టుల రూపకల్పన, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పి శ్రీనివాసరావు, ఫస్ట్ అసిస్టెంట్ జి విజయ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.ద

## ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్‌కి ప్రమాద బీమా కల్పించాలి



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.కామవరపుకోట మండల కేంద్రంలో అంతర్జాతీయ ఎలక్ట్రీషియన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సూర్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్ల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. లైటు కనిపెట్టిన థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ప్రభుత్వం తరఫు నుండి ఎలక్ట్రికల్ వర్కర్స్ కి రాయితీలు అందజేయడంతో పాటు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు టీవీఎస్ రాజు, కంకిపాటిబుచ్చిబాబు డిమాండ్ చేశారు. స్థానిక సౌతన సెంటర్లో కేక్ కట్ చేశారు. సీనియర్ ఎలక్ట్రికల్ వర్కర్ మాధవరావును సత్కరించారు. ఎలక్ట్రికల్ యూనియన్ కమిటీ కార్యవర్గ సభ్యులు తూంపాటి బాలు, కన్నా శ్రీధర్, షేక్ బాషా,కన్నంరెడ్డి మాధవరావు, మంగమూరి అమ్ము, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## హైస్కూల్ ప్లస్ లైబ్రరీ అసిస్టెంట్ కు ఉత్తమ ఉద్యోగిని అవార్డు



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో గ్రంథాలయ సహాయకులుగా పనిచేస్తున్న సున్నం వెంకటలక్ష్మి జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డు రిపబ్లిక్ డే రోజున జిల్లా పరిషత్ చైర్పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ చేతుల మీదుగా అందుకొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గుర్రం గంగాధర్ అధ్యక్షతన విద్యార్థులు, ఉపాధ్యాయులు అవార్డు గ్రహీత సున్నం వెంకటలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ లైబ్రరీ అసిస్టెంట్ గా సున్నం వెంకటలక్ష్మి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపు ఈ అవార్డు అని కొనియాడారు. అవార్డులు మన బాధ్యతను మరింత పెంచుతాయని తెలిపారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వెంకటలక్ష్మి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లవెల్లి గణేష్, మల్లం శ్రీను, రాజారావు, తిమోతి, మల్లయ్య,వసంతరావు, కనకదుర్గ, మంగతాయారు,చంద్రకళ మిగతా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రిషన్ డే.

- అప్పనవీడు నాలుగు రోడ్ల కూడలిలో జెండా ఆవిష్కరణ.
- సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యని కూటమి ప్రభుత్వం.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రపంచ ఎలక్ట్రిషన్ డే సందర్భంగా హనుమాన్ జంక్షన్ (అప్పన వీడు) నాలుగు రోడ్లు కూడలిలో హనుమాన్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ వర్కర్స్ యూనియన్ సిఐటి అనుబంధ సంఘంఆధ్వర్యంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎలక్ట్రిషన్ ఆనందరావు జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి ఎత్తుల రాము అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులను ఉద్దేశిస్తూ కార్యదర్శి మద్దాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ బోర్డుని అమలు చేయటం లేదు కార్డులు రెవెన్యూలో చేయట్లేదని ఆ వేదన వ్యక్తం చేశారు.యూనియన్ గౌరవ అధ్యక్షుడు నల్లి ఆంజనేయులు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు గత ప్రభుత్వం అమలు జరపలేదని, ఎన్నికలలో కూటమి ప్రభుత్వం మాటిచ్చి రెండున్నర సంవత్సరాలవుతున్న అవుతున్న సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయడంలో ఎటువంటి పురోగతి లేదని తీవ్రంగా విమర్శించారు.కార్మికులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వట్లేదు దీన్ని ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చేనెల 12వ తారీకు జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ అందరూ పాల్గొని కార్మిక కూడు రద్దు చేయాలని కోరుతూ జరిగే సమ్మె జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీపతి శీను, ఎన్ రామ్మోహన్రావు, దెయ్యాల సామ్యూల్, కాలుమోలు సుబ్రమణ్యం కృష్ణ,పశ్చిమగోదావరి జిల్లాల ఎలక్ట్రిషన్ వర్కర్స్ కార్మికులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వృద్ధురాలు మృతి



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలం తాళ్లముడు గ్రామం వద్ద జరిగిన కారు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. పెదపాడు ఎస్సై పి.శ్రీను తెలిపిన వివరాల ప్రకారం తాళ్లమూడి గ్రామానికి చెందిన వీరమాచినేని సీతామహాలక్ష్మి 60 సం" రోడ్డు దాటుతుండగా ఏపీ 28 డియర్ 0151 నెంబర్ గల కారు వేగంగా ఢీకొట్టింది.దాంతో మృతురాలు సంఘటన స్థలంలోనే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు పెదపాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతురాలని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన

**పెదపాడు ఎస్ఐ పి. శ్రీను**



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు, పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో, పెదపాడు ఎస్ఐ ఆర్. శ్రీను తమ పోలీస్ సిబ్బందితో కలిసి పెదపాడు మండలం లోని సెంట్ ఆగస్టిన్ స్కూల్ లో విద్యార్థినీ -విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌ల పట్ల జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారు తక్షణమే 1930 హెల్ప్‌లైన్ కు ఫిర్యాదు చేసిన ట్లయితే, పోలీస్ శాఖ వెంటనే సహాయ చర్యలు తీసు కుంటుందని వివరించారు.అదే విధంగా రహదారి ప్రమాదాల సందర్భంలో గాయపడిన వారికి సహాయం చేసిన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న "గుడ్ సమారిటన్ పథకం" ద్వారా రూ.5,000/- నగదు ప్రోత్సాహకం అందజేస్తుందని తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ అనగా తొలి ఒక గంటలోపు క్షత గాత్రులను సమీపం లోని ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించాల్సిన అవసరాన్ని వివరించారు.పోలీస్ దర్యాప్తు ప్రక్రియలో సహాయ పడిన వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ప్రజలు నిర్భయంగా పోలీసులకు సహకరించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణదేవ రాయులు 555వ జయంతోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

శ్రీ కృష్ణ దేవరాయసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవ రాయులు 555 వ జయంతి వేడుక పాలకొల్లు లో ఘనంగా జరిగింది. గాంధీ బొమ్మల సెంటర్ లో వున్న "రాయలు " విగ్రహం వద్ద రాయల అభిమా నులు,సకల కళా సాహిత్యాభి మానులు, వివిధ రాజకీయ నాయకులు తెలుగు భాష గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన శ్రీ కృష్ణ దేవ రాయలకుఘన నివాళులు తోవేడుక నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభు త్వం రాయలు యొక్క జనన, మరణ దినోత్స వం అధికారికంగా నిర్వహించాలని అందుకు భాగస్వామ్య పార్టీలు, ప్రతిపక్షపార్టీలు సహకరించాలని పత్రికాసమక్షంలో కళా సాహిత్యాల బాషాభిమానుల తరపున యర్రంశెట్టి వెంకట రత్నం విజ్ఞప్తి చేయగా జనసేన పార్టీ నియోజక ఇంచార్జ్ బోనం చినబాబు, రైల్వే బోర్డు మెంబెర్ జక్కంపూడి కుమార్, బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు, ప్రతిపక్ష పార్టీ నియోజక వర్గ నాయకులు అడబాల వెంకట రమణ, ముచ్చర్ల శ్రీరామ్ మంత్రి వర్యుల నిమ్మల రామానాయుడు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్లి అమలుకు కృషి చేద్దామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో...వంగా నరసింహరావు, కానూరి జి బాబు,జక్కంపూడి మదన్, చెరుకూరి శ్రీనివాస్, రాయి సూరిబాబు, గుండుమోగుల వీరాస్వామి, ఇనుకొండ శేషాద్రి, జి ఎస్ ఎన్ మూర్తి, చుండూరి రంగ య్య నాయుడు, బళ్ళ లక్ష్మణరావు, బ్యాంకు బాబు, మద్దాల ముత్తాజీ రావు, చవాకుల నరేష్ బాబు, మండేల పణినాథ్,నేదునూరి నరసింహరావు, యామన రామకృష్ణ, మెట్ల ఆంజనేయులు, మంగిన సాయి, మామిడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన హాస్యానందం కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

హాస్యం ఆరోగ్యానికి దివ్య ఔషధ శీ అట్టి ఆరోగ్యాన్ని పాలకొల్లు ప్రజలకు అందించాలని ఉద్దేశంతో క్షత్రియ సంక్షేమ పరిషత్ మరియు రసధుని సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో విశాఖపట్నం నుంచి విచ్చేసిన ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ వారు మంచి మంచి స్కిట్స్ ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. వారిలో ముత్య వెంకటసుబ్రహ్మణ్యం,జబర్దస్త్ ప్రకాష్, పుష్యమి, నక్షత్ర మొదలగువారు పాల్గొన్నారు. ప్రారంభంలో జరిగిన సభకు యర్రంశెట్టి వెంకటరత్నం ఆహ్వానం ప లుకగా కొట్టి భాస్కరరావు అధ్యక్షత వహించారు. ప్రధాన వక్త మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ హాస్యం యొక్క ఆవశ్యకతని దైనందిన జీవితంలో వ్యక్తుల వ్యవహారాలలోనూ, సినిమాలలోనూ, సాహిత్యంలోనూ హాస్యం ప్రధాన రసంగా భాసిల్లుతుందని, హాస్యం మనిషికి ఆనందాన్ని, ఉల్లాసాన్ని మానసిక వికాసాన్ని కలిగించి ఒత్తిడి నుంచి దూరం చేస్తుందని హాస్యం యొక్క ప్రాముఖ్యతను సభికులకు వివరించారు.

ముఖ్య అతిథులుగా క్షత్రియ సంక్షేమ పరిషత్ గౌరవ అధ్యక్షులు కనుమూరి వెంకట రామకృష్ణంరాజు, చేకూరి సూర్యనారాయణ రాజు, కార్యదర్శి డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, కాస్మో క్లబ్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, రుద్రరాజు రామరాజు, దంతులూరి నరసింహారాజు, వేగేశ్న మురళీ కృష్ణంరాజు సాంస్కృతిక కార్యక్రమాల విభాగం కన్వీనర్ వివిఎస్ఎన్ రాజు,బాబు శ్రీ,పెనుమత్స సుబ్బరాజు , వంగా నరసింహారావు, భట్టిప్రోలు సత్యనారాయణ, చిప్పాడ వామనమూర్తి,ర్యాలీ విష్ణుమూర్తి, సివివి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కోలాటి పెద్దిరాజు వందన సమర్పణతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ సభ్యులతో పాటు రసదుని సభ్యులకు కూడా మంచి మంచి స్కిట్స్ ప్రదర్శించి సభ్యులను అలరించారు. అనంతరం క్షత్రియ సంక్షేమ పరిషత్ మరియు రసధుని కార్యవర్గ సభ్యులు కలిసి విశాఖపట్నం ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ ప్రతి నిధులను ఘనంగా సత్కరించారు.



## మధ్యవర్తిత్వంపై అయిదు రోజులు జరిగే శిక్షణ తరగతులు న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలి

- మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకుని కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలి.
- ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ, రాష్ట్రన్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణం నందు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి న్యాయవిజ్ఞాన సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలోని ఎంపిక చేసిన న్యాయ వాదులకు 40 గంటలు 5 రోజుల పాటు జరిగే అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనగా 27.1.26 తేదీ నుండి 31.1.26వ తేదీ వరకు మధ్యవర్తిత్వంపై శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. మధ్యవర్తిత్వంపై మూడవ దఫా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లా వ్యాప్తంగా 35 మంది న్యాయవాదులను శిక్షణా తరగతులకు ఎంపిక చేసి, ఈ శిక్షణా తరగతులు భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. కోర్టులలో కేసులు విపరీతముగా పెరిగిపోవడం వల్ల రాజీయోగ్యమైన కేసులలో ఇరుపక్షాలకు మధ్యవర్తిత్వము నిర్వహించి ఆమోదయోగ్యమైన త్వరితగెత్తిన కేసులు పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇరుపక్షాలతో సయోధ్య కుదిరించి సామరస్య వాతావరణంలో కేసులు పరిష్కారానికి మధ్యవర్తులు మరింత కృషిచేస్తారని తెలియజేశారు. శిక్షణ ఇవ్వడానికి తమిళనాడు హైకోర్టుకు చెందిన మిస్ ఆర్.విజయకమల, మిస్ సత్యరావులను గౌరవ జాతీయ న్యాయసేవాధికార సంస్థ ప్రతిపాదించారని వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున న్యాయవాదులు ఈ సదవకాశాన్ని వినియోగించు కుని మరింత నైపుణ్యాన్ని పెంపొందించికుని, కక్షిదారులకు సత్వర న్యాయాన్ని అందించడానికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని, పర్మినెంటు లోక్ అదాలత్ చైర్పర్సన్ ఏ.మేరీ గ్రేస్ కుమారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు కొనే సీతారాం, ట్రైనర్ మిస్ ఆర్.విజయ్ కమల, సత్య రావులు, తదితరులు పాల్గొన్నారు.




## ఎట్టకేలకు అడవి బాట పట్టిన బెబ్బులి

- ఎనిమిది రోజులు జనవాసంలో హల్ చల్.
- సుమారు 15 పైగా మూగజీవాలు బలి.
- గత వారం రోజులుగా స్తంభించిన వ్యవసాయం పనులు.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో గత వారం రోజులుగా హల్చల్ చేసిన బెంగాల్ టైగర్( బెబ్బులి ) తిరిగి అడవి బాట పట్టినట్లు అటవీ శాఖ అధికారులు ధ్రువీకరిస్తున్నారు. ఈనెల 20వ తేదీన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సరిహద్దు కావిడిగుండ్ల లో జనావాసాల్లోకి ప్రవేశించిన పెద్దపులి గత ఎనిమిది రోజులుగా ఆంధ్రప్రదేశ్, ఏలూరు జిల్లా పందిరి మామిడి గూడెం అటవీ ప్రాంతం గుబ్బల మంగమ్మ గుడి, అంతర్వేదిగూడెం, నాగులగూడెం, వీరన్నపాలెం విప్పలపాడు తాడితోట బుట్టాయి గూడెం వంక బొత్తప్ప గూడెం, రాయిగూడెం, మెట్టగూడెం, చంద్రాయగూడెం, బిల్లిమిల్లి తదితర ప్రాంతాలలో హల్ చల్ చేసి, సుమారు 15కు పైగా మూగజీవాలను బలిగొని తిరిగి కామయ్యకుంట, లంకపల్లి మీదుగా టైగర్ ప్రాజెక్ట్ అభయారణ్యం వైపు ప్రయాణిస్తున్నట్లు కన్నాపురం రేంజ్ అధికారి భాను ప్రకాష్ తెలిపారు. ఈ సమాచారంతో గత వారం రోజులుగా నిలిచిపోయిన వ్యవసాయం పనులతో సతమతమవుతున్న రైతులకు ఊరట కలిగింది.

పెద్దపులి పంజాకు బలైన మూగజీవాల యజమానులు తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు ఏది ఏమైనాప్పటికీ పెద్దపులి అభయారణ్యం వైపు అడుగులేస్తుంది అన్న సమాచారంతో పశ్చిమ ఏజెన్సీలోని ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.



## చిన్న శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



మాఘమాస రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మంగళవారం ఆగిరిపల్లి గ్రామంలోని స్వయంభూ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారు చిన్న శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి తెలిపారు. వేకువఝామున స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేక స్నానం, విశేష అలంకరణతో నిత్య పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు నాగిరెడ్డి పాపా అప్పారావు - వెంకటరమణ దంపతుల ఆధ్వర్యంలో శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహించగా, సాయంత్రం 5 గంటలకు చిన్న శేష వాహన ఉత్సవం, రాత్రి 9 గంటలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదాంతం శేషబాబు, గుడిపూడి అనంతకృష్ణ శాంతి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో సుమారు 25 జంటలు ఉభయ దాతలుగా వ్యవహరించగా, ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, అందుకోసం కుటుంబ సభ్యులందరూ తమ పిల్లలను విద్యాధికులను చేయాలని, ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ పేర్కొన్నారు. పోలవరం జిల్లా చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామంలో చింతూరు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దళిత మహిళా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆవులూరి సత్యనారాయణ ముఖ్య అధితిగా పాల్గొని పై విధంగా అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి అంటే ముందుగా విద్యను ప్రోత్సాహించాలని, ప్రతీ ఒక్క దళిత కుటుంబ సభ్యులు తమ పిల్లలను,తమ తమ కుటుంబ సభ్యులను విద్యను అభ్యశించేలా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా మహిళల పట్ల జరుగుచున్న అరాచకాలను అడ్డుకోవాలి అంటే మహిళ సంఘాలను ఏర్పాటు చేసుకొని ఆయా సంఘాల ద్వారా మహిళల సమస్యలను పరిష్కరించుకోవచ్చునని సూచించారు. ఈ సందర్భంగా దళిత మహిళా సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మహిళా సంఘం అధ్యక్షులుగా గొంది సుబ్బలక్ష్మి, సెక్రటరీగా మెల్లెం మరియమ్మ, కోశాధికారీగా బత్తుల నాగమణి,ఉపాధ్యక్షులుగా విజయలక్ష్మి,గౌరవ సలహాదారులుగా అలివేలు, సంఘ సభ్యులుగా దోమల కోమలి,గంట్ల నాగేశ్వరి మరియు నారా ఇంద్ర లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం నాయకులు మెల్లెం నాగేంద్ర,కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్,కోశాధికారి నక్కా రజనీ కుమార్,లాడే శ్రీనివాసరావు,కట్టా వెంకటరమణ, ఉపాధ్యక్షులు గుబ్బల ఆనంద్, కుంట నుండి జయరాజు,గంగరాజు చింతూరు,వీఆర్ పురం,కూనవరం మరియు ఎటపాక మండలాల నుండి దాదాపుగా వంద మంది సభ్యులు సమావేశంలో పాల్గొనడం జరిగింది.



## ఘనంగా ఎలక్ట్రిషన్ డే

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం ఎలక్ట్రిషియన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ అద్వర్యం లో మంగళవారం ఎలక్ట్రిషన్ డే నిర్వహించారు. యూనియన్ 7వ వార్షికోత్సవం నిర్వహించారు. తాళ్లపూడి మండలం ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో థామస్ అల్వా ఎడిసన్ 1880 జనవరి 27 తారీఖున బల్బు కనిపెట్టడం జరిగిందని, దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 27 న ఎలక్ట్రీషియన్ డే నిర్వహిస్తున్నామని సంఘ కార్యవర్గ సభ్యులు శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎలుబోలు వీర రాఘవేంద్రరావు, కార్యదర్శి గుమ్మడి చంద్రశేఖర్ అధ్యక్షతన జండా వందనం చేసి, ఆళ్వా ఎడిషన్ చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పించారు. సభ్యులందరూ ఐక్యతగా ఉండాలని, అసోసియేషన్ ఇచ్చే రాయితీలు జిల్లా రాయితీలు పొందాలని కోరారు అసోసియేషన్ సభ్యులు కోశాధికారి ఎలబోలు శ్రీనివాస్, భాస్కరరావు, భీమరాజు రమణ యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు

# ఉపాది హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని సిపిఎం ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



కమ్యూనిస్టు పార్టీ ప్రజలందరికీ ఉపాధి హామీ ఉండాలని అప్పటి యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా పోరాడి 2005లో తీసుకొచ్చిన ఉపాది హామీ చట్టాన్ని మార్పులు చేయడం నిరసిస్తూ ఏలేశ్వరంలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ కాంట్రాక్టర్ల ఒత్తిడి మేరకు ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని భారత్ - జి రామ్ జి బిల్లుగా మార్పు చేస్తుందన్నారు. బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయింపు క్రమేపి తగ్గిస్తున్నారని ఈ బడ్జెట్ లో రెండున్నర లక్షల కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పథకం కింద పని దినాలు 100 రోజుల నుండి 200 రోజులకు పెంచాలని, రోజువారి వేతనం 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, పెదపాటి గురవయ్యమ్మ, గోక సత్యవతి, సీలి లక్ష్మి, పూసపాటి దయామని, మిరియాల వెంకటలక్ష్మి దోనేపూడి లక్ష్మి మహిళలు ఉన్నారు.

# ఆహూతులను ఆకట్టుకున్న పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు



కాజులూరు ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం నిర్దేశించిన విధముగా యాన్యువల్ డే అంగ రంగ వైభవంగా నిర్వహించడంతో ఆహుతులను ఇక్కడ విద్యార్థులు చేసిన సాంస్కృతిక, జానపద కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణు మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మరియు సభ్యులు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో గల సాంస్కృతిక, జానపద కళలు వారి నైపుణ్యాలు వెలికితీయడ డానికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం కూడా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సదుపాయాలు కల్పించడమే కాకుండా పాఠశాల వార్షికోత్సవం కూడా నిర్వహించేలా ప్రోత్సహించడం శుభపరిణామన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా అనేక నృత్యాలు, లఘు నాటికలు ప్రదర్శించారు. విద్యార్థినీ, విద్యార్థులకు తర్ఫీదు నిచ్చిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు ఈసందర్భంగా అభినందించారు.

# హసన్ బాదలో అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామసభ

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో సచివాలయం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్స్ పంచారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన 2026బి 27 సంవత్సరానికి సంబంధించి ఆర్థిక ప్రణాళిక పలు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డా..బి.ఆర్ అంబేద్కర్ ముసాయిదా కమిటీలో ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు, గణతంత్ర పాలన కోసం స్థిరమైన రాజ్యాంగాన్ని నిర్మించారని, ఇది ప్రపంచంలో అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగమని, ఈ రాజ్యాంగ నిర్మాణానికి రెండు సంవత్సరముల పదకొండు నెలల పెద్దెనిమిది రోజుల పట్టగా 1949 నవంబర్ 26 న ఆమోదించి,1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చిందని గణతంత్ర దినోత్సవం గురించి వివరించారు. స్వచ్ఛ భారత్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి పారిశుధ్య పనులు కోసం ప్రతీ పంచాయితీకు ఆర్థిక వనరులు సమకూరుస్తున్నాయని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, సిబ్బంది అందరూ కర్తవ్యంతో కాకుండా బాధ్యతతో పనిచేయాలని, స్వచ్ఛ గ్రామం కోసం గ్రామస్థులు కూడా సహకరించాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు. గ్రామస్థుల సూచనలను పరిగణలోకి తీసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు. రామచంద్రపురం డివిజన్ మండల పరిధిలో ఉత్తమ గ్రామ రెవిన్యూ అధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న హసన్ బాద గ్రామ రెవిన్యూ అధికారి నరహరిసెట్టి సత్తిబాబును సర్పంచ్,సిబ్బంది అభినందించారు. సచివాలయం ఆవరణలో సర్పంచ్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఉండూరు పి. ఏ.సి.ఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు,వార్డు సభ్యులు చోడిశెట్టి పాండు రంగారావు పంచాయితీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ సారధ్యంలో నేడు వాసర్ల గార్డెన్స్ నందు అమలా పురం నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ (వర్క్ షాప్) సమావేశం నిర్వహిం చడం జరిగింది. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు సమన్వయంతో పనిచే యాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీలు బొమ్మి ఇశ్రాయేల్ ,కుడుపూడి సూర్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి బాబీ ,రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు ,వంటెద్దు వెంకన్నాయుడు ,కటకంశెట్టి ఆదిత్య ,అమలాపురం పరిశీలకులు కర్రి పాపరాయుడు,మాజీ ఎంపీ చింతా అనురాధ యస్ ఇ సి మెంబెర్స్ కుడుపూడి బాబు,భరత్ భూషణ్ .మరియు మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,మండల స్థాయి నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తీరనున్న త్రాగునీటి కష్టాలు

## కన్నాయిగూడెంలో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన.

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయతీ పరిధిలో గల జల జీవన్ ద్వారా కన్నాయిగూడెం 25.30 వేల వ్యయంతో, రేకపల్లి పంచాయతీలోని ఉమ్మడివరం 16.60 వేల రూపాయలు వ్యయంతో నిర్మించబోతున్న నీళ్ల ట్యాంకులతో ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చేందుకు కీలక అడుగు పడింది, దీంతో ఆయా గ్రామాల ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీరనున్నాయి. పంచాయతీ నిధులతో నిర్మించనున్న మినీ వాటర్ ట్యాంక్ పనులకు ఎంపీపీ కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ పిట్టా రామరావుతో కలిసి మంగళవారం కొబ్బరికాయ కొట్టి అధికారికంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఈ మినీ వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నిర్మించిన వసతులను గ్రామ ప్రజలు బాధ్యతగా కాపాడుకుంటూ, నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలని ఆమె కోరారు. సర్పంచ్ పిట్టా రామరావు మాట్లాడుతూ, పంచాయతీ నిధులను ప్రజా ప్రయోజనాల కోసం వెచ్చిస్తున్నామని, ఈ వాటర్ ట్యాంక్ అందుబాటులోకి రావడం వల్ల కన్నాయిగూడెం ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు పోడియం శ్రీరామ్మూర్తి, నాయకులు సోడి.మల్లయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు మాదిరెడ్డి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రేఖపల్లిలో ఘనంగా జాతీయ ఎలక్ట్రిషన్ డే

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



మండల కేంద్రంలోని రేఖపల్లి వద్ద జాతీయ ఎలక్ట్రిషన్ డే వేడుకను మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్, విద్యుత్ ను కనుగొన్న మైఖేల్ ఫారడే, అలాగే జిల్లా ఎలక్ట్రిషన్స్ దైవంగా కొలిచే మోదుకొండమ్మ అమ్మవారు చిత్ర పటాలను పూల మాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి, విద్యుత్ సిబ్బందికి ప్రతీకైనా నీలం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు సీనియర్ ఎలక్ట్రీషన్లు మాట్లాడుతూ విద్యుత్తు మన జీవితాలలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది మన ఇళ్లను వెలుగులో ఉంచడానికి, ఎలక్ట్రానిక్ పరికరాలను నడపడానికి, అనేక ఇతర పనులకు ఉపయోగపడుతుందని, అటువంటి విద్యుత్ వినియోగంలో ఏమైనా అంతరాయం కలిగినా, విద్యుత్ ఉపకరణాలు రిపేర్ కు వచ్చిన వాటిని మనం రిపేర్ చేస్తుంటామని అన్నారు. నేటి ఈ సమాజంలో ఎలక్ట్రిషన్ ఎంతో అవసరం అని, మన ఏరియాలో గోదావరి వరదలు పోలవరం ప్రాజెక్టు వల్ల నూతన కట్టడాలు ఏవి కట్టకపోవడం వల్ల ఎలక్ట్రిషన్ ఉపాధి కోల్పోతున్నారని కొందరు ఎలక్ట్రిషన్ కు ఉపాధి లేక వ్యవసాయ కూలి పనులకు కూడా వెళుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఈ తరుణంలో ఎలక్ట్రిషన్ ని ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యుత్ సిబ్బందికి పనిముట్లు ఇచ్చి ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా గంగరాజు, ముంజపు శివరావు, కడుపు దుర్గారావు, ముత్యాల శంకర్రావు,ముత్యాల రాంబాబు, నాల్లారపు దుర్గారావు, రమేష్, కడుపు గాంధీ, బాగుల శంకర్రావు, రవితేజ, ఐపతిరావు, వెంకన్న, ప్రసాద్, రాజు, కడుపు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన

## కొత్తపేట డీఎస్పీ సుంకర మురళి మోహన్



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళి మోహన్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం ప్రతిభావంతమైన అధికారులకు అందించే ఈ పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. అమలాపురంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా చేతుల మీదుగా డీఎస్పీ సుంకర మురళి మోహన్ ఈ అవార్డును స్వీకరించారు. లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందించినందుకు ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. అలాగే మోంథా తుఫాన్ సమయంలో, ఇరుసుమండ బ్లోఅవుట్ ఘటన సందర్భంగా అలసత్వం లేకుండా అహర్నిశలు విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు కృషి చేసినందుకు అధికారుల ప్రశంసలు అందుకున్నారు. డీఎస్పీ సుంకర మురళి మోహన్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించడం పోలీసు శాఖకు గర్వకారణంగా నిలిచింది.

## ఆలమూరు రైటర్ సుబ్రహ్మణ్యంకు ఉత్తమ సేవా పురస్కారం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ఆలమూరు - గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవ పురస్కార అవార్డును ఆలమూరు పోలీసు స్టేషను రైటర్ రాయుడు సుబ్రహ్మణ్యం అందుకున్నారు. అమలాపురం జిఎం సి బాలయోగి స్టేడియంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా ఎప్పీ రాహుల్ మీనా ల చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈయన ఆలమూరు రైటర్‌గా ఎంతో బాధ్యతగా సేవలందిస్తూ అందరి మన్నలను అందుకుంటున్నారు. అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. పురస్కారం అందుకున్న సుబ్రహ్మణ్యంను రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, స్థానిక ఎస్సై నరేష్ తదితరులు అభినందించారు.


## జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయుడు నాగ సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జిఎంసి బాలయోగి స్టేడియంలో సోమవారం నాడు జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను గుబ్బల నాగ సత్యనారాయణ,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,వన్నె చింతలపూడి-సమనస ప్రధానోపాధ్యాయులు వారు అవార్డు అందుకున్న సందర్భంగా. ఇరుగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎస్ఎంసి చైర్మన్ మరియు సభ్యులు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులు ఆర్ ఎస్ ఎస్ లో చేరి భారత దేశ అన్యోన్యతకు కృషి చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ (ఆర్ ఎస్ ఎస్) కాకినాడ జిల్లా ఏలేశ్వరం లోని కళాశాల విద్యార్థుల శిబిరంలో వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల లో పిఠాపురం రామచంద్రరావు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ గోదావరి విభాగ్ కుటుంబ ప్రబోధన్ అధ్యక్షతన వి ఎస్ ఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ సత్యనారాయణ సారధ్యంలో ఉమ్మిడి వెంకట్రావు భారతీయ జనతా పార్టీ పూర్వ ఉపాధ్యక్షులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనియున్నారు. రామచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ కార్యక్రమంలో కళాశాల విద్యార్థుల శిబిరంలో పాల్గొని దేశ అన్యోన్యతకు కృషి చేయాలని ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అదే విధంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ దేశంలో తన వంతు సహాయంగా ఈ యొక్క కళాశాలలో పాల్గొని కాకినాడ కైట్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల శిబిరంలో పాల్గొని దేశ అన్యోన్యతకు పాల్పడాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో గొల్లపూడి గణేష్ గోరక్షణ విభాగ బోనుమంతి శ్రీనివాస్ మధ్య నాగ జగదీష్ జగ్గంపేట కానీ ఖండ సేవా ప్రబుక్, రామకుర్తి సూర్యనారాయణ దొంతంశెట్టి సుబ్రహ్మణ్యం, తదితరులు విద్యానీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఉపయోగించుకొని స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందాలి : ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్




ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో అందించే శిక్షణలను ఉపయోగించుకొని స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు తమ వ్యాపారాలలో మరింత అభివృద్ధి చెందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణుచరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో వ్యాపారవేత్తలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈలు) అభివృద్ధి లక్ష్యంగా వరల్డ్ బ్యాంక్ నిధులతో నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెనర్ ఏర్పాటే లక్ష్యంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అనంతపురము స్పోక్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, దీని ద్వారా స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలకు ఉపయోగపడే వేదికను ఉపయోగించుకొని తమ వ్యాపారాలలో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.



ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద జీడీపీ కలిగిన దేశమని, త్వరలోనే 3వ స్థానానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. దేశంలో సంపద సృష్టి వేగంగా జరుగుతోందని, ఇది వ్యాపారవేత్తలకు గొప్ప అవకాశమన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న 5 రోజుల ఎంట్రప్రెన్యూర్‌షిప్ (వ్యాపారవేత్తలుగా ఎదిగే) శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. మీ ఆలోచనను ఒక వస్తువుగా మార్చి, అది మార్కెట్లోకి వెళ్లి విజయవంతం అయ్యే వరకు ప్రతి దశలోనూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మీకు అండగా ఉంటుందన్నారు. ఇది ప్రభుత్వంతో పాటు పరిశ్రమలు, విద్యాసంస్థలు మరియు పెట్టుబడిదారుల కలయికతో నడిచే ఒక ప్రైవేట్ ఇండస్ట్రీ డ్రివెన్ ఇన్స్టిట్యూట్ అని అన్నారు. వ్యాపారవేత్తలుగా మారాలనుకునే వారు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ 5 రోజుల శిక్షణను క్రమశిక్షణతో ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ డా.ఆర్.హఫీజ్ భాషా మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం జనవరి 27-31 తేదీ వరకు నిర్వహిస్తారని, దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకొని, వ్యాపార నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం తమ వ్యాపార ఆలోచనలను సమర్పించాలని, ఉత్తమ ఆలోచనలను ఆర్.టి.ఐ.హెచ్ నిర్వహించ బోయే ఫ్యూచర్ ఫౌండర్స్ ప్రోగ్రామ్‌లో చేర్చుకుంటామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా యువతలో వ్యాపార దృక్పథం పెరగాలని, రాబోయే రోజుల్లో జిల్లా నుంచి మరిన్ని స్టార్టప్‌లు రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఇందులోభాగంగా అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ - ఎస్కేయూ సీఈఓ డా. చంద్ర మౌళి వ్యాపార దృక్పథం పై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. వ్యాపారంలో విజయం సాధించాలంటే వినూత్న ఆలోచనలు, నిరంతర అధ్యయనం, సమస్యలపై పరిష్కార దృక్పథం అవసరమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డి-హబ్ వ్యవస్థాపకురాలు మరియు డబ్ల్యుఈ హబ్ మెంటర్ వసుంధర కొప్పుల, వేణు మోటార్స్ వ్యవస్థాపకులు డి.వేణుగోపాల్, ఎంఎస్ఎంఈ ప్రతినిధులు, 70 మంది ఎంటర్‌ప్రెన్యూర్లు, వ్యాపార ఆశావహులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చిన్నారులు నాట్య ప్రదర్శన



ప్రజా భూమి, ధర్మవరం

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధర్మవరం పట్టణం బ్రాహ్మణ వీధికి చెందిన శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ నాట్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు బాబు బాలాజీ మాట్లాడుతూ.. రామ లాలిత్య, వారి నలుగురు శిష్య బృందం కలసి అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. లీల, ముత్య భావన,లాస్య, ధృవశ్రీ శిష్యులు నాట్య ప్రదర్శన చేశారు. చిన్నారుల నాట్య ప్రదర్శన అందర్నీ ఆకర్షించాయి. అనంతరం పుట్టపర్తి జిల్లా శ్యామ్ ప్రసాద్ గురువులను సన్మానించారు. పిల్లలకు బహుమతుల్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని బాబు బాలాజీ వారి బృందాన్ని అభినందించారు.

## సజ్జలను కలిసిన వైకాపా నాయకులు జుబేర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తాడేపల్లి వైయస్సార్సీపి ప్రధాన కార్యాలయంలో వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లీల అప్పిరెడ్డిని హిందూపురం కు చెందిన వైకాపా యువ నాయకులు జుబేర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా నేతలకు పుష్ప గుచ్చాలతో శబరిమలై అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా జుబేర్ ను ఆప్యాయంగా పలకరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. నాటి వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ పార్టీని పటిష్టం చేయాలని సూచించినట్లు చెప్పారు. అదే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అక్రమాలు పట్ల ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ప్రజలకు అండగా నిలవాలని వైసిపి పెద్దలు సూచించినట్లు జుబేర్ వివరించారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇవ్వండి - ఏపీయూడబ్ల్యూజే డిమాండ్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

కరువుకు నిలయమైన జిల్లాలో చాలా మంది సీనియర్ జర్నలిస్టులు, ఔత్సాహిక జర్నలిస్టులు సొంత పత్రికలు ఏర్పాటు చేసుకుని వాటి నిర్వహణతో సామాజిక సేవ చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారని, ఈ నేపథ్యంలో అక్రిడిటేషన్ జీవో నిబంధనలను సడలించి మీకున్న విశేష అధికారాలతో జిల్లా అక్రిడేషన్ కమిటీ ఆమోదంతో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూడబ్ల్యూజే) డిమాండ్ చేసింది.యూనియన్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ , కార్యదర్శి షేక్ మహమ్మద్ అయూఫ్‌ల నేతృత్వంలో జర్నలిస్టులు మంగళవారం ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. జిల్లావ్యాప్తంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో పాటు అనేకమంది జర్నలిస్టులు చిన్న, మధ్యతరహా పత్రికలు అడుక్కుంటూ స్మాల్ అండ్ మీడియం విభాగంలో పనిచేస్తున్నారని ఇన్చార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

**సానుకూలంగా స్పందించిన ఇంచార్జ్ కలెక్టర్**

ఏపీయూడబ్ల్యూజే విన్నపం పట్ల ఇంచార్జ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీకి సంబంధించి సభ్యుల నియామక ప్రక్రియ ముగియడంతో త్వరలోనే కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. దీనిపై ఐఅండ్ పీఆర్ ఏడితో జర్నలిస్టుల అక్రిడిటేషన్ల మంజూరుకు సంబంధించిన వివరాలన్నీ చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేపీ కుమార్, పూలశెట్టి చలపతి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేంద్ర నాథ్ రెడ్డి, జిల్లా కమిటీ అధ్యక్షుడు రసూల్, చిన్న పత్రికల సంఘం ప్రతినిధులు చౌడప్ప, డేవిడ్, బాబ్జన్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు బివి రెడ్డి, ప్రజాభూమి స్టాఫ్ రిపోర్టర్ రాజా హెూన్నూర్, జయరామిరెడ్డి, పలువురు ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఆలోచనతో మంత్రి సత్య కుమార్ పనిచేస్తున్నారు -- హరీష్ బాబు

**రైతు పొలానికి నీరు చేరాలన్నదే ప్రభుత్వ సంకల్పం -- హరీష్ బాబు**



ప్రజా భూమి, ధర్మవరం

రైతుల సాగునీటి అవసరాలు ఎలాంటి అంతరాయం లేకుండా నెరవేరాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంగళవారం గొల్లపల్లి వద్ద ఉన్న పీఏబీఆర్ కుడికాలువను హరీష్ బాబు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలోని నీటి ప్రవాహ పరిస్థితి, కాలువ సామర్థ్యం, గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలు, నీటి వృథా, అక్రమంగా నీటి చౌర్యం జరిగే ప్రమాదాలపై స్వయంగా పర్యవేక్షించారు. అనంతపురంలో హెచ్చెల్సీ నీటిపారుదల శాఖకుసంబంధించిన ఎస్ఈ హెచ్చెల్సీ సుధాకర్, ఈఈ వెంకటేశ్వర్లు తదితర నీటిపారుదల శాఖ అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే సాగు సీజన్‌కు అవసరమైన నీటి అందుబాటు, పంపిణీ విధానం, కాలువల నిర్వహణ, భద్రత, గస్తీ ఏర్పాటు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని చెరువులకు నీరు అందించే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని హరీష్ బాబు స్పష్టం చేశారు. రైతులకు చివరి ఎకరం వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,..... రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఆలోచనతో మంత్రి సత్య కుమార్ యాదవ్ పనిచేస్తున్నారు. సాగునీటి విషయంలో చిన్న నిర్లక్ష్యం కూడా రైతుకు నష్టం కలిగిస్తుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, కాలువల పర్యవేక్షణ నుంచి నీటి పంపిణీ వరకు ప్రతిదీ నేరుగా మానిటరింగ్ చేస్తున్నారు. ఇది రైతుల పట్ల ఆయనకు ఉన్న నిజమైన నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె -మద్దతు తెలిపిన సిఐటియూ -స్తంభించిన లావాదేవీలు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు, సిఐటియూ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం బ్యాంక్ యూనియన్ నేతల పిలుపుమేరకు మంగళవారం వివిధ బ్యాంకుల ఉద్యోగులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. వీరి నిరసనకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, విఆర్ రాము పాల్గొని మద్దతు తెలిపారు. స్థానిక స్టేట్ బ్యాంకు నుండి ఉద్యోగులు పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, వారానికి 5 రోజులు పని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వ్ బ్యాంకు, ఎల్ఐసి, జిఐసి ఇతర ఫైనాన్స్ సంస్థలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వారానికి ఐదు రోజుల పని ఎప్పటి నుండే ఉన్నప్పటికీ బ్యాంకు ఉద్యోగులకు ఇప్పటివరకు అమలు చేయకపోవడం తగదన్నారు. బ్యాంకింగ్ వ్యాపారం ఆన్ లైన్ కు మారి పరివర్తన చెందిందని, వ్యాపారం చేసే గంటలు పెరిగి పనిభారం పెరుగుతోందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులపై ఒత్తిడి పెరిగినప్పటి కీ పని, జీవితం మధ్య ఉండాల్సిన సమతుల్యత బ్యాంక్ ఉద్యోగాలకు లేకుండా పోతుందన్నారు. బ్యాంకు ఉద్యోగుల భౌతిక, మానసిక ఆరోగ్యాల పట్ల కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ బ్యాంకులను మరింతగా విలీనం చేసి వాటిని ప్రై వేటీకరించేందుకు మాత్రం ముందుకు పోతోందని పేర్కొన్నారు. కార్మికులకు చట్టపరమైన హక్కులలో కార్మిక వ్యతిరేక మార్పులు చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఉద్యోగ సంఘాలు ఫెడరేషన్లు ఫిబ్రవరి 12న చేస్తున్న సార్వత్రిక సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు అధికారులు ఐక్యవేదిక కూడా పాల్గొనాలని సిఐటియూ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ప్రసన్న కుమార్, పణిభూషణ్ రావు, కృష్ణ, రాజశేఖర్, సురేష్ ,మారుతీష్, శశి, రంగనాథ్, బాలకృష్ణలతో పాటు వివిధ బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు. బ్యాంకు ఉద్యోగుల సమ్మె కారణంగా లావాదేవీలు పూర్తిగా స్తంభించాయి. పట్టణంలోని దాదాపు అన్ని బ్యాంకుల ఉద్యో గులు సమ్మెలో పాల్గొన్నడంతో ఖాతాదారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.




## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**11 మంది లబ్ధిదారులకు రూ.14.81 లక్షల విలువైన చెక్కులు అందజేత -- హరీష్ బాబు**



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు సుమారు రూ.14 లక్షల 81 వేల 470 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. ధర్మవరం నియోజకవర్గానికి చెందిన పేదలు, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సమయంలో వారికి ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మానవీయ దృక్పథంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) మరియు ఎల్ఓసిల ద్వారా ధర్మవరం నియోజకవర్గంలో రూ.7.68 కోట్ల ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందించామని, మంగళవారం పంపిణీ చేసిన రూ.14.81 లక్షలతో కలిపి మొత్తం రూ.7.83 కోట్ల నిధులను ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చు చేసినట్లు హరీష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తుందో మరోసారి స్పష్టమైందని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా కృషి చేస్తామని హరీష్ బాబు తెలిపారు.

## సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ కార్మికులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మంగళవారం సిఐటియూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న చేపట్టనున్న సమ్మెపై కమిషనర్ కు నోటీసు అందజేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని అమలు చేయాలని, 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని, సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం కనీస వేతనం రూ.26,000 చెల్లించాలన్నారు. అలాగే ఆప్కాస్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల సాధన కోసం ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మె చేయడం జరుగుతోందని, ఇందుకు సంబంధించిన నోటీస్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు రాము, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, సహాయ కార్యదర్శి బాలాజీ, ఉపాధ్యక్షులు రామాంజనప్ప, రంగనాథ్, కోశాధికారి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతతో సేవా గుణమును అలవర్చుకోవాలి.. యోగి ముక్తేశ్వరీ మాతాజీ



ప్రజా భూమి, ధర్మవరం

ప్రతి ఒక్కరూ సేవా గుణమును అలవర్చు కోవాలని పరమపిత శ్రీ వెంకటరమణాచార్య గురువు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు యోగి ముక్తేశ్వరి మాతాజీ తెలిపారు. ధర్మవరం పట్టణంలోని బలిజ కళ్యాణ మండపము నందు వస్త్ర దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆగ్రో సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య,టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, 39వ వార్డు ఇన్చార్జ్ కేత శ్రీనివాసులు, వాసుదేవ తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ.. వస్త్ర దానం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానముల కన్నా వస్త్ర దానం చాలా విశేషమని తెలిపారు. గత 13 సంవత్సరాలుగా ఈ సేవలను ప్రజలకు అంకితం చేశామని తెలిపారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించుట ఎందరికో ఆదర్శమని, ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కార్యదర్శి రామాంజనేయ చారి, ఉప కార్యదర్శి మల్లికార్జున, ట్రెజరర్ నాగభూషణ, శిష్య బృందం వారు పాల్గొన్నారు.

## గ్రహణమొర్రికి ఉచిత వైద్య చికిత్సలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వా సుపత్రి డైస్ కేంద్రంలో గ్రహణ మొర్రి కి ఉచిత పరీక్షలు నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన ఏ.వి.ఆర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత గ్రహణమొర్రి, అంగిలి చీలిక (పెదవి చీలిక)లకు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, గ్రహణమొర్రి, పెదవి చీలికలు చిన్నారులకు పుట్టుకతో వచ్చే అంగవైకల్యాలని, వీటిని శస్త్ర చికిత్సల ద్వారానే నయం చేయాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం వైద్య పరీక్షలు నిర్వహించిన వారిలో అవసరమైన వారికి హైదరాబాద్ ఏవిఆర్ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శస్త్ర చికిత్సలు చేసుకునే గ్రహణ మొర్రి భాధితులు స్థానిక డైస్ కేంద్రం వైద్యాధికారి ప్రేమ్ కుమార్ ను సంప్రదించాలన్నారు. ప్రస్తుతం నిర్వహించిన శిబిరానికి 9 మంది చిన్నారులు హాజరైనారు. ఈ కార్యక్రమంలోప్రోగ్రాం అధికారి డాక్టర్ సునిల్, డా ప్రేమకుమార్ తో పాటు ఏవిఆర్ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు అన్ని విధాలా సహకరిస్తాం -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ పరిధిలోని బంగారు కుటుంబాలకు అన్ని విధాలా సహకారం అందిస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. పి4 కార్యక్రమంలో భాగంగా మంగళవారం కమిషనర్ మార్గదర్శిగా మున్సిపల్ పరిధిలోని మేళాపురంలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఇందులో భాగంగా మున్సిపల్ పరిధిలో ఐదు బంగారు కుటుంబాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు సహకారం అందిస్తామని కమిషనర్ తెలిపారు. ప్రభుత్వం అందించే శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు కూడా ఉన్నత స్థాయికి ఎదిగాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ శ్రీకాంత్, సి.వి.ఏ.పి.యు చంద్రకళ, సబీర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వింత వైరస్‌తో చీనీ తోటలు ఖాళీ అవుతున్నాయి



## -లక్షల నష్టాల్లో ఉద్యాన రైతులు

ప్రజా భూమి తొండూరు :

చెట్లన్నీ పచ్చగానే ఉండగా ఒక్కసారిగా ఎండిపోతున్న పరిస్థితి. మండలంలోని చీనీ పంటలను వింత వైరస్ తెగులు తీవ్రంగా వేధిస్తోంది. ఈ వైరస్ ప్రభావంతో వందలాది చీనీ చెట్లు ఒక్కొక్కటిగా ఎండిపోతుండటంతో ఉద్యాన రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారు. పంట చేతికి వచ్చే సమయంలోనే చెట్లు నశిస్తుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు పెద్ద ఎత్తున చీనీ సాగు చేశారు. తొండూరు మండలం మల్లేల గ్రామానికి చెందిన భూమిరెడ్డి రవీంద్రారెడ్డి ఎనిమిది ఎకరాల్లో చీనీ తోటను అభివృద్ధి చేశాడు. రెండు పంటలు విజయవంతంగా తీసుకున్న తర్వాత ఒక్కసారిగా చెట్లకు వైరస్ సోకింది. దీంతో ఇప్పటివరకు సుమారు 230 చెట్లు పూర్తిగా ఎండిపోయాయి. ఆకులు ముడతలు పడటం, కాపు వచ్చి కాయలు కాసిన పచ్చని చెట్లు కూడా అకస్మాత్తుగా ఎండిపోవడం ఈ వైరస్ ప్రత్యేకతగా రైతులు చెబుతున్నారు. నీటి తడులు, సంరక్షణ చర్యలు తీసుకుంటున్నా చెట్లు నిలబడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండిపోయిన చెట్లను తొలగించి కొత్త మొక్కలు నాటుతున్నప్పటికీ, మళ్లీ అదే సమస్య పునరావృతమవుతుండటంతో రైతుల్లో భయం నెలకొంది. ప్రస్తుతం చీనీకి మార్కెట్‌లో మంచి ధర ఉన్నా, పంట కోత దశలోనే చెట్లు ఎండిపోతుండటంతో ఆశలన్నీ ఆవిరవుతున్నాయి. ఈ వైరస్‌కు రాష్ట్రంలో సరైన మందులు అందుబాటులో లేకపోవడంతో బెంగళూరు నుంచి మందులు తెప్పించి పిచికారీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఎన్ని సార్లు మందులు వాడినా చెట్లు పూర్తిగా కోలుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. చీనీ చెట్లు ఎండిపోతున్న విషయంపై హార్టికల్చర్ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి, పరిశీలనలు చేసి, చీనీ సాగు చేస్తున్న రైతులకు సరైన మార్గదర్శకత్వం, పరిహారం అందించాలని వారు కోరుతున్నారు.

# నూతన భవన నిర్మాణం కొరకు కొర్రపాటి బ్రదర్స్ 20 వేలు విరాళం

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణం కొరకు పట్టణానికి చెందిన కొర్రపాటి బ్రదర్స్ కిరణ్, నవీన్ లు 20 వేల రూపాయలు విరాళం మొత్తాన్ని వారి నివాసం నందు మంగళవా రం సేవాసమితి అధ్యక్షులు రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా కొర్రపాటి బ్రదర్స్ కిరణ్, నవీన్ లు మాట్లాడుతూ విద్య, వైద్య, పర్యావరణ విభాగాల తో పాటు కోవిడ్ లాంటి ప్రకృతి విపత్తు లాంటి అన్ని సామాజిక సేవల లోను ఎన్నో సంవత్సరాలు గా స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారు నిర్వహిస్తున్న సేవలు మరువలేనివి అని అలాగే భవిష్యత్ లో ఈ సంస్థ నేత్రదానం, యువత, మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమాలతో ఉపాధి మార్గాల దృష్ట్యా అలాగే పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు అలాగే పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణా లాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతి కొరకు భవన సముదాయం ఎంతైనా అవసరం ఉంది. పలు సామాజిక సేవల లో భాగంగా మా వంతు బాధ్యత గా ఈ విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ లో ఈ సేవాసమితి నిర్వహిం చే కార్యక్రమాలకు మా వంతు బాధ్యత గా మరింత సహాయ సహకారాలు అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తమ సంస్థ తరపున నిర్మిస్తున్న నూతన భవన సముదా య నిర్మాణం లో భాగస్వాములైన కొర్రపాటి బ్రదర్స్ అయిన కిరణ్ నవీన్ లు ఇప్పటికే తమవంతు సామాజిక బాధ్యత గా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండటం అభినందనీయం అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోబో రైతుమిత్ర: వ్యవసాయంలో నిశ్శబ్ద విప్లవం!

ప్రజా భూమి తొండూరు:



ఆధునిక సాంకేతికత వ్యవసాయ రంగాన్ని కొత్త దిశగా తీసుకెళ్తోంది. ఒకప్పుడు కష్టసాధ్యంగా కనిపించిన రైతు పనులు, ఇప్పుడు సులభంగా పూర్తవుతున్నాయి. ఇప్పటికే డ్రోన్లు వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తుండగా, తాజాగా రంగప్రవేశం చేసిన రోబో రైతుమిత్ర రైతులకు మరింత ఊరటనిస్తోంది.

**కూలీల కొరతకు చెక్, ఖర్చులకు బ్రేక్ :** గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కొరత రైతులను తీవ్రంగా వేధిస్తున్న సమస్య. ఈ పరిస్థితుల్లో దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ బహుళ ప్రయోజన రోబో రైతుకు నమ్మకమైన సహాయకుడిగా మారుతోంది. రోజుకు ఒక్కసారి బ్యాటరీ చార్జ్ చేస్తే, ఇది 3 నుంచి 5 గంటల వరకు నిరంతరంగా పనిచేస్తుంది. రోటావేటర్, బ్లేడ్, నాగలి, బూమ్ స్ప్రేయర్, మిస్ట్ బ్లోవర్ వంటి పరికరాలను ఇందులో అమర్చుకోవచ్చు. ఒక్క రోజులోనే 40 నుంచి 50 మంది కూలీలు చేసే పనిని ఈ రోబో సమర్థవంతంగా నిర్వహించగలదు. స్ప్రేయర్ ద్వారా మందుల పిచికారీ చేసేటప్పుడు 30 నుంచి 40 శాతం వరకు రసాయనాల వృథాను తగ్గిస్తుంది. అంతేకాదు, దీనికి డీజిల్ అవసరం లేకపోవడంతో ఇంధన ఖర్చులు తగ్గడమే కాకుండా, కర్బన్ ఉద్గారాలు కూడా గణనీయంగా తగ్గుతాయి. వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి, ఉత్పాదకత పెంచే దిశగా రోబో రైతుమిత్ర ఒక కీలకమైన ముందడుగు. భవిష్యత్ వ్యవసాయం మరింత స్మార్ట్?గా మారబోతోందన్నదానికి ఇదే నిదర్శనం.

## నేడు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత - ఏఈ సుబ్బరాయుడు

ప్రజాభూమి,వేంపల్లె

విద్యుత్ లైన్లు మార్పిడి చేస్తుండటంతో కొన్ని ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ.సుబ్బరాయుడు తెలిపారు. నేడు బుధవారం బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ పక్కన లెవెన్ కె.వి లైన్ పోల్స్ షిఫ్ట్ చేస్తున్న కారణంగా ఐటిఐ ఫిడర్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. జడ్పిటిసి రవికుమార్ రెడ్డి హౌస్ ఏరియా, రిజిస్టర్ ఆఫీస్ ఏరియా, రెడ్డి నగర్ ఏరియా, కెనరా బ్యాంక్ ఏరియా, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఏరియా, పిరమిడ్ నగర్ ఏరియా, కందుల కాంప్లెక్స్, అడ్డరోడ్డు, రంగయ్య హాస్పిటల్ ఏరియా, జిఎం కాంప్లెక్స్ ఏరియా, గాంధీ రోడ్ ఏరియాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నము 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుబ్బరాయుడు తెలిపారు.

# ఘనంగా ఎలక్ట్రీషన్ డే వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల




పట్టణంలోని ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అసోసియేషన్ కార్యాలయంలో ఎలక్ట్రిషన్ డే వేడుకలను అసోసియేషన్ అధ్యక్షుడు సుభాన్ ఆధర్వం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాన్ ఎలక్ట్రీషియన్ సోదరులతో కలిసి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్స్ వర్కర్స్ జెండాను ఎగురవేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ నేటి ఈ సమాజంలో ఎలక్ట్రిషన్ ఎంతో అవసరం అని, మనందరం కలిసికట్టుగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకో వాలన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రికల్ వర్కర్స్ కు తగినంత గుర్తింపు ఇచ్చి విద్యుత్ పరికరాలతో పాటు ప్రైవేట్ ఎలక్ట్రికల్ సోదరులకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని ఆయన కోరారు. అలాగే ప్రధానమంత్రి నేషనల్ పింఛన్ స్కీమును ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. సభ్యత్వం తీసుకొని సభ్యులు తప్పనిసరిగా సభ్యత్వాన్ని తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాము, ఉపాధ్యక్షుడు ఓబులేసు, కోశాధికారి బాబాజీ, ఉప కోశాధికారి టోపీవల్లి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బాబావల్లి, కార్యదర్శులు హుస్సేన్, భాస్కర్, బాదుల్లా, బాబావల్లి,ఎలక్ట్రికల్ దుకాణాల యజమానులు,ఎలక్ట్రిషన్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం -ఏఈ వి.బాలసంజీవులు

ప్రజా భూమి తొండూరు:

బుధవారం ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 12:00గంటల వరకు 11కెవి తొండూరు టౌన్ మరియు ఇనగలూరు సంప్ ఫీడర్స్ లైన్ షిఫ్టింగ్ వర్క్ కారణంగా 33/11కేవీ తొండూరు సబ్ స్టేషన్, పరిధిలోని తొండూరు గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరుతున్నాను.

# రానున్న మహాశివరాత్రి దృష్టిలో వుంచుకుని నిత్యపూజ కోన ప్రదేశాన్ని పరిశీలించిన ఏ.యస్.పి

ప్రజాభూమి, సిద్దవటం



మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల వాహనాలు నిలువుదల చేసే పార్కింగ్ ప్రదేశాలను ఏఎస్పి, మనోజ్ కుమార్ హెగ్డే మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి, నెల, 14,15,16, తేదీలలో 3 రోజులు పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల వాహనాలు నిలుపుదల చేసేందుకు 6 పార్కింగ్ ప్రదేశాలను గుర్తించామని పంచలింగాల గుడి వద్ద పోలీస్ కంట్రోల్ ఏర్పాటు చేసి కాలినడకన వెళ్లే మార్గంలో కొన్ని ప్రదేశాలలో భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా తగు ఏర్పాట్లు చేస్తున్నామని, ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేసే వద్ద భక్తులు దిగేటప్పుడు తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవాలని తెలిపారు సన్నిధానంలో భక్తులు క్యూ లైన్ లో వచ్చి ప్రతి ఒక్కరూ దర్శనం చేసుకోవాలని, వృద్ధులు వికలాంగుల కు సూచించిన ప్రదేశాలలో వెళ్లాలని తెలిపారు, ఆలయ సంప్రదాయాలతో ఆయనకు ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, ఎస్సై మహమ్మద్ రఫీ, డిప్యూటీ రేంజర్, ఓబులేసు, ఆలయ చైర్మన్, జంగిటి రాజేంద్రప్రసాద్, ఎండోమెంట్ సిబ్బంది చంద్ర, ఫారెస్ట్ సిబ్బంది మరియు పోలీసులు పాల్గొన్నారు

# క్వాంటం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

## - భవిష్యత్ క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీదే
## - డైరెక్టర్ కుమారస్వామిగుప్తా

ప్రజాభూమి, వేంపల్లె




ప్రస్తుతకాలంలో కృత్రిమ మేధ(ఏఐ) సృష్టిస్తున్న సంచలనం ఓ వైపు నిలుస్తూ.. అలాంటిది ఏఐ కంటే ఎన్నోరెట్లు ఎక్కువ సమర్థతో పనిచేసే క్వాంటం కంప్యూటింగ్ మరింత సంచలన సృష్టించి భవిష్యత్ క్వాంటం టెక్నాలజీదే అవుతుందని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. మంగళవారం క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ఆధ్వర్యంలో రూపొందిన క్వాంటం 2026 క్యాలెండర్, న్యూస్ లెటర్ లను ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్వాంటం సైన్స్, టెక్నాలజీ రంగాల్లో ఇలాంటివి భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు కల్పిస్తాయని, దీని కృషిని అభినందిస్తూ విద్యార్థులను ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి డా. రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డా.సుధాకర్, క్వాంటం టెక్నాలజీ కోఆర్డినేటర్ భాస్కరయ్య, పర్చేస్ డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ మదన్, క్యాంపస్ మెయింటనెన్స్ కోఆర్డినేటర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అరటిగెలల మీద దోమలు ప్రభావం లేకుండా కవర్లు ఏర్పాటు

ప్రజాభూమి,పులివెందుల



రైతులు ఎంతో కష్టపడి సాగుచేసిన అరటిపంటలు కాపాడుకునేందుకు రైతులు వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వేల ఎకరాల్లో అరటిని రైతులు సాగు చేస్తున్నారు. సుమారు ఎకరాకు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి అరటి పంట లు సాగు చేస్తే దోమల ప్రభావంతో వంట నష్టపోతు న్నారు. కాపాడుకునేందుకు ఇలా కవర్లను అరటి గెలలకు కడుతూ అరటిపంటను కాపాడుకునేం దుకు రైతులు వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఏమైనా రైతుల కష్టాలను గుర్తించి ప్రభుత్వం అరటిపంటతో పాటు వివిధ రకాల పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని రైతన్నలు కోరుతున్నారు.

# విభజన హామీలపై పోరాడాలి

## - ప్రత్యేకహోదా, అభివృద్ధి ప్యాకేజీ ఊసే లేదు
## - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ :



పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు విభజన హామీలపై గళమెత్తి పోరాడాలని, వీటిని సాధించాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నైతృత్వంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏపి రాష్ట్రానికి ఐదేళ్ల పాటు ప్రత్యేక హోదా అమలు చేస్తామని ప్రకటన చేసినట్లు తెలిపారు. దీనికి కేంద్ర మంత్రి వర్గం తీర్మానం చేశారన్నారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 ఏళ్లు దాటిన వీటిని అమలు చేయలేదన్నారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి సంజీవిని అని, కేంద్ర పన్నుల్లో రాయితీలు లభించి, పెట్టుబడి దారులు పెట్టుబడి పెడతారన్నారు. దీంతో నిరుద్యోగ సమస్య నిర్మూలన అవుతుందన్నారు. ప్రత్యేక హోదా అమలై ఉండింటే నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేదన్నారు. అలాగే రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు మిగిలిన హామీలపై నిర్మాణాత్మక వైఖరితో పటిష్టమైన వాదనలు వినిపించి సాధించాలని తులసిరెడ్డి, రాష్ట్ర ఎంపీలను సూచించారు. ఈ కార్యక్రమంలో డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అతికారి వెంకటయ్య మరణాన్ని జీర్ణించుకోలేకున్నాము

ప్రజాభూమి, సిద్దవటం



ప్రజల మనిషి తండ్రి సమానులు మార్గదర్శి మా అన్న అతికారి వెంకటయ్య అకాల మరణాన్ని కుటుంబ సభ్యులం జీర్ణించుకోలేకున్నామని వెంకటయ్య సోదరులు వెంకటసుబ్బయ్య, క్రిష్ణ , కుమారుడు దినేష్ లు ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దవటంలోని వారి స్వగృహంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న వెంకటయ్య మృతి పట్ల ఉమ్మడి కడపజిల్లాలోని జనసేన పార్టీ నాయకులతో పాటు అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పలువురు యం.ఎల్.ఏ లు, మంత్రులు, సామాన్య ప్రజలు సైతం తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి మాకు మనో ధైర్యాన్ని నింపారని తెలిపారు. ఆయన మృతికి నివాళులు తెలుపుతూ సిద్దవటంలో గురువారం సంతాప సభను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని వెంకటయ్య అన్న ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుని విందు భోజనం చేసి వేళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అతికారి కుటుంబ సభ్యులు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల నిరసన

ప్రజాభూమి,పులివెందుల




పులివెందులలోని స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా (మెయిన్ బ్రాంచ్) వద్ద మంగళవారం ఎస్ బి ఐ, ఏపీజీబీ, యూనియన్, కెనరా బ్యాంకుల ఉద్యోగులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా బ్యాంకింగ్ స్ట్రైక్ 5 డేస్ వర్కింగ్ కావాలని కోరుతూ ఈ నిరసన కార్యక్రమం చేస్తున్నట్లు వారు తెలిపా రు. తమ డిమాండ్ సాధించేవరకు నిరసన కార్య క్రమాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్ర మంలో బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే మా డిమాండ్ ను ఒప్పుకోవాల ని వారు కోరారు.న్య ప్రజలు సైతం తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి మాకు మనో ధైర్యాన్ని నింపారని తెలిపారు. ఆయన మృతికి నివాళులు తెలుపుతూ సిద్దవటంలో గురువారం సంతాప సభను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని వెంకటయ్య అన్న ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుని విందు భోజనం చేసి వేళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అతికారి కుటుంబ సభ్యులు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ జట్టుకు సంజయ్ ఎంపిక

ప్రజాభూమి,పులివెందుల



2025 డిసెంబర్ నెల 7 నుంచి 9 తేదీ వరకు జరిగిన 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా17 బాయ్స్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో కడప జిల్లా ప్రథమ స్థానం పొందినది. ఈ పోటీల లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పులివెందుల హాకీ క్రీడాకారుడు ఎం. సంజయ్ జాతీయ జట్టుకు ఎంపిక అయినట్లు ఇండియాఖేలో హాకీ కోచ్ రవికుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూజనవరి నెల 27వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరగబోయే హాకీ పోటీలలో సంజయ్ పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. పై అధికారులు ఆయనను అభినందించినట్లు తెలిపారు.

# ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులుగా బల్లారపు రామాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని ఎస్టియు ఆఫీసులో ఏఐటియుసి సమావేశం లో ఏఐటీయూసీ పులివెందుల నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నూతనంగా ఏరియా కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ నూతన కమిటీలో 41 మంది ఏరియా సమితి సభ్యులు 14 మంది ఏరియా కార్యవర్గ సభ్యులు వీరితోపాటు ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులుగా బల్లారపు రామాంజనేయులు, కార్యదర్శిగా బ్రహ్మం, కోశాధికారిగా మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## సేవాతత్పరుడు డాక్టర్ కోలా
## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వైయస్ మధు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని సిఎస్ఐ చర్చి ఆవరణ లో దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షు డు డాక్టర్ కోలాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి, గుండె, దంత ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని తొండూరు మండల వైకాపా



ఇంచార్జ్ వైయస్ మదన్మోహన్ రెడ్డి, సి ఎస్ ఐ చర్చి ఫాదర్ బాబు లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భం గా వైయస్ మధు మాట్లా డుతూ డాక్టర్ కోలాప్రసాద్ సేవాతత్పరుడని, ఈయన ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి, గుండె ,దంత పరీక్షలకు సంబంధించి కులాల కు,మతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వారి సమస్యలను డాక్టర్లకు వివరించి పరీక్షలుచేయించుకున్నారన్నారు. బీపీ పరీక్ష, షుగర్ పరీక్షలు కూడా ఉచితంగా చేయడం జరిగిం దన్నారు.వ్యాధిని బట్టి డాక్టర్లు మందులు ఉచితం గా ఇవ్వడం జరిగిందన్నారు. పేద ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కోలా ప్రసాద్ మరెన్నో నిర్వహించాలని ఆయన ఆకాంక్షిస్తున్నట్లు తెలిపా రు. అంతకుముందుగా బిఆర్ అంబేద్కర్, మదర్ థెరీసా చిత్రపటాలకు వారు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైయస్ మదన్ మోహన్ రెడ్డి, చర్చి ఫాదర్ బాబు,ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన డాక్టర్లను కోలా ప్రసాద్ దుశ్శాలవాలతో, పూలహారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోలా యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎలక్ట్రీషియన్స్ డే




ప్రజాభూమిప్రతినిధి – నగరి

థామస్ఆల్వా ఎడిషన్ బల్బు కనుగొన్న రోజును పురస్కరించుకొని ఎలక్ట్రీషియన్ దేను నగరి ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. థామస్ఆల్వా ఎడిషన్‌కు జోహార్ చెబుతూ కేక్ కత్తిరించి సంబరాలు చేసుకున్నారు. కశింమిట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న అసోసియేషన్ భవనం వద్ద సమావేశమై ఐక్యత వర్ధిల్లాలని నినాధాలు చేశారు. ఈ సందర్భంగా నగరి మండల ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎఎస్ రవి మాట్లాడుతూ చీకటి ప్రపంచానికి వెలుగునిచ్చిన థామస్ ఆల్వాఎడిసన్ ప్రతి ఎలక్ట్రీషియన్‌కు ఆదర్శమన్నారు. అందుకే ఆయన బల్బు కనుగొన్న రోజును తాము ఎలక్ట్రీషియన్‌డేగా ఎలక్ట్రీషియన్లు అయిన తాము జరుపుకుంటున్నామన్నారు. ప్రమాదాన్ని లెక్కచేయక నిత్యం విద్యుత్ సంబంధిత వ్యవహారాల నడుమ కొనసాగేదే మా వృత్తి అన్నారు. ఎవరికి ఏ అపాయం వచ్చినా వారికి అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. అందరికి ప్రమాద భీమా చేయిస్తున్నామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు జిల్లా ఎలక్ట్రీషియన్ సంఘం ద్వారా పరిష్కరించుకుందామన్నారు. మనం ఐక్యతతో ముందుకు వెళ్లినపుడే అది సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కెఎ కుమార్, విక్టర్, సంఘ కార్యదర్శి ప్రభు, ట్రెజరర్ దామోదరం, సభ్యులు భాషా, హేమాద్రి, ఈశ్వరన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా కిలా బాలకృష్ణ

ప్రజాభూమిప్రతినిధి – నగరి



నింద్ర అఖిల భారతీయ కోలి (ముదిరాజ్) సమాజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా చిత్తూరు జిల్లా నింద్ర మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన కిలా బాలకృష్ణ. నియమితులయ్యారు విజయవాడలో అఖిల భారతీయ ముదిరాజ్ సంఘ సమావేశం జరిగింది ఈ సమావేశంలో కిలాబాలకృష్ణ ను రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా నియమిస్తూ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు రెడ్డి బాబు. నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అన్ని వర్గాలను సమీకరిస్తూ రాజకీయాలకు అతీతంగా నియమ నిబంధనలను పాటిస్తూ జాతి సమగ్రతకు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు .

# మోడల్ ప్రైమరీ స్కూల్ కు ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ వితరణ

ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం



నాగలాపురం మండల పరిధిలోని చిన్న పట్టు గ్రామంలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ పాఠశాలకు చెన్నైకి చెందిన దాత ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ను మంగళవారం వితరణగా అందించారు. ప్రతి ఏటా తమిళనాడు రాష్ట్రం చెన్నై నుంచి తిరుమల తిరుపతికి పాదయాత్రగా వెళ్లే తిరుమల తిరుపతి పాదయాత్ర బృందం వారు విద్యార్థులకు పరిశుద్ధమైన తాగునీటి వసతిని కల్పించే దిశగా ఈ ఆర్ ఓ ప్లాంట్ ను అందించినట్లు తెలిపారు. ఈ వితరణ పట్ల పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఈశ్వర్, మోహన రూప మరియు గ్రామ పెద్దలు సుధాకర్, వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్పర్సన్ జయప్రియ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజ శ్యామలాదేవికి పంచామృత అభిషేకం,

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలసి ఉన్న శ్రీ శక్తి పీఠము నందు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరీ శ్రీ రమ్యానంద భారతి మహా స్వామిని వారి ఆధ్వర్యంలో ఘనంగా 9 వ రోజు శ్రీ రాజశ్యామలాదేవికి పంచామృత అభిషేకం, శ్రీ లఘు శ్యామల హోమము మరియు సువాసినీ పూజ నిర్వహించారు. పూజ్య శ్రీ మాతాజీ వారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కీర విమోచన సేవ (చిలుకులకు పంజరం నుండి విమోచనం స్వేచ్ఛ కలిగించడం) నిర్వహించారు. అనంతరం శ్రీ రాజశ్యామలాదేవికి దర్బారు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దేశము నలుమూలల నుండి మరియు విదేశాల నుండి భక్తులు పాల్గొన్నారు. భక్తులు అందరికీ తీర్థప్రసాదాలు పూజ్యశ్రీ మాతాజీ వారు స్వహస్తాలతో పంచిపెట్టారు. దర్శనార్థం విచ్చేసిన భక్తాదులు అందరికీ అన్న ప్రసాదము అందజేశారు.

# అంగన్వాడి సహాయకులకు అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



రామచంద్రపురం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో చంద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడి హెల్పర్లకు టార్గెట్ ఫుడ్ పోర్టిఫికేషన్ పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పులిరాం సింగ్ పాల్గొని నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఫైడ్ రైస్, పార్టి ఫైడ్, అయోడైజడ్, పార్టి మిల్క్ వాడకంపై అవగాహన కల్పించబడింది. శరీరం పెరుగుదలకువిటమిన్ బి 12 ఆడి వ్యవస్థ అభివృద్ధికి ఎంత ముఖ్యమో స్పష్టంగా వివరించారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్ట్ సపోర్టుతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కో ఆర్డినేటర్ విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ జె రామకృష్ణ బి అమరావతి అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్స్ మనీలా రేవతి అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు.



# ఏలాంటి తప్పులు లేకుండా రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ పూర్తి చేయాలి

- ఆర్ డి ఓ, తాసిల్దారులు క్షేత్ర స్థాయిలో సందర్శన చేయాలి
- మ్యుటేషన్ కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించాలీ : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్ :




రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ, ఫేజ్ 3,4 రీసర్వే ప్రక్రియ పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరము నందు పట్టాదారు పుస్తకములు, రీసర్వే పి జి ఆర్ ఎస్, మ్యుటేషన్ తదితర అంశాలు పై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, డి ఆర్ ఓ నరసింహులుల తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తాసిల్దారులు, సర్వే అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ, ఫేజ్ 3,4 రీసర్వే ప్రక్రియ పనులు పూర్తి చేయాలనీ తెలిపారు. జిల్లాలో జరుగుతున్నటువంటి రీ సర్వే ఫేజ్ 3, 4 సంబంధించి పనులను ప్రాధాన్యతగా తీసుకొని తప్పులు లేని రీ సర్వే చేయాలని తెలిపారు. ఈకెవైసీ, డిజిటల్ సైన్, మ్యుటేషన్, రీ సర్వే వంటి కారణాల వలన పాసు పుస్తకంల పంపిణీ పక్రియ ఆలస్యం జరుగుతుందని పనులు పూర్తి చేయాలన్నారు. క్రమశీ తప్పకుండా రెవెన్యూ క్లినిక్‌లు జిల్లాలో అన్ని మండలాలలో జరిగేలా ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి పెట్టి భూ సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ సంబంధించిన అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ కు వెళ్లకుండా సంబంధిత అధికారులు సీరియస్ గా దృష్టి పెట్టాలన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి అర్జీల విషయంలో సంబంధిత అధికారులు అర్జీదారులకు పర్సనల్ కు కాల్ చేసి సమస్యల ను పరిష్కరించాలన్నారు. మ్యుటేషన్ కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను అలసత్యం లేకుండా సకాలంలో, వేగవంతంగా పరిష్కరించేలా చూడాలన్నారు. ఆర్డీవోలు, ఎమ్మార్వోలు క్షేత్రస్థాయి పరిశీలన ఉండేలా సందర్శించాలని తెలిపారు. సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్ పెండింగ్ పనులను ప్రోగ్రెస్ లోకి తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్స్ సూపర్నెంటులు పాల్గొన్నారు.

# పవిత్రతకు భంగం కలగకుండా మండపాన్ని కాపాడండి

రోడ్డు నిర్మాణానికి ప్రత్యామ్నాయం ఆలోచించండి • జాతీయ రహదారి పీడీకి మాజీ మంత్రి ఆర్కే రోజా వినతి

ప్రజాభూమిప్రతినిధి – నగరి



కొండచుట్టు మండపం పవిత్రతకు భంగం కలగకుండా చూడాలని జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. రవీంద్రరావుకు మాజీ మంత్రి ఆర్కేరోజా వినతిపత్రం సమర్పించారు. మంగళవారం చెన్నైలోని జాతీయ రహదారి కార్యాలయానికి వెళ్లిన ఆమె ప్రాజెక్టు డైరెక్టర్‌కు కొండచుట్టు మండం విశిష్ఠతను వివరించారు. 600 యేళ్ల క్రితం సాళువ రాజుల పాలనలో కట్టబడిన పవిత్ర మండపమన్నారు. సాళువరాజుల పాలన అనంతరం కార్వేటినగరం రాజులు ఆపై పాళేగార్లు మండపాన్ని రక్షించుకొంటూ దాని పవిత్రతను కాపాడుతూ వస్తున్నారన్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా వచ్చే ముక్కనుమ రోజున నగరి పరిసర ప్రాంతాల నుంచి 21 మంది దేవతా మూర్తులు నగరి కరకంఠేశ్వర స్వామి ఆహ్వానం మేరకు ఈ మండపం వద్దకు చేరుకోవడం జరుగుతుందన్నారు. ఎంతో వైభవంగా ఈ వేడుకలు మండపం వద్ద జరుగుతుందన్నారు. నగరి ప్రతిష్ఠలో కొండచుట్టు మండపం ఒక భాగమన్నారు. ఇంతటి పవిత్ర మండపం జాతీయ రహదారి వెడల్పులో కనుమరుగు కాకూడదని హై కోర్టు నుంచి 1822/2026 మేరకు స్టే తేవడం జరిగిందన్నారు. తాము ఇంతగా మండపం గురించి పోరాడుతున్నామంటే అది నగరి ప్రజలకు ఎంత అవసరమో తెలుసుకోవాలన్నారు. మండపం పవిత్రతకు భంగం కలగకుండా రహదారి ఏర్పాటుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించాలని కోరారు. అలాగే పుత్తూరులో జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా ఏర్పాటుచేసి డివైడర్లు మహాలక్ష్మీపురం, తిమ్మాపురం, కెఎం అగ్రహారం గ్రామాలకు దగ్గరగా ఉన్న మార్గాన్ని దూరం చేసిందన్నారు. డివైరడ్లు ఉండటంతో గ్రామాలకు వెళ్లాలంటే సుదూరం ప్రయాణం చేసి యూటర్న్ చేసుకొని రావాల్సి ఉందన్నారు. మూడు గ్రామాల ప్రజల సౌకర్యార్థం డివైడర్లను తొలగించి దగ్గర మార్గం ఏర్పాటుచేయాలని కోరారు. ఈమె వెంట మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, మండపం నిర్వాహకులు మణిగండన్, సీనియర్ న్యాయవాది రవీంద్ర, వైస్ ఎంపీపీ కన్నియప్ప, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు మూడేళ్లు

- టీడీపీ కార్యాలయంలో ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు
- యువగళం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం : డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్ర 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా.శ్రీనివాస్ యాదవ్ తో కలిసి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరయ్యారు. యువగళం విజయవంతమై మూడేళ్లు పూర్తయిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో పల్లా.శ్రీనివాస్ తో కలిసి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుని ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజల గొంతుక గా మారిన యువగళం పాదయాత్ర నేటితో మూడేళ్లు పూర్తి చేసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులకు నాంది పలికిందని కొనియాడారు. యువతలో చైతన్యం నింపడమే కాకుండా.. ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి యువగళం వేదికగా నిలిచిందని అన్నారు. ఆనాడు లోకేష్ వేసిన ప్రతి అడుగు నేటి ప్రజా ప్రభుత్వ స్థాపనకు పునాది అని పేర్కొన్నారు. కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపిన యువగళం స్ఫూర్తితో రాబోయే రోజుల్లోనూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు ఆదిరెడ్డి.శ్రీనివాస్, యం ఎస్ రాజు, మురళి మోహన్, యం ఎల్ సి ఆలపాటి.రాజేంద్ర ప్రసాద్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, తెలుగు యువత, మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు...



# 10వ తరగతి విద్యార్థులకు వైఎస్ఆర్సిపి ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల, అధ్యక్షుడు కే మణి నాయుడు, ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బి.ఎన్.కండ్రిగ, పల్లమాల, నెల వాయి, కల్లి వెట్టు, హై స్కూల్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ నూకతోటి రాజేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి నాంది అని తెలిపారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో బి.ఎన్.కండ్రిగ మరియు పల్లమాల నెలవాయి కల్లివెట్టు ప్రాంతాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఈ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ వైద్యుడికి ఘనసత్కారం

ప్రజా భూమి ప్రతినిధి ,వాకడు





తిరుపతి జిల్లా వాకాడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యునిగా విధులు నిర్వహిస్తున్న జేమ్స్ రోహిత్ నిన్న రిపబ్లిక్ డే సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యునిగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా మంగళవారం నాడు వాకాడు గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ జేమ్స్ రోహిత్ ని గజమాలతో సత్కరించి శాలువ వాళ్ళతో సన్మానించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు అనంతరం హాస్పిటల్ సిబ్బంది మాట్లాడుతూ ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి రావడానికి భయపడే ప్రజలు ఇప్పుడు హాస్పిటల్లో మెరుగైన సేవలు చేయడం వల్ల రోజుకి 200 మందికి పైగా వైద్య సేవలు చేయించుకుంటున్నారని అక్కడివారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది 108 సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# దుర్గ సముద్రం లో ఘనంగా ఓం శక్తి ఉత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ దుర్గ సముద్రం జగనన్న కాలనీలో ఓంశక్తి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ధర్మకర్త కామసాని నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వాలంకార భూచితురాలైన అమ్మవారికి పుష్పాలతో పట్టుపీ తామరాలతో నిమ్మకాయుల దండలతో అలంకరించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో పెద్ద ఎత్తున ఓం శక్తి మాల ధారణ చేసిన మహిళా భక్తులతో అల్లరి ధర్మకర్త నరసింహారెడ్డి ఊరేగింపు నిర్వహించారు. వివిధ పుష్పాలతో గెరిగ ను అలంకరించి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ పెద్ద ఎత్తున మహిళలు ఓంశక్తి నామస్మరణతో కాలనీ పురవీధుల్లో వేడుకగా ఊరిగించారు. గడప గడపన కుటుంబ సభ్యులతో కలిసి టెంకాయ కొట్టి కర్పూర హారతులు పట్టి మ్రొక్కులు తీర్చుకున్నారు అనంతరం ఇరుముడి కట్టుకుని తమిళనాడులోని మేల్ మరువత్తూరులో అమ్మవారికి ముడుపులు చెల్లించేందుకు వెళ్ళారు.

# ఎంజీఎం విద్యా సంస్థలు 25 సంవత్సరాలు జూబ్లీహిల్స్ వేడుకలు




ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తిలో ఎంజిఎం విద్యాసంస్థలు ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యా సంస్థల ఆవరణలో సోమవారం జరిగిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు నందమూరి తారక రామారావు కుమార్తె కేంద్ర మాజీ మంత్రి పార్లమెంటరీ కమిటీ ఎం పవర్మెంట్ అఫ్ ఉమెన్ చైర్ పర్సన్ దగ్గుబాటి పురందేశ్వరి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవహారాల శాఖ మంత్రి పెందుర్తి వెంకటేష్ ముఖ్య అతిధులుగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధ్యక్షతన పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.ముందుగా వారు శ్రీకాళహస్తేశ్వర స్వామి వారి దర్శన అనంతరం ఎంజీఎం విల్లా నందు సేదతీరి ఎంజీఎం విద్యా సంస్థల ఆవరణలో జరిగిన సిల్వర్ జూబిలీ వేడుక కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజమండ్రి లోకసభ సభ్యులు పురందేశ్వరి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎంజీఎం విద్యాసంస్థలు ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీఎం సంస్థల చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్లు డాక్టర్ గుడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్య ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి రావడం జరిగిందని శ్రీకాళహస్తిలో విద్యా వ్యవస్థను, వైద్య వ్యవస్థను, పలు రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంజిఎం సంస్థ ఒక బ్రాండ్ గా నిలిచిందని రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొత్త కొత్త వ్యవస్థలను ఎన్నో స్థాపించాలనే ఆశ భావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవహారాల శాఖ మంత్రి ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ శ్రీమతి ఐశ్వర్య లక్ష్మీ బాబాయ్ అయిన పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎంజీఎం సంస్థల ఇంత గొప్ప ఉన్నత స్థానంలో ఎప్పటికీ వీరాజిల్లుతూ పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు రాబోయే రోజుల్లో కావాల్సిన సహాయ, సహకారాలు ఎప్పటికీ ఉంటాయని తెలిపారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విదేశాలలో స్థిరపడాలనే ఆలోచన ప్రతి ఒక్కరికి ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా శ్రీకాళహస్తిలో పలు సంస్థలను స్థాపించి తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే పట్టుదలతో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ ముందుకు వెళుతున్నారని తెలిపారు. అంతేకాకుండా 2001లో మా నాన్న దివంగత నేత మాజీ మంత్రి శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి దివంగత నేత చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు చే స్థాపించిన ఈ విద్యా సంస్థలు 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని ఈరోజు సిల్వర్ జూబ్లీ వేడుకలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఘనంగా జరిగిందని గుడ్లూరు మయూర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు , ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ , ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ ఐశ్వర్య లక్ష్మి ఎంజీఎం విద్యా సంస్థల సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చెంచయ్య నాయుడు, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మాడవీధులలో రథాన్ని ప్రారంభించిన చైర్మన్ పద్మనాభ రాజు

## కన్నుల పండుగ గా మాడవీధులలో రథోత్సవం







ప్రజాభూమి ప్రతినిధి, నాగలాపురం

నాగలాపురం మండలం సురుటుపల్లి లో వెలసిన శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం నందు మంగళవారం ఉదయం మహా రథం ప్రారంభానికి ముందు విఘ్నేశ్వర పూజ, హోమ కార్యములు, వాస్తు పూజ వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. నూతన అద్దానికి అభిషేకం పూజలు చేసి రథంపై ఉంచారు. వేద పండితులు గోపూజ నిర్వహించినా అనంతరం నూతన రథాన్ని ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు అధ్యక్షతన ఆలయ ఈవో లత సమక్షంలో బోర్డు సభ్యులు, భక్తులు శివనామస్మరణ చేస్తూ లాగారు. మంగళవారం ఆలయం చుట్టూ నూతనంగా ఏర్పాటు చేసిన మాడవీధులలో రథోత్సవం మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. కాగా 28వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు మహా రథ ప్రతిష్ట కుంభాభిషేకం, మహాదీపారాధన, ప్రసాద వినియోగం జరుగుతుందని ప్రధాన అర్చకులు కార్తికేసన్ తెలిపారు. తదుపరి10.30 గంటలకు మాడవీధుల మీదుగా భక్తుల సమక్షంలో రథోత్సవం జరుగుతుందని ఆలయ చైర్మన్ డి. పద్మనాభ రాజు వెల్లడించారు. ఈ సందర్భంగా భారీగా భక్తులు తరలి వస్తారని, భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు శ్రీ సిటీ నుండి వాలంటీర్లను, సెక్యూరిటీ సిబ్బందిని, తగు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. భక్తులు భారీగా తరలివచ్చి మహారథ కుంభాభిషేకంలో పాల్గొని శివుని అనుగ్రహం పొందాలని ఆలయ ఈవో లత కోరారు. సదరు దేవస్థానం నందు 28 వ తేదీ జరగబోవు నూతన మహారథ ప్రతిష్ట కుంభాభిషేకమునకు ఆలయ పాలకమండలి సభ్యులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, ఈవో లతా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిని లత, దేవస్థానం పాలకమండలి సభ్యులు పి. హంస, కృష్ణయ్య, కె.శ్రీనివాసులు, బి.జయంతి ఎస్.దేవి, కే.కవిత, నెల్సన్ మండేలా, ఏ. హేమంత్ కుమార్, నాగభూషణమ్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.

ఫిబ్రవరి 05న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు.ఈ ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజుఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :

08-02-2026తేదీ ఉదయం – ధ్వజారోహణం ( కుంభ లగ్నం- ఉ. 8.15 నుండి 8.35 గంటల వరకు)
రాత్రి – పెద్దశేష వాహనం,9 వ తేది
ఉదయం – చిన్నశేష వాహనం,
రాత్రి – హంస వాహనం,10తేదీ
ఉదయం – సింహ వాహనం,
రాత్రి – ముత్యపుపందిరి వాహనం,11 వతేదీ
ఉదయం – కల్పవృక్ష వాహనం,రాత్రి – సర్వభూపాల వాహనం,12వతేదీ
ఉదయం – పల్లకీ ఉత్సవం, (మోహినీ అవతారం)
రాత్రి – గరుడ వాహనం,13వ తేది
ఉదయం – హనుమంత వాహనం,
మధ్యాహ్నం- వసంతోత్సవం, (మ. 2 నుండి 3 గంటల వరకు),
సాయంత్రం – స్వర్ణరథం(సా. 4 నుండి 5 గంటల వరకు),
రాత్రి – గజ వాహనం,14 వ తేది
ఉదయం – సూర్యప్రభ వాహనం,
రాత్రి – చంద్రప్రభ వాహనం,15 వ తేదిఉదయం – రథోత్సవం,రాత్రి – అశ్వవాహనం,16వ తేదీ
ఉదయం – చక్రస్నానం(ఉ. 9.55 నుండి 10.15 గంటల వరకు)
రాత్రి – ధ్వజావరోహణం( సా. 6 నుండి రాత్రి 7 గంటల వరకు)

అనంతరం ఉత్సవాలు ముగిస్తాయి.ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమాలు తప్పవు

- సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి
- శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాలు గురవయ్య



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్

పేద, మధ్యతరగతి గ్రామీణ లకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గతంలో లాగానే యధాతథంగా కొనసాగించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి వేడం పంచాయతీలో ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలపై మాట్లాడడం జరిగింది. 2014 సంవత్సరంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అధికారం చేపట్టనుండి ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చే విధంగా చూస్తున్నారన్నారు చివరగా ఇప్పుడు మహాత్మా గాంధీ పేరును మార్పు చేసి గాంధీని చంపిన గాడ్సే వారసులను కాషాయ శక్తులను సంతృప్తి పరచడానికే ఈ పథకాన్ని మార్పులు చేయడం జరుగుతుందన్నారు. ఈ మార్పుల వలన పేదలకు ఒరిగేది ఏమీ లేదన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి జి రామ్ జి పేరును మార్పు చేసి మహాత్మా గాంధీ పేరును పొందుపరచాలన్నారు లేని పక్షంలో ఉద్యమాలు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, మండల కార్యదర్శి మించల శివకుమార్, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, ప్రజానాట్యమండలీ జిల్లా అధ్యక్షులు చారులత. ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల డ్రైనేజీ నిర్లక్ష్యానికి ఎంపీటీసీ మనోహర్ నాయుడు చెక్

## -ప్రజాభూమి కథనానికి స్పందన


ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
PRAJABHOOMI-17-11-2025-AP-VIJAYAWADA Page 8 17 Nov 2025
https://epaper.prajabhoomi.com/clip/10810
పొంగిపొర్లుతున్న డ్రైనేజీ కలువ
- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- దుర్గంధంలో జీవిస్తున్న గ్రామ ప్రజలు





ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీలోగల కమ్మవారిపాలెం గ్రామంలో 20 సంవత్సరాలుగా ప్రజలను అవస్థలకు గురిచేస్తూ వస్తున్న డ్రైనేజీ సమస్యపై గత పాలకుల నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. ప్రజాభూమి పత్రికలో వెలువడిన ఘాటైన కథనంతో అధికార యంత్రాంగం కదిలి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏళ్ల తరబడి ఫైళ్లలోనే నలిగిపోయిన డ్రైనేజీ సమస్యను తెలుగుదేశం పార్టీ, ఎంపీటీసీ మనోహర్ నాయుడు పట్టుదలతో అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పనులు ప్రారంభమయ్యేలా చేశారు. ప్రజాభూమి కథనానికి ముందు స్పందించని అధికారులు, కథనం వెలువడిన వెంటనే రంగంలోకి దిగడం గమనార్హం.వర్షాకాలంలో రోడ్లపై మురుగు నీరు పొంగిపొర్లి ప్రజలు నరకయాతన అనుభవించినా, ఇప్పటివరకు పట్టించుకోని పాలకుల వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే పాత్రను ప్రజా భూమి మరోసారి నిరూపించిందనిఅలాగే నిర్లక్ష్య పాలనకు ఎదురొడ్డి నిలిచిన ఎంపీటీసీ మనోహర్ నాయుడిని ప్రజలు అభినందిస్తున్నారు.

## కోట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల





ప్రజాభూమి ప్రతినిధి – కోట

నెల్లూరు జిల్లా కోట మండలం కోట పోలీస్ స్టేషన్ ను నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల మంగళవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్లోని పలు కేసులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ అజిత వెజెండ్ల మీడియాతో మాట్లాడుతూ...మహిళా భద్రత పై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. పోలీసులు ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ సిస్టంను అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో రౌడీయిజాన్ని సహించే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు డిఎస్పి గీతా కుమారి, గూడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, కోట ఎస్సై పవన్ కుమార్, కోట పోలీస్ సిబ్బంది ఉన్నారు...

## కబ్జాదారుల పట్ల కనికరమెందుకో!


### - తిరుపతి జిల్లా సీపీఎం కార్యదర్శి వందవాసి నాగరాజు




ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

అమ్మ చెరువు ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వ్యక్తుల పట్ల రెవెన్యూ అధికారులకు కనికరమెందుకని తిరుపతి జిల్లా సీపీఎం కార్యదర్శి వందవాసి నాగరాజు ప్రశ్నించారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణితో కలిసి మంగళవారం స్థానిక శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అమ్మ చెరువు గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా, సర్వే నెం. 9, 10, 11లో ఉన్న ఆరెకరాల ప్రభుత్వ భూమిని వెంకటగిరికి చెందిన బలసా రమేష్ అనే భూస్వామి ఆక్రమించి దర్జాగా పంటలు పండిస్తున్నాడని చెప్పారు. చెరువు భూమిని సైతం సదరు వ్యక్తి ఆక్రమించుకొన్నాడని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా ఐదు రోజుల కిందట రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారని తెలిపారు. అయితే ఇప్పటివరకు అతీగతీలేదన్నారు. దీన్నిబట్టి చూస్తే కబ్జాదారు నుంచి రెవెన్యూ అధికారులకు ముడుపులు అందుతున్నాయన్న అనుమానాలున్నాయని ఆరోపించారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోకుంటే ప్రత్యక్ష భూ పోరాటానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

## తొట్టంబేడు ఎంపీడీవో ని సన్మానించిన గాలి మురళి నాయుడు



ప్రజాభూమిప్రతినిధి – తొట్టంబేడు

మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ కి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఎంపీడీవోగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు మంగళవారం దుశ్శాలతో ఘనంగా సన్మానించి అనంతరం సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ మండలానికి ఎంపీడీవో పి సురేంద్రనాథ్ కి ఈ అవార్డు 2 వ సారి దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఆయన మండల ప్రజలకు ఏ సమస్య వచ్చినా చరవాణి ద్వారా వెంటనే పరిష్కరిస్తారని అలాంటి వారికి ఇలాంటి పురస్కారాలు రావడం చాలా ఆనందమని తెలియజేశారు.ఇంకా మరెన్నో ఉత్తమ అవార్డులు రావాలని ఆయన శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞాన ప్రసునాంబ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు.

## పాకాల మండలంలో జాతీయ ఎలక్ట్రీషన్ డే సందర్భంగా ర్యాలీ..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

నియోజకవర్గం పరిధిలోనిపాకాల మండలంలో జాతీయ ఎలక్ట్రిషన్ డే సందర్భంగా మండలంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంఘ సభ్యులు పాకాల ఆర్టీసీ బస్టాండ్ నుండి చిత్తూరు రోడ్డు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ మనజీవితాలలోచాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యుత్ వినియోగంలో ఏమైనా అంతరాయం కలిగిన విద్యుత్ ఉపకరణాలు రిపేరుకు వచ్చిన వాటిని మనం రిపేరు చేస్తుంటామని తెలిపారు. ప్రభుత్వం వారుప్రైవేట్ ఎలక్ట్రిషన్,సిబ్బందికి పనిముట్లు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఎలక్ట్రిషన్ బల్బ్ కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్, విద్యుత్ కనుగొన్న మైఖేల్ ఫారడే అని,ఈ సందర్భంగా మంగళవారం జనవరి 27వ తేదీని జాతీయ ఎలక్ట్రిషన్ డే గా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో అధ్యక్షుడు షబ్బీర్,ఉపాధ్యక్షుడు ముని కృష్ణారెడ్డి,వెంకటరమణా రెడ్డి,పురుషోత్తం,బాలాజీ,భాస్కర్,లోకనాథసింగ్,గంగాధరం,సభాస్టీన్,వెంకటేశ్వర్లు,సబీర్ బాయ్, మధుసూదన్,తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

బుధవారం 28 జనవరి 2025


# సిమ్స్‌లో డయాబెటిక్ ఫుట్ క్లినిక్ సేవలు

## - ఎండోక్రైనాలజీ, జనరల్ సర్జరీ, సి. టి. సర్జరీ విభాగల ఆధ్వర్యంలో డయాబెటిక్ ఫుట్ క్లినిక్ సేవలు ప్రారంభం

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి



శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఎండో క్రైనాలజీ, జనరల్ సర్జరీ, సి. టి. సర్జరీ విభాగల ఆధ్వర్యంలో డయాబెటిక్ ఫుట్ క్లినిక్ సేవలు శ్రీపద్మావతి హాస్పిటల్ నందు ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేసారు.ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్, ఎండో క్రైనాలజీ విభాగాధిపతి డా. అలోక్ సచన్, జనరల్ సర్జరీ విభాగాధిపతి డా. ముత్యేశ్వరయ్య, యస్. వి. యం. సి. దబ్బ్యా ప్రిన్సిపాల్ డా. ఉషా కళావతి, ఆర్. యం. ఒ. డా. కోటిరెడ్డి, జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్ మాట్లాడుతూ క్లినిక్ ఉద్దేశ్యం డయాబెటిక్ ఫుట్ సమస్యలతో బాధపడుతున్న రోగులకుసమగ్ర, బహుశాఖల ఆధారిత చికిత్స అందించడం ద్వారా త్వరిత గుర్తింపు, సమయోచిత జోక్యం మరియు సమన్వయ నిర్వహణ చేయడం అని తెలియజేసారు. డాక్టర్ హరిప్రసాద్ ప్రొఫెసర్, జనరల్ సర్జరీ, పొడియాట్రిక్ డయబెటిక్ ఫుట్ క్లినిక్ అధ్యక్షులుగా నియమితులు అయ్యారని, అలాగే పొడియాట్రిక్ మరియు డయబెటిక్ ఫుట్ సమస్యలపై ప్రత్యేక శిక్షణ పొందారని తెలిపారు.ఈ క్లినిక్ ద్వారా అందించబడే సేవలు డయాబెటిక్ ఫుట్ పరిశీలన ఒ ప్రమాద స్థాయి అంచనా, న్యూరోపతి, ఇస్కీమియా ఒ ఇన్ఫెక్షన్ త్వరిత గుర్తింపు, గాయం సంరక్షణ ఒ ఒత్తిడి తగ్గింపు, వైద్య మరియు శస్త్రచికిత్స నిర్వహణ ప్రణాళిక, పాద సంరక్షణపై రోగులకు అవగాహన, క్రమబద్ధమైన ఫాలో-అప్ ఒ నిరంతర సంరక్షణ, డీన్ ఎండో క్రైనాలజీ విభాగాధిపతి డా అలోక్ సచన్ మాట్లాడుతూ అధిక రక్త చక్కెర వల్ల పాదాల నరాలు పనిచేయకపోవడం, రక్త ప్రసరణ తగ్గిపోవడం, పాదాల చర్మం రంగు మారడం, గాయాలు తగ్గకపోవడం, తిమ్మిర్లు, పాదాల్లో వేడి లేదా వాపు, దుర్వాసన వంటి లక్షణాలు వుంటే డయబెటిక్ ఫుట్ క్లినిక్ వైద్యుని సంప్రదించాలని తెలిపారు. జనరల్ సర్జరీ విభాగాధిపతి డా. ముత్యేశ్వరయ్య మాట్లాడుతూ డయాబెటిక్ ఫుట్ డయాబెటిక్ ఫుట్ అంటే మధుమేహం (షుగర్) వ్యాధి ఉన్నవారిలో, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల పాదాల నరాలు దెబ్బతినడం (న్యూరోపతి) లేదా రక్త ప్రసరణ తగ్గడం కారణంగా పాదాల్లో కలిగే సమస్యలు, గాయాలు లేదా ఇన్ఫెక్షన్లు. ఇది పాదాలు అదుపున పుండ్లు లేదా అల్సర్లకు దారితీస్తుందని తెలియజేసారు. దీనిపై అవగాహన కలిగి ఉండాలని, ఎండో క్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధికి వైద్య నిపుణులు అందుబాటులో వున్నారని తెలియజేసారు.డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ డయాబెటిక్ క్లినిక్ ని ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు 27 వ తేదీ నుండి 03. వ తేదీ వరకు ఉంటుందని, ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రతి మంగళవారం ఈ క్లినిక్ మధ్యాహ్నం 2గం. నుండి 4గం. వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ క్లినిక్ ద్వారా త్వరిత గుర్తింపు సమన్వయ చికిత్స మెరుగైన ఫలితాలు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జరీ, ఎండో క్రైనాలజీ, సి. టి. సర్జరీ విభాగాల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు లో ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే సునీల్

## -పాల్గొన్న చిట్టమూరు నాయకులు గణపర్తి కిషోర్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్ర 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గూడూరు నియోజకవర్గం



ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ చిట్టమూరు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో చిట్టమూరు మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గూడూరు బైబాసు నుండి టవర్ క్లాక్ దాకా ఎమ్మెల్యే తో కలసి కిషోర్ నాయుడు పాదయాత్ర చేసారు. ఈ సందర్భంగా కిషోర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల గొంతుక గా మారిన యువగళం పాదయాత్ర నేటితో మూడేళ్లు పూర్తి చేసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులకు నాంది పలికిందని కొనియాడారు. యువతలో చైతన్యం నింపడమే కాకుండా, ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి యువగళం వేదికగా నిలిచిందని అన్నారు. ఆనాడు లోకేష్ వేసిన ప్రతి అడుగు నేటి ప్రజా ప్రభుత్వ స్థాపనకు పునాది అని పేర్కొన్నారు. కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపిన యువగళం స్ఫూర్తితో రాబోయే రోజుల్లోనూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్లగా వెంకటరమణ, చిన్నరావు,రఫీద్ భాయ్, బత్తిన రవి,శివారెడ్డి,నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు.


# తెప్పపై శ్రీ పార్థసారథిస్వామివారి కటాక్షం

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి:

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం సాయంత్రం శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ పార్థసారథిస్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు స్వామివారు దేవేరులతో కలిసి తెప్పపై ఐదు చుట్లు విహరించి భక్తులకు అభయమిచ్చారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. అదేవిధంగాబుధవారం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు తెప్పలపై భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈఓ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శ్రీ శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ధనంజయ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తిరుమలలో శ్రీమద్వ విజయం పారాయణం

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



మధ్వ నవమిని పురస్కరించుకుని టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం తిరుమలలోని ఆస్థాన మండపంలో 140 మంది పండితులు శ్రీ మధ్వ విజయం పారాయణం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మఠాధిపతి శ్రీశ్రీశ్రీ సువిద్యేంద్ర తీర్థ స్వామీజీ అనుగ్రహ భాషణం చేశారు. స్వామీజీ మాట్లాడుతూ శ్రీ మధ్వాచార్యులు బోధించిన ద్వైత సిద్ధాంతం ద్వారా భక్తే మోక్షానికి మార్గమని చాటి చెప్పారన్నారు. కాగా ఈ కార్యక్రమాన్ని దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి శ్రీ ఆనందతీర్థాచార్యులు పర్యవేక్షించారు.

# గూడూరులో హోరెత్తిన 'ప్రజా గళం' విజయోత్సవ యాత్ర

## -ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

## -తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్

## -కోట మండల అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, మధు యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గ కేంద్రంలో నేడు 'ప్రజా గళం విజయోత్సవ యాత్ర' అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం.సునీల్ కుమార్ నాయకత్వంలో జరిగిన ఈ యాత్రకు పార్టీ శ్రేణుల నుండి విశేష స్పందన లభించింది. ఈ విజయోత్సవ యాత్రలో వాకాడు మండలానికి చెందిన ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ..కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపేలా ఈ యాత్ర కొనసాగింది. గూడూరు పురవీధులన్నీ పసుపు మయంగా మారాయి. బాణసంచా కాల్చుతూ.. నినాదాలతో యాత్ర ఆద్యంతం హోరెత్తింది. ప్రజల నమ్మకానికి నిదర్శనం ఈ విజయం. కార్యకర్తల కష్టం, నాయకుల సమన్వయంతో గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం అని పాశం.సునీల్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట మండలం అధ్యక్షులు పలగాటి



# హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ రాష్ట్ర కో -ఆర్డినేటర్ గా కోట సునీల్ కుమార్ స్వామి నియామకం

- హిందూ ధర్మ వ్యాప్తి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న కోట సునీల్ కుమార్ స్వామి
- సమరసతా సేవా ఫౌండేషన్ రాష్ట్ర సంస్కృతి ప్రముఖ్ గా కొనసాగుతున్న కోట సునీల్ కుమార్ స్వామి
- న్యాయవాదిగా..ఆడిటర్ గా రానిస్తున్న కోట సునీల్ కుమార్ స్వామి
- ఇటీవల రెండు సార్లుసేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ అందుకొన్న కోట సునీల్ కుమార్ స్వామి
- కోట అసోసియేట్స్ సంస్థ చైర్మన్ గా, శ్రీవిజయ దుర్గ ఉపపీఠ అధిపతిగా కొన సాగుతున్న కోట సునీల్ కుమార్ స్వామి
- నిరంతరం ప్రజా సేవలో కోట సునీల్ కుమార్ స్వామి
- ఆపదలో ఆపద్బాంధవుడు గా ప్రజల్లో గుర్తింపు పొందిన కోట సునీల్ కుమార్ స్వామి
- హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ రాష్ట్ర కో - ఆర్డినేటర్ గా కోట సునీల్ కుమార్ స్వామి బాధ్యతలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట

రాష్ట్ర హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు కో- ఆర్డినేటర్ గా డాక్టర్ కోట సునీల్ కుమార్ స్వామి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు రాష్ట్ర చైర్మన్ దాసరి శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు పట్టణానికి చెందిన కోట సునీల్ కుమార్ స్వామి నిరంతరం ప్రజలకు చేయడమే కాకుండా న్యాయవాదిగా.. ఆడిటర్ గా..ఆర్బిట్రేటర్ గా..కోట అసోసియేషన్ చైర్మన్ గా..శ్రీవిజయ దుర్గ దేవి ఉప పీఠం అధిపతి గా రానిస్తున్నారు. సమరసతా సేవా ఫౌండేషన్ రాష్ట్ర సంస్కృతి ప్రముఖ్ గా రానిస్తున్నారు. ఆయన నిరంతరంహిందూ ధర్మాన్ని, ఆచార వ్యవహారాలను, సనస్కృతీ సాంప్రదాయాలను ప్రచారం చేయడం, ప్రోత్సహించడం, హిందూ ధర్మాన్ని కాపాడుతూ.. ముందుకు సాగుతున్నారు. ప్రకృతి విపత్తులు వచ్చిన, వరదలు వచ్చిన కోవిడ్ లాంటి



విపత్కర పరిస్థితుల్లో ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచి పోయాయి. కోట సునీల్ కుమార్ స్వామి చేసిన సేవలకు



రెండుసార్లు డాక్టరేట్ గౌరవం అందుకున్నారు. గూడూరు ప్రజలు కోట సునీల్ కుమార్ స్వామిని ఆపద్బాంధవుడు గా కీర్తిస్తారు. ఇంత గొప్ప సేవకుడు సేవలను గుర్తించినతిరుపతికి చెందిన రాష్ట్ర హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు చైర్మన్ దాసరి శ్రీనివాసులు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ రాష్ట్ర కో - ఆర్డినేటర్ గా కోట సునీల్ కుమార్ స్వామి నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కోట సునీల్ కుమార్ స్వామి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం దేవదాయ శాఖ పరిధిలో హిందూ ధర్మ పరిరక్షణట్రస్టును 2015లో ఏర్పాటు చేసిందని తెలిపారు. హిందూ ధర్మాన్ని, ఆచార వ్యవహారాలను, సంస్కృతీ సాంప్రదాయా లను ప్రచారం చేయడం, ప్రోత్సహించడం ఈ ట్రస్టు ఏర్పాటు ఉద్దేశమని తెలిపారు. తన సేవలు గుర్తించి హిందూ ధర్మ పరిరక్షణ కొరకు హిందూ మత ఆచార వ్యవహారాలను, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రహిందూ ధర్మ పరిరక్షణట్రస్టు కో- ఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర చైర్మన్ దాసరి శ్రీనివా సులుగారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర హిందూ ధర్మ పరిరక్షణట్రస్టు కో- ఆర్డినేటర్ గా..బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కోట సునీల్ కుమార్ స్వామికి పలువురు అభినందనలు తెలిపారు...

# ఫీనిక్స్ గ్లోబల్ స్కూల్ కు ఖ్యాతి ప్రతిష్టలు

## ఫీనిక్స్ శాట్ - 2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కైవల్య రెడ్డి హాజరు

ప్రజాభూమి ప్రతినిధి - కోట





నెల్లూరు జిల్లా కోట మండలం విద్యానగర్ లో 2026 జనవరి 27 విద్యానగర్‌లోని ఫీనిక్స్ గ్లోబల్ స్కూల్‌లో జనవరి 26న ఘనంగా నిర్వహించిన ఫీనిక్స్ శాట్ - 2026 కార్యక్రమానికి ప్రముఖ అనలాగ్ ఆస్ట్రోనాట్, టైటాన్ స్పేస్ మిషన్ - 2029కు ఎంపికైన కైవల్య రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఫీనిక్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్, టెక్నాలజీ, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్, డేటా సైన్స్, అగ్రికల్చర్ స్కిల్స్ తదితర అంశాల పై ప్రదర్శనను కైవల్య రెడ్డి సందర్శించి,







విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. చిన్న వయసులోనే వినూత్న ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథంతో ప్రాజెక్టులు రూపొందించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో కైవల్య రెడ్డి మాట్లాడుతూ..లక్ష్య సాధనకు కష్టపడి పని చేయడం, శాస్త్ర సాంకేతిక రంగాల పై ఆసక్తి పెంచుకోవడం అత్యంత అవసరమని సూచించారు. అంతరిక్ష రంగంలో ఉన్న అవకాశాలు, భవిష్యత్ సవాళ్ల పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ప్రేరేపించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత మరింత పెరిగిందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఫీనిక్స్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొంది...

# రైల్వే సమస్యలను పరిష్కరించండి -డిఆర్ఎంకు విజయబాబు వినతి

ప్రజాభూమిప్రతినిధి - నగరి



నియోజకవర్గానికి సంబంధించిన రైల్వే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు మంగళవారం చెన్నైలోని డిఆర్ఎం శైలేంద్ర సింగ్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేట్ పుత్తూరు నుంచి పట్టణంలోకి ప్రజలు రాకపోకలు సాగించే ద్రౌపతి దేవి గుడి వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ ప్రాంతంలో రాకపోకలు సాగించేందుకు సరైన మార్గం లేకపోవడం వల్ల తరచూ పట్టాలు దాటుతూ ప్రజలు ప్రమాదాలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఆయన 2.5 మీటర్ల అండర్ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఎల్ సి నెంబరు 51, 65 రైల్వే గేట్లు వద్ద ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, 52వ నెంబరు ఎల్ సి గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలని తెలిపారు. తిరుత్తణి నుంచి రేణిగుంట వరకు యూనిట్ ట్రైన్లను పొడిగించాలని కోరారు. పుత్తూరు రైల్వే స్టేషన్ లో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల మహిళలు, సీనియర్ సిటిజన్లు ఇబ్బంది పడుతున్నారని అందుచేత వెంటనే మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు.దీనికి సంబంధించి ఒక్క వారంలోపు మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకురావాలని కింది స్థాయి అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో రవినాయుడు,మణికంఠ తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి



# సమిష్టి కృషితో రథ సప్తమి వేడుకలు విజయవంతం

- వాహన సేవలను వీక్షించిన దాదాపు 3.45లక్షల మందికి పైగా భక్తులు
- గ్యాలరీల్లోని భక్తులకు విరివిగా అన్న ప్రసాదాలు, పానీయాలు పంపిణీ
- ఏపీఎస్ఆర్టీసీ అద్భుతమైన సేవలు
- టీటీడీ సదుపాయాలపై భక్తుల నుండి విశేషస్థాయిలో ప్రశంసలు
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్



ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీ బోర్డు సూచనలతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసినట్లుగానే ఈ ఏడాది జనవరి 25వ తేదిన రథ సప్తమి వేడుకలను కూడా టీటీడీ, జిల్లా, పోలీసు యంత్రాంగం, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకుల సమిష్టి కృషితో అంగరంగవైభవంగా నిర్వహించామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలియజేశారు. రథ సప్తమి వేడుకలు విజయవంతమవ్వడంతో మంగళవారం మధ్యాహ్నం ఆయన అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో భక్తులకు టీటీడీ కల్పిస్తున్న సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని గతంలో ఎన్నడూలేని విధంగా భక్తులు తిరుమలకు వస్తున్నారని చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల నుండి సేకరించిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రథ సప్తమి రోజున నిర్విరామంగా కష్టపడిన అర్చక స్వాములు, వాహన బేరర్లు, శ్రీవారి సేవకులకు ధన్యవాదాలు తెలిపారు. అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ రథ సప్తమి సందర్భంగా భక్తుల నుండి వాట్సాప్, ఐవీఆర్ఎస్, శ్రీవారి సేవకుల ద్వారా అభిప్రాయాలు సేకరించడం జరిగిందని, భక్తులందరూ కూడా టీటీడీ కల్పించిన సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. ఉత్తరమాడ వీధిలో ఒక భక్తుడు కూడా సదుపాయాలు బాగాలేవని చెప్పకపోవడం టీటీడీ కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. పలువురు భక్తులు గ్యాలరీల్లో అదనపు మరుగుదొడ్లు, (స్కీన్లు ఏర్పాటు చేయాలని సూచించారని అందుకు తగిన విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు** – గతంలో ఎన్నడూలేనివిధంగా ఈ ఏడాది రికార్డుస్థాయిలో 3.45 లక్షల మంది భక్తులు మాడ వీధుల్లో వాహన సేవలు వీక్షణ – అన్ని విభాగాల సమన్వయంతో రద్దీ నిర్వహణ, భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో సఫలీకృతం– అన్నప్రసాదాలు– రథ సప్తమి రోజున గ్యాలరీల్లోని భక్తులందరికీ ఉదయం నుండి రాత్రి వరకు విరివిగా అన్న ప్రసాదాలు, పానీయాలు పంపిణీ. – సొజ్జ రవ్వ ఉప్మా, గోధుమ రవ్వ ఉప్మా, సాంబార్ రైస్, టమోటా రైస్, పులిహోర, చక్కెర పొంగలి, వేడి బాదం పాలు, కాఫీ, పాలు, మజ్జిగ, సుండలు, బిస్కెట్లను భక్తులకు పంపిణీ.నిని– 9.42 లక్షల మందికి అన్న ప్రసాదాలు, 6.30 లక్షల మందికి పానీయాలు, 2.90 లక్షల మందికి పాలు, 2.15 లక్షల మందికి వాటర్ బాటిళ్లు పంపిణీ– వివిధ విభాగాలతో పాటు మాడ వీధులలో భక్తులకు అన్నప్రసాదాలు, పానీయాలు పంపిణీ చేసేందుకు దాదాపు 220 మంది శ్రీవారి సేవకుల సేవలు వినియోగం.నినివిజిలెన్స్ అండ్ సెక్యూరిటీనిని– ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా, పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుని 1800 మంది పోలీసులు, 1414 మంది విజిలెన్స్ సిబ్బంది, 150 మంది ట్రాఫిక్ సిబ్బంది సేవలు వినియోగం. – ఈ సందర్భంగా జిల్లా ఎస్పీగారికి మరియు వారి సిబ్బందికి ధన్యవాదాలు. లగేజీ కేంద్రాల నిర్వహణ – గతంలో ఎన్నడూలేని విధంగా 3.56 లక్షల గ్యాడ్జెట్స్, బ్యాగులు లగేజీ కేంద్రాల్లో డిపాజిట్.

– ఇది గత ఏడాది కంటే 73 శాతం అధికం.

పబ్లిక్ అడ్రెస్ సిస్టం

– పబ్లిక్ అడ్రెస్ సిస్టం ద్వారా భక్తులకు అవసరమై సమాచారాన్ని ఎప్పటికప్పుడు వివిధ భాషల్లో అందజేత.

**రవాణా** – భక్తులను తిరుమలకు చేరవేయడంలో ఏపీఎస్ ఆర్టీసీ అద్భుతమైన సేవలు.– తిరుపతి నుండి తిరుమలకు 1932 ట్రిప్పుల ద్వారా 60425 మంది భక్తులు ప్రయాణించగా, తిరుమల నుండి తిరుపతికి 1942 ట్రిప్పుల ద్వారా 82,241 మంది భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా తిరుపతికి చేరవేత. విద్యుత్, పుష్పాలంకర– రథ సప్తమి సందర్భంగా తిరుమలలో చేసిన విద్యుత్, పుష్పాలంకరణలు అద్భుతంగా ఉన్నాయని భక్తుల నుండి విశేషస్థాయిలో ప్రశంసలు.నినిసాంస్కృతిక కార్యక్రమాలునిని– శ్రీవారి వాహనసేవల ఎదుట భక్తులను ఆకట్టుకునేలా 1000 కళాకారులు ప్రదర్శనలు. పారిశుధ్య సేవలునిని– భక్తుల సౌకర్యార్థం మాడ వీధుల్లో మెరుగైన పారిశుధ్య సేవలు.– గ్యాలరీల్లో వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పారిశుద్ధం లోపం తలెత్తకుండా చర్యలు.– ఇందుకుగాను అదనంగా 590 పారిశుధ్య సిబ్బంది సేవలు వినియోగం.

వైద్య సేవలు– అత్యవసర వైద్య సహాయం అవసరమైన భక్తులకు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, అంబులెన్సుల ద్వారా వైద్య సేవలు.– రథ సప్తమి రోజున 23 వేల మంది భక్తులకు వైద్య సేవలు, 94 మందిని అంబులెన్సుల ద్వారా తిరుపతిలోని ఆస్పత్రులకు తరలింపు. ఎస్వీబీసీ – ఎస్వీబీసీ చానెల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు వాహన సేవలను వీక్షించేలా ప్రత్యక్ష ప్రసారం– రథ సప్తమి వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించిన టీటీడీ, జిల్లా, పోలీసు, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకులు, విశేష ప్రచారం కల్పించిన ప్రింట్, ఎల(క్టానిక్ మీడియా ప్రతినిధులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గూడూరులో బీసీ సంఘాల డిమాండ్స్

## "బీసీలు లేకపోతే ప్రభుత్వం లేదు, 50% రిజర్వేషన్ అమలు చేయకపోతే ఎన్నికల బహిష్కరణ!"

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్ నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని పూలే సావిత్రిబాయి విగ్రహాల వద్ద మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించిన బీసీ సంఘాల సమావేశం ప్రభుత్వం మీద తీవ్రమైన అసంతృప్తితో దద్దరిల్లింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని బీసీ సంఘాలు ఘాటుగా డిమాండ్ చేశాయి. ఆల్ ఇండియా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎం. చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ..బీసీలకు రిజర్వేషన్ దయ కాదు... అది మా రాజ్యాంగ హక్కు. కూటమి ప్రభుత్వం మాటలతో మోసం చేస్తే ఇక ఊరుకునేది లేదు. బీసీలే ప్రభుత్వాలను గెలిపిస్తారు. బీసీలు లేకపోతే ప్రభుత్వం కూడా ఉండదు. అని ప్రభుత్వం పై




తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బీసీ కులాల్లోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని,స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి బీసీ కులానికి రాజకీయ ప్రాతినిధ్యం తప్పనిసరి అని స్పష్టం చేశారు. బీసీ సంఘాల నాయకులు ఎల్.వి.సుబ్బయ్య మాట్లాడుతూ.. గెలవకముందు ఒక మాట.గెలిచిన తర్వాత మరో మాట ఇదే ఈ ప్రభుత్వ ధోరణి. గత ప్రభుత్వంలోనూ..ఇప్పటి ప్రభుత్వంలోనూ బీసీల పై దాడులు పెరిగిపోయాయి. జిల్లాలు, మండలాలు, గ్రామాల స్థాయిలో బీసీలపై జరుగుతున్న అన్యాయాలు ప్రజాస్వామ్యానికి మచ్చ.''అని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వంపై బీసీ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు.

ప్రభుత్వానికి స్పష్టమైన డిమెండ్స్

- బీసీలపై దాడులను తక్షణమే అరికట్టాలి
- 50% రిజర్వేషన్ అమలు చేయాలి
- ప్రతి బీసీ కులానికి రాజకీయ అవకాశం కల్పించాలి
- లేకపోతే జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ఎదుట భారీ నిరసనలు
-అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల ఐక్య ఉద్యమం
- చివరికి స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించే నిర్ణయం కూడా తీసుకుంటాం

అని స్పష్టంగా ప్రకటించారు.

"ఎవరికి భయపడకుండా ఓట్లు వేసి ప్రభుత్వాలను గెలిపించింది బీసీలే.

బీసీల ప్రాముఖ్యతను విస్మరిస్తే -- ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు"

అని సమావేశంలో బీసీ నేతలు ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలోఎం. చంద్రశేఖర్ యాదవ్, ఎల్.వి. సుబ్బయ్య, గేరిటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ పాలకుల కంటే పులివెందుల దొరతోనే ప్రమాదం

## -మీడియాతో పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – సర్వేపల్లి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక దుర్మార్గమైన చట్టం. జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ యాక్ట్ ను ప్రజల పై బలవంతంగా రుద్దింది. ఆస్తుల పై హక్కుల విషయంలో ప్రజలు తీవ్రంగా నలిగిపోయిన పరిస్థితి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, రీసర్వే కారణంగా వచ్చిన నష్టాలను సవరిస్తామని ఎన్నికలకు ముందు మేం హామీ ఇచ్చాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసింది. ప్రజల ఆస్తులను కాపాడేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చామని వైసీపీ నేత ధర్మాన ప్రసాద్ రావు నిన్న కేంద్రానికి ఒక లేఖ రాశారు. కూటమి ప్రభుత్వం రద్దు చేసిన యాక్ట్ ను తిరిగి అమలులోకి తేవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నీతి ఆయోగ్ డైరెక్షన్ ప్రకారమే ఆ చట్టం తెచ్చామని కూడా ధర్మాన తన లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్రను మోడల్ గా తీసుకోవాలని అప్పట్లో నీతిఆయోగ్ స్పష్టం చేసింది. భూముల యాజమాన్య హక్కుల పై లక్షలాది కేసులు కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న నేపథ్యంలో పారదర్శకమైన పటిష్టమైన చట్టాన్ని అమలులోకి తేవాలని సూచించింది. బాధ్యాతయుతమైన అధికారులను, నిపుణులను, న్యాయాధికారులను అప్పిలేట్ ట్రిబ్యునల్ లో నియమించాలని స్పష్టంగా చెప్పింది. కానీ అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆ సూచనలను పక్కన పెట్టేసి ఎనీ పర్సన్ అనే పదాన్ని చేర్చింది. వైసీపీ తెచ్చిన యాక్ట్ ప్రకారం జిల్లాకు ఒక టైటిల్ రిజిస్ట్రార్ ఆఫీసర్ టీఆర్వోను నియమిస్తారు. ప్రజల ఆస్తుల పై టీఆర్వో నిర్ణయమే అంతిమం. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లకు విలువలేని పరిస్థితి. భూకొలతల్లో తేడా వస్తే పరిహారం చెల్లిస్తారు కానీ భూమి అప్పగించరు. టీఆర్వో సంతృప్తి మేరకే భూముల యాజమాన్య హక్కులు నిర్ధారించబడుతాయి. ఉదాహరణకు నెల్లూరులో ఒక రిటైర్డ్ ఆర్డీఓ స్థాయి అధికారిని ఆ పోస్టులో నియమించారనుకుందాం. నాకు చెందిన 10 ఎకరాల భూమిపై దారినపోయే వ్యక్తి తనదని అభ్యతరం లేవనెత్తితే సంబంధిత మండల అధికారుల దగ్గరకు వెళ్లే అవకాశం ఉండదు. ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్, కలెక్టర్, కమిషనర్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్, సీసీఎల్ఏ దగ్గరకు వెళ్లకూడదు. సివిల్ కోర్టులో దావా కూడా వేయలేని పరిస్థితి. ఒక్క టీఆర్వో దగ్గరకు మాత్రమే వెళ్లాలి. 15 రోజుల్లో టీఆర్వోను ఆశ్రయించకపోతే అభ్యంతరం లేవనెత్తిన సంబంధం లేని వ్యక్తిదే ఆస్తి అని నిర్ధారిస్తారు. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో నియమితులైన మరో విశ్రాంత అధికారికే ఫిర్యాదు చేయాలి. ఆయన సంతృప్తి చెందకపోతే హైకోర్టును మాత్రమే ఆశ్రయించాలి. వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతలు నియమించిన విశ్రాంత అధికారులు ఎవరికి అనుకూలంగా పనిచేస్తారనేది జగమెరిగిన సత్యం. సన్న, చిన్నకారు రైతులు కూడా భూసమస్య వస్తే హైకోర్టును ఆశ్రయించాల్సిందే. నీతి ఆయోగ్ పేరుతో విశ్రాంత అధికారులకు పెత్తనమిచ్చి ప్రజలకు తమ ఆస్తుల పై హక్కులు లేకుండా చేసింది వైసీపీ ప్రభుత్వం. ప్రైవేటు ఆస్తులే కాదు. దేవాదాయ, ప్రభుత్వ భూములను కూడా కబ్జా చేసేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. ఒరిజినల్ డాక్యుమెంట్లను రైతులకు ఇవ్వరు.అమెరికాకు చెందిన కంపెనీల సర్వర్లలో ఆన్ లైన్ లో దాచి పెట్టేలా ఆ చట్టంలో పేర్కొన్నారు. మొత్తంగా విశ్రాంత అధికారులను టీఆర్వోలుగా నియమించి చట్టం వైసీపీ నేతల కాళ్ల కింద నలిగిపోయేలా చేశారు. ధర్మాన ప్రసాద్ రావు వీటన్నింటి పై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. రాజశేఖర్ రెడ్డి హయాంలోనూ ధర్మాన ప్రసాద్ రావు రెవెన్యూ మంత్రిగా వ్యవహరించారు. అప్పట్లో ప్రభుత్వ భూములను పందేరం చేసి కేసుల్లో ఇరుకున్న ధర్మాన ఇప్పుడు నీతులు చెబుతుండటం విడ్డూరంగా ఉంది. రీ సర్వే పేరుతో రాళ్ల పై జగన్ రెడ్డి బొమ్మలను చెక్కేందుకు రూ.700 కోట్లు తగలేశారు. 2017లోనే అప్పటి మా ప్రభుత్వం రీసర్వేకు శ్రీకారం చుట్టింది. రూ.32 కోట్లు కేటాయించడంతో పాటు జగ్గయ్యపేటలో ప్రక్రియ



ప్రారంభించాం. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ రీసర్వే పేరుతో అనేక దుర్మార్గాలకు పాల్పడింది. రెవెన్యూ కార్యాలయాలకు వెల్లువెత్తుతున్న లక్షలాది పిటీషన్లు వైసీపీ రీసర్వే దుర్మార్గాలకు నిదర్శనం. భూ సమస్యలను పరిష్కరించేందుకు అధికాలు తలలు పట్టుకుంటున్నారు. ఒక్కో ఊరి నుంచే వందలాది అర్జీలు వస్తున్నాయి. మా సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలంలో మర్రిపల్లి, పార్లపల్లి, వెలికంటిపాళెంలో గ్రామాలకు గ్రామాల భూములను 22ఏలో పెట్టేశారు. మర్రిపల్లిలో 566 ఎకరాలు, పార్లపల్లిలో 254 ఎకరాలు, వెలికంటిపాళెంలో 252 ఎకరాలు 22ఏ జాబితాలో చేర్చారు..ఇది అప్పట్లో మంత్రిగా వ్యవహరించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంత మండలం. ఇదే మండలంలో ఒక రైతుకు చెందిన భూమిని మరొకరి పేరుతో పెద్దసంఖ్యలో నమోదు చేసి అసలు యజమానులకు హక్కులు లేకుండా చేశారు. అస్తవ్యస్తంగా మార్చిన ల్యాండ్ రికార్డులతో బ్యాంకుల్లో క్రాఫ్ లోన్లు పొందలేని పరిస్థితి. అదే సమయంలో ఆదాయపు పన్ను చెల్లించే వారికి మరుపూరులో 57 ఎకరాల ప్రభుత్వ భూములను దారదత్తం చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్కో గ్రామంలో సమస్యలను పరిష్కరించి 22ఏ నుంచి విముక్తి కల్పిస్తున్నాం. మహ్మదాపురం, వెలికంటిపాళెం తదితర గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే ప్రక్రియ కలెక్టరేట్ లో కొనసాగుతోంది. వైసీపీ పాలనలో రీసర్వేతో ఊళ్లకు ఊళ్లుగా భూములను వివాదంలోకి నెట్టి రైతులకు హక్కులు లేకుండా చేశారు. మేం దశాబ్దాలుగా చూస్తున్నాం. ఎవరైనా తమ ఆస్తికి సంబంధించి అధికారులకు చలానా కడితే భూసర్వే చేసేవాళ్లు. ఇద్దరి మధ్య వివాదం ఏర్పడిన సందర్భంలోనూ సర్వే చేసి హద్దులు నిర్దార్థించే ప్రక్రియ జరిగేది. కానీ గత ప్రభుత్వంలో సర్వే పేరుతో వందల కోట్లు రాళ్లకు పెట్టి, పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ రెడ్డి ఫొటోలను ముద్రించారు. మా తాతలు ఇచ్చిన ఆస్తులపై జగన్ రెడ్డి ఫొటోలు వేయడం. దానికి కూడా ప్రజల సొమ్ము వందల కోట్లు ఖర్చుపెట్టడం దుర్మార్గం. వైసీపీ రీసర్వేతో రాష్ట్రానికి రాష్ట్రం అతలాకుతలమైపోయింది. ఈ రోజు పీజీఆర్ఎస్ లో లక్షలాది భూసమస్యలు వెల్లువెత్తుతున్నాయి. పెద్ద ఎత్తున వస్తున్న ఫిర్యాదులతో మా సర్వేపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఏడో స్థానంలో ఉంది. అప్పట్లో కాకాణి అండతో అక్రమాలకు పాల్పడిన తహసీలార్లు వైసీపీ ప్రభుత్వంలోనే సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. మా ప్రభుత్వం వచ్చాక మరో తహసీల్దార్ పైనా వేటుపడింది. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూఅక్రమాల కారణంగా అధికారులు శిక్ష ఎదుర్కొంటున్న పరిస్థితి. సర్వీసులో ఉన్న అధికారులే తప్పుల మీద తప్పులు చేసి సస్పెండ్ అయ్యాక విశ్రాంత అధికారుల చేతికి పెత్తనం ఇస్తే ప్రజల ఆస్తుల సంగతేంటి. రైతు కుటుంబం నుంచి వచ్చిన ధర్మాన ప్రసాద్ రావు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను సమర్ధించడం దుర్మార్గం. బ్రిటీష్ పాలనలోనూ ఇలాంటి చట్టాలు రాలేదు. పన్నులు కట్టించుకున్నారు కానీ భూములు బలవంతంగా లాక్కోలేదు. 2019 – 24 మధ్య నియంత పోకడలతో దుర్మార్గాలు సృష్టించారు. రీసర్వే పుణ్యంతోనే వైసీపీ 11 సీట్లకు చేరింది. ఇంత జరిగిన తర్వాత కూడా ఇంకా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కోసం ప్రయత్నం చేయడం హాస్యాస్పదం. వైసీపీ నేతల తీరు మారకపోతే ఈసారి సింగిల్ డిజిట్ కూడా కష్టమే. ధర్మాన ప్రసాద్ రావు లాంటి సీనియర్లలో కూడా మార్పు రాకపోతే ఇక వారిని ఆ దేవుడు మార్చాలి..

# ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి శ్రీనివానమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఫిబ్రవరి 05న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం. ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, అనంతరం ఆగమోక్తంగా కార్యక్రమాలు చేపడుతారు. ఉదయం 06.30 గం.ల నుండి 11.00 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడుతారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. మధ్యాహ్నం 12.00 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

**ఆలయ నేపథ్యం :** ఈ ఆలయాన్ని తాళ్లపాక అన్నమాచార్యుల మనుమడు శ్రీ చిన తిరుమలయ్య పునరుద్ధరించినారు. ప్రకృతి వైపరీత్యాలకు యవనుల దండయాత్రలకు లోలై శిథిలమైన ఈ గుడి, గోపురాలను పునర్నిర్మించి శ్రీవేంకటేశ్వర స్వామి వారికి నిత్యపూజా నైవేద్యాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు, ఊరేగింపులను చినతిరుమలయ్య నిర్వహించినట్లు 22 మార్చి, 1540 సంవత్సరం నాటి శాసనం చెబుతోంది. అర్చకులు సుందరాజ స్వామివారి నుండి 1967లో తిరుమల తిరుపతి దేవస్థానములు వారు చేపట్టి శ్రీవైఖానస ఆగమోక్తంగా దేవాలయ పునరుద్ధరణ, భక్తులకు వసతులు, నిత్య దిట్టం ఏర్పాటు చేసి శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునే అవకాశం కల్పించారు. 1981 నుండి శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణం, సాత్కార, బ్రహ్మోత్సవ వైభవాలను నిర్వహిస్తున్నారు. నంవబర్ 2007లో మహా సంప్రోక్షణ అత్యంత వైభవంగా టిటిడి నిర్వహించింది. ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు.ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

# జాతీయ జెండాను ఎగరవేయకపోవడం తప్పే - వెంటనే చర్యలు చేపడతాం

## జాతీయ జెండాను అవమానించిన అధికారికి జేడీ షోకాజ్ నోటీసు!



ప్రజాభూమి ప్రతినిధి – కోట గణతంత్ర దినోత్సవం వేళ జాతీయ పతాకాన్ని ఎగురవేయకుండా నిర్లక్ష్యం వహించిన కోట మండల వ్యవసాయ శాఖాధికారి పై తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ జేడీ వరప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశమంతా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటుంటే, కోట మండల వ్యవసాయ కార్యాలయంలో మాత్రం కనీసం జెండా ఆవిష్కరణ కూడా చేయకపోవడం విస్మయానికి గురిచేసింది. వ్యవసాయ శాఖ కార్యాలయం చుట్టు పక్కలే ఉన్న తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, కోర్టు, విద్యాశాఖ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా సగర్వంగా ఎగిరింది. కానీ..బాధ్యత గల స్థానంలో ఉండి వ్యవసాయ అధికారి ఈ వేడుకను విస్మరించారు.

**జేడీ ఆగ్రహం – నోటీసుల జారీ :** జాతీయ పతాకం పట్ల నిర్లక్ష్యం వహించడం క్షమించరాని తప్పని అందుకే మండల అధికారికి షోకాజ్ నోటీసు ఇచ్చామని తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ హోదాను అనుభవిస్తూ..రాజ్యాంగం కల్పించిన అధికారంతో పని చేస్తున్న అధికారికి జాతీయ పతాకం పట్ల కనీస గౌరవం లేకపోవడం పై స్థానికులు మండిపడుతున్నారు. ప్రపంచ దేశాలే భారత త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేస్తుంటే స్వదేశంలో ఒక అధికారి ఇలా ప్రవర్తించడం స్వతంత్ర సమరయోధుల త్యాగాలను అవమానించడమే. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సిబ్బంది అందుబాటులో ఉన్నా జెండా ఎగురవేయకపోవడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేవలం నోటీసులతో సరిపెట్టకుండా..దేశభక్తి లేని ఇలాంటి అధికారుల పై ప్రభుత్వం షాకింగ్ చర్యలు తీసుకోవాలని తద్వారా ఇతర అధికారులకు ఇదొక హెచ్చరిక కావాలని కోట మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగబడి ప్రమాదానికి గురైన కయూరి చిరంజీవికి ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి – కోట

నెల్లూరు జిల్లా గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ చంద్రశేఖరపురంలో ట్రాక్టర్ తో వ్యవసాయ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగబడి ప్రమాదానికి గురైన కయురీ.చిరంజీవిని ఆపదలో ఉన్న పేదవాడైన చిరంజీవికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేసిన ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు ధన్యవాదములు. గూడలి పంచాయతీలోని చంద్రశేఖరపురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్.మస్తాన్ భాష, అక్బర్ బాషా, ఉమ్మడి వెంకటేశ్వర్లు, కయ్యాల వెంకటేశ్వర్లు, కయ్యురి.కిష్టయ్య, ఖాదరబాషా, నాయకులు ద్వారా ఈ చెక్కుని అందజేయడం జరిగింది. ఈ సహాయం చేసిన పాశం సునీల్ కుమార్ కి, కోట మండల పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డికి, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్ కి, చంద్రశేఖరపురం గ్రామం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని కయ్యూరి చిరంజీవి అన్నారు...





## రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ

ప్రజాభూమి, పుట్లూరు

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం పుట్లూరు మండలంలోని ఓబులాపురం గ్రామంలో రైతు సంఘం గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని రైతులు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు అలాగే ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎన్ గోపాలకృష్ణ మండల ఉపాధ్యక్షులు బి.చిన్న కృష్ణుడు యాదవ్ మండల కార్యనిర్వాహక కార్యదర్శి ఏ.చిన్నకుళ్లాయప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓబులాపురం గ్రామ రైతు సంఘం కమిటీని ఈ విధంగా నియమించారు గ్రామ కమిటీ అధ్యక్షునిగా బి. ఓబుళరెడ్డి, కార్యదర్శిగా కే హుస్సేన్ భాష, సహాయ కార్యదర్శులుగా జీరంగి ఆంజనేయులు, కే సిద్దయ్య, కమిటీ మెంబర్స్ గాఆనంద్, సుశీలమ్మ, మంగమ్మ, పాతిమా లనునియమించడం జరిగినది.

## పుట్లూరు మండలం సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టుకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయం

- రైతులకు తీవ్ర ఇబ్బందులు

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలం సంజీవ పురం గ్రామ సమీపంలో ఉన్న సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టుకు వెళ్లే ప్రధాన రహదారిలో నిరంతరం వాటర్ లీకేజ్ జరుగుతున్న కారణంగా రహదారిపై భారీ గుంతలు ఏర్పడ్డాయి ఈ గుంతల వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రత్యేకించి సాగునీటి పనుల కోసం పంటల రవాణా కోసం సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టు వైపు వెళ్లే రైతులు రోజు ఈ రహదారిని వినియోగిస్తుంటారు అయితే సంజీవపురం గ్రామ సమీపంలో జరుగుతున్న నిరంతర నీటి లీకేజీ కారణంగా రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రమాదకర స్థితికి చేరుకుంది ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు ఆటోలు వెళ్లలేని స్థితి నెలకోంది. వర్షాలు పడిన సమయంలో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే వాటర్ లీకేజ్ ని నిలిపివేసి రహదారిని మరమ్మత్తులు చేసి రాకపోకలకు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఆలస్యం చేస్తే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రైతులు ప్రాణాల కు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.<

## ఆలిండియా పెంకాక్ సిలాట్ పోటీలకు 'పురం' విద్యార్థులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ లో మల్టీ పర్పస్ పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న ఆలిండియా పెంకాక్ సిలాట్ పోటీలకు హిందూపురం విద్యార్థులు ఎంపికయ్యారు సీనియర్ విభాగంలో ఎన్.శ్రీహర్ష, కే ఖలీల్, ప్రీ జూనియర్ విభాగంలో కే.మణితేజ, షఫీవుద్దీన్ లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో పిఏలు వీరయ్య, బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవీ అనిల్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ చంద్రమోహన్, రామాంజనేయులు తదితరులు అభినందించారు. దేశస్థాయి పోటీలలో గెలుపొంది మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. మరిన్ని పోటీలలో పాల్గొని విజయం సాధించి స్పోర్ట్స్ కోట ఉద్యోగాలకు ఎంపిక అవ్వడానికి ఇది మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో పెంకాక్ సిలాట్ జిల్లా కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, కోశాధికారి రియాజ్ భాష, కోచ్ ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## బాలయేసులో ఉచిత సాఫ్ట్‌వేర్ శిక్షణ తరగతుల ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్ఆం

ధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇండో యూరో ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సహకారంతో స్థానిక బాలయేసు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత సాఫ్ట్‌వేర్ శిక్షణను ప్రారంభించినట్లు కళాశాల చైర్మన్ బలరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బలరామిరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు వారం రోజుల పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు పైథాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లో నిపుణుల ద్వారా శిక్షణ అందిస్తున్న ట్లు తెలిపారు.

ఈ శిక్షణ విద్యార్థుల ఉద్యోగావకాశాలకు ఎంతో దోహదపడుతుందని చెప్పారు. జిల్లా నైపుణ్యా భివృద్ధి శాఖ అధికారి హరికృష్ణ వెల్లడించిన వివరాల మేరకు త్వరలోనే మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం పలు డిమాండ్ ఉన్న కోర్సులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. వాటిలో సాఫ్ట్ స్కిల్స్, అమెజాన్ వెబ్ సర్వీసెస్, హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్ కోర్సులు ఉండ ను న్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు కల్పిస్తున్న ఇలాంటి ఉచిత శిక్షణ అవకాశాలను విద్యా ర్థులందరూ సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకుని కెరీర్‌ను మెరుగు పరుచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జియా ఉల్లా సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐటీ రంగంలో ముందుకు ఎంతో దోహద పడతాయని వివరించారు.



# సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు ప్రభుత్వ నిర్లిప్తతపై ఎస్టీయు దశల వారి పోరాటం

ఎస్టీయు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రమణ్యం




ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ సమస్యలపై ప్రభుత్వం నిర్లిప్తత వీడి,పరిష్కార దిశగా చర్యలు చేపట్టకపోతే భారీ ఉద్యమం తప్పదని ఎస్టియు జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రమణ్యం పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్లలోని ఎస్టియు భవన్ నందు రీజనల్ కన్వీనర్ క్రిష్ణారెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయుల పెన్నిధి వి.పి.రాఘవాచారి వర్ధంతి కార్యక్రమం మరియు ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఎస్టీయూ చేపట్టిన దశల వారి పోరాట కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్షా సమావే శంలో సుబ్రమణ్యం మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలోకి వచ్చిన తర్వాత మరోలా వ్యవహరించడం పరిపాటిగా మారిందన్నారు.12వ పి.ఆర్.సి గడువు దాటి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ కమిషన్ ఏర్పాటుపై గానీ మద్యంతర భృతి ప్రకటనపై గాని దృష్టి సారించక పోవడం అన్యాయం అన్నారు.అదేవిధంగా డి.ఏ.ల చెల్లింపులో ఉన్న ఆనవాయితీకి తిలోదకాలు ఇచ్చి నాలుగు డీఏలు పెండింగులో పెట్టడం ఎంతవరకు సబబో ఆలోచించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఆర్సి బకాయిలు, డీఏ బకాయి లు, సరెండర్ లీవ్ బకాయి లు సంవత్సరాల తరబడి చెల్లింపులు చేయకుండా మభ్యపెట్టడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయడంతో పాటు 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, పెండింగులో ఉన్న నాలుగు డిఏలను చెల్లించాలని, పెండింగ్ బకాయిలపై రూట్ మ్యా ప్ ప్రకటించాలని,2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింపజేయాలని, పదవీ విరమణ చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించాలనే తదితర డిమాండ్లతో ఎస్టీయూ చేపట్టిన దశల వారి పోరాట కార్యక్రమాలైన 30వ తేదీ తాసిల్దార్లకు వినతి పత్రం సమర్పించే కార్యక్రమం,ఫిబ్రవరి 10వ తేదీన కలెక్టరేట్ ల దగ్గర ధర్నా,ఫిబ్రవరి 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే మరో మెరుపు ఉద్యమానికి సిద్ధం కాక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి.రమణారెడ్డి, రాష్ట్రకౌన్సిలర్లు వాకా చంద్రశేఖర్, ఓ.చంద్రహాసరెడ్డి,పుల్లయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, వెంకటరెడ్డి,గురయ్య, బాలరాజు, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, రాజగోపాల్ రెడ్డి, ఆఫీస్ ఇంచార్జి కె. శ్రీనివాసులు, మండలశాఖల ప్రధాన బాధ్యులు ప్రదీప్, శ్రీనివాసులు,నాగసుబ్బారెడ్డి, అబ్దుల్ ఉసేన్,గురు ప్రసాద్,పీర్ భాష, శ్రీనివాసులు, బాలచెన్నయ్య, సీనియర్ నాయకులు బి. సుబ్బారెడ్డి, జనార్ధన్ శెట్టి, రవీంద్రబాబు, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, మూల రామకృష్ణారెడ్డి, ప్రసాద్, భాష, ఓబులేసు, జి.రమణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, మండలశాఖల కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ అరెస్ట్ అనేది డబ్బు దోపిడీకి ఒక స్కామ్

అర్బన్ సీఐ సీతారామిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



డిజిటల్ అరెస్టులు అనేది డబ్బు దోపిడీకి ఒక స్కాం అని అర్బన్ సీఐ సీతారాం రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరు భయపడవద్దని డిజిటల్ అరెస్టులు అనేటి ఏవి లేవన్నారు. మీ వ్యక్తిగత ఆర్థిక సమాచారమేది ఇతరులకు షేర్ చేయవద్దన్నారు. అపరిచిత లింక్స్ని మీ సెల్ ఫోన్ లో ఎవరు క్లిక్ చేయవద్దు అన్నారు. అన్నోన్ నెంబర్స్ పై క్లిక్ చేస్తే మీ ఖాతాలోని డబ్బులు దొంగలించబడతాయన్నారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## ఫిబ్రవరి 1 నుండి శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు ప్రారంభం

అందరూ ఆహ్వానితులే : గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో ఫిబ్రవరి 1 నుండి శ్రీరంగనాధుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం గానున్నాయని కావున ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని శ్రీరంగనాధుని అనుగ్రహాన్ని అందుకోవాలని గ్రూప్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, దేవాదాయ శాఖ ఈవో రమణ ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాలలో శ్రీ రంగనాధుడు వివిధ విశేష పూజల అనంతరం వివిధ వాహనాలలో గ్రామోత్సవం నిర్వహించబడునని అదేవిధంగా శ్రీ రంగనాథుని కాంప్లెక్స్ నందు ప్రతిరోజువివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని కావున ప్రజలు పై కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్య యొక్క విలువను గుర్తించండి, అది మీ ఉజ్వల భవిష్యత్తుకు పునాది:రవీంద్రారెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :


కాశినాయన మండలం నరసాపురం మోడల్ స్కూల్లో మంగళవారం ఫేర్వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అధైర్య పడకుండా ధైర్యంగా ఒక దృఢ సంకల్పంతో పరీక్షలు రాసి కన్న తల్లిదండ్రులకు పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను అభివృద్ధి చేసేందుకే రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకొని విద్యావ్యవస్థలో నూతన వరవడులు సృష్టిస్తూ విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి మన తల్లిదండ్రులు ఏ విధంగా కష్టపడుతున్నారనే అంశాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నప్పుడే విజయం సాధించిన వాళ్ళమవుతామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థికి మంచి గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలను సాధించే అవకాశాలు ఉంటాయన్నారు. జిల్లా, రాష్ట్ర,దేశ ఉన్నతాధికారులుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఎందరో ఉన్నారన్నారు. ఇటీవల కడప జిల్లాకు చెందిన యువ మహిళ అయినా శ్రీ చరణి ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రంలోనే కాకుండా దేశ క్రికెట్ జట్టులో పాల్గొని మన జిల్లాకు,రాష్ట్రానికి ఎంతో పేరు తీసుకొచ్చిందన్నారు. ఆమెకు క్రీడల్లో ఉన్న దృఢ సంకల్పమే మన దేశం తరఫున క్రికెట్ ఆడి విజయం సాధించడంతో ఈరోజు ఒక ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టింది అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఇటీవల మోడల్ స్కూల్ ను సందర్శించి మౌలిక వసతులు లేవని గుర్తించి వెంటనే వాటి పరిష్కారం చూపమన్నారు. అతి త్వరలో విద్యార్థులకు సీసీ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ షఫీ, ప్రిన్సిపాల్ సౌజన్య, స్థానిక టిడిపి నాయకులు పోలిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శంకర్,విద్య కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్ లో పాల్గొన్న చంద్రబాబు నాయుడు

నాయకులతో కలిసి చివరి వరసలో కూర్చుని వర్క్ షాప్ ట్రైనింగ్ సెషన్ పాల్గొన్న సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-

పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్ లో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. 25 పార్లమెంట్ కమిటీల నుంచి 1050 మంది కమిటీ సభ్యులు వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన వర్క్ షాప్ లో సీఎం చంద్రబాబుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు. నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ ఐడియాలజీ, క్యాడర్ మేనేజ్మెంట్, కార్యకర్తలకు ప్రాధాన్యం వంటి అంశాలపై వర్క్ షాప్ జరిగింది. కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్రణాళికలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై జరిగిన వర్క్ షాప్ లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఒక్కో పార్లమెంట్ కమిటీలో 42 మంది సభ్యులు చొప్పున మొత్తం 25 పార్లమెంట్లకు కలిపి 1050 మంది వర్క్ షాప్ లో పాల్గొన్నారు. పార్టీ వర్క్ షాప్ లో పాల్గొన్న ముఖ్యమంత్రి పార్టీ విధానాలు, ఆలోచనలు, సిద్ధాంతాలపై నాయకులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ ఆలోచనలు వివరించారు. కార్యకర్తే అధినేత అనే పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి అంతా పని చేయాలని సిఎం చంద్రబాబు నాయకుల సూచించారు. వర్క్ షాప్ కు హాజరైన చంద్రబాబు సాధారణ కార్యకర్తలా సమావేశ మందిరంలో చివర్లో కూర్చుని వర్క్ షాప్ లో భాగస్వాములు అయ్యారు.



## రాజకీయాల కోసం వెంకటేశ్వర స్వామిని వాడుకున్నది ఎవరు!

మాజీ ప్రభుత్వ సలహాదా రు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి సూటి ప్రశ్న!

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో మాట్లాడుతూ ఎవరైనా వెంకటేశ్వర స్వామికి అపచారం తలపెట్టి తే . వచ్చే జన్మలో కాదు. ఈ జన్మలోనే పనిష్మెంట్ ఇస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డులో. పంది కొవ్వు. జంతువుల కొవ్వు. చాప నూనె. అపవిత్రంగా వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో. గత ప్రభుత్వాల్లో వాడారు అని. ఇలాంటి దుర్మార్గులను. ఏమి చేయాలో ఒకసారి బాద. ఆవేదన .కలుగుతుందని. కక్కుర్తి కూడా హద్దులు ఉంటాయని. రాజకీయం కోసం వెంకటేశ్వర స్వామిని వాడుకోవడం భావ్యం కాదని. హిందువుల అందరూ. ఒకసారి అయినా వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలని వస్తారు అని. అటువంటి వారి మనోభావాలను. దెబ్బతీశారని. చంద్రబాబు గారు విమర్శించడం జరిగింది. ఇప్పుడు సుప్రీంకోర్టు సిబిఐ . చార్ సీట్ లో. జంతువుల కొవ్వు కానీ. చేపల నూనె. కానీ కలవలేదని రిపోర్టు సుప్రీంకోర్టుకు. ఇవ్వడం. దీనికి. సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై సీరియస్ కావడం జరిగింది. టీ.టీ.డీ తరపున సిద్ధార్థ లుద్ర ను. జడ్జిగారు నెయ్యిలో కల్తీ జరిగిందా అని అది ఏ ఆధారంగా చెప్పారు అని అడుగుగా. కల్తీ జరగలేదని చెప్పారు. లడ్డులో కల్తీ జరిగినట్లు ఏ ల్యాబ్ రిపోర్ట్ ఇచ్చింది అని. అడగ్గా దానికి సమాధానం లేదు. ముఖ్యమంత్రిగా రాజ్యాంగబద్ధంగా ఉండి బాధ్యతాయుతంగా మాట్లాడ కుండా ఇలా విమర్శించడం సరికాదని సుప్రీం కోర్టు. కూటమి ప్రభుత్వాన్ని. నిలదీసింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. నేను సనాతన హిందువుని. జంతువుల కొవ్వు కలిపిన ప్రసాదాలను వెంకటేశ్వర స్వామికి నైవేద్యంగా పెడతార అని. అదే ప్రసాదాలు అయోధ్య రామునికి ఒక లక్ష లడ్లు పంపిస్తారా. ఇలాంటి స్థాయిలో రిపోర్టు వచ్చినప్పుడు ఏం చేయాలి. అదే ముస్లిం మతంలోనూ. క్రిస్టియన్ మతంలోనూ. ఈ విధంగా జరిగి ఉంటే . ఏమి జరిగేదో. ఊహించు కోండి. హిందువులకు పౌరుషం లేదా. ధైర్యం లేదా. అని రెచ్చగొట్టే విధంగా. మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా మాట్లాడడం . మరి హిందూధర్మాన్ని కాపాడాలి . అందరి బాధ్యత అని వెంకటే శ్వర స్వామి మాల వేసుకుని తిరుమల లో ప్రక్షాళన పూజ నిర్వహించడం జరిగింది. వాస్తవాలను తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు ఆవేశంతో మాట్లాడడం. ఇప్పుడు సుప్రీంకోర్టు కు. ప్రజలకు ఏమని సమాధానం చెబుతారో చెప్పండి . బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మీరు ఏమని ప్రజలకుసమాధానం ఇప్పుడు చెప్తారు. ఈ ప్రభుత్వంలో ఈ.వో. ఐఏఎస్ అధికారి కూడా లడ్డులో కల్తీ నెయ్యి కలవలేదని వెనక్కి పంపామని చెప్పడం జరిగింది. ఇప్పుడు నీచ రాజకీయాల కోసం ఎవరు అబద్ధపు ప్రచారం చేశారు. ఇప్పుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి. ఎవరికి బుద్ధి చెబుతారో త్వరలోనే తెలుస్తుంది. ఇప్పుడు ప్రజలందరూ సోషల్ మీడియా ద్వారా వాస్తవ విషయాలను తెలుసుకోవడం జరిగిందని . అప్పుడు మాట్లాడిన ఎల్లో మీడియా పత్రికలు. నాయకులు. ఇప్పుడు ఎవరు నోరు మెదపడం లేదు . అని నాగార్జున రెడ్డి అన్నారు.

## సింహ వాహనంపై దేవదేవుడు

ప్రజాభూమి పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా మంగళవారం సింహవాహనం , సాయంకాలం ముత్యపు పందిరి వాహనంపై కళ్యాణ వెంకటరమణ ని బ్రహ్మోత్సవం కొనసా గింది. శ్రీ పద్మావతి సమేత వెంకటరమణ స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు , ఉభయదారుల ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్రనామార్చన, నివేదన, హారతి అనంతరం పులివెందుల పురవీధులలో ఉదయం సింహ వాహనం , సాయంకాలం ముత్యపు పందిరి వాహనంపై స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. గోవింద నామస్మరణతో ప్రజలు తమ మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ వార్షిక బ్రహ్మోత్సవాల లో స్వామివారికి విశేష పూజలు అనంతరం వివిధ వాహనాలలో పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

## ఉత్తమ అధికారి అవార్డు పొందిన డి.ఈ ఈ.రామకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలో (ఏపీ ఈపి డి సి ఎల్) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ రామకృష్ణకు ఉత్తమ అధికారిగా అవార్డు లభించింది. రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను డి ఈ రామకృష్ణకు అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

## 4 గ్రామాలకు చెత్త సేకరణ వాహనాలు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

స్వచ్ఛ మిషన్ ద్వారా తాళ్లపూడి మండలానికి చెత్త సేకరించే వాహనాలు (బళ్లు)వచ్చాయి. తాళ్లపూడి మండలం లో, తాడిపూడి, గజ్జరం, తిరుగుడు మెట్ట, బల్లిపాడు నాలుగు గ్రామాలకు ఈ వాహనాలు (బళ్ళు) తో పాటు చెత్త సేకరించడానికి గాను ఒక్కక్క బండికి నాలుగు ప్లాస్టిక్ బకెట్స్ చొప్పున కూడా ఇవ్వనున్నారు. స్వచ్ఛఆంధ్ర, స్వర్ణాంధ్ర పేరుతో ప్రతి శనివారం పంచాయతీ పరిధిలో కార్యక్రమాలు జరగటం తెలిసిందే.

## జంతు పువ్వుతో కలిపి వంట నూనె తయారిపై పోలీస్ దాడి..

- 15 నకిలీ ఆయిల్ డబ్బాలను నాలుగు రూపాయలు డబ్బాలను ఇతర పరికరాలను స్వాధీనం..ఒక వ్యక్తి అరెస్ట్
- పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శివారున అక్రమంగా తయారీ చేస్తున్న కల్తీ వంట నూనె తయారీ కేంద్రంపై ప్రత్తిపాడు పోలీసులు దాడులు నిర్వహించారు. ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మి కాంతం ఆధ్వర్యంలో నకిలీ ఆయిల్ తయారీ పాల్పడుతున్న నిందితుని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి 15 నకిలీ ఆయిల్ డబ్బాలను,తయారీ ఉపయోగిస్తున్న 4 క్రూడ్ ఆయిల్ డబ్బాలు,తయారీకి ఉపయోగిస్తున్న పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న మీడియా సమావేశంలో డిఎస్పి శ్రీహరి రాజు మాట్లాడుతూ అక్రమ ధనార్జన ధ్యేయంగా ఎఫ్.కె పాలెం గ్రామానికి చెందిన బండారు ఫణి ప్రసాద్, ధర్మవరం శివారున జంతువుల కొవ్వు తో క్రూడ్ ఆయిల్ కలిపి మరగబెట్టి కల్తీ వంట నూనె తయారు చేసి,ఇచ్చాపురంకి చెందిన వెంకటేశ్వర ట్రేడర్స్,యజమాని సంతోషి శ్రీనివాస్ దాస్ ,రాజమండ్రికి చెందిన యం డి ఇర్ఫాన్ లతో ఒప్పందం కుదుర్చుకొని గత నాలుగు నెలలుగా ఆప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు.

నిందితుడితో పాటు మరో 8మంది ఈ అక్రమ దందాలో కొనసాగుతున్నారని వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.నిందితుడిని రిమాండ్ కు తరలిస్తామని అన్నారు.ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్య అప్పారావు సూచనలతో అక్రమ కల్తీ వ్యాపార దందాను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై లక్ష్మీకాంతం సిబ్బంది ని డిఎస్పి శ్రీహరి రాజు అభినందించారు. ప్రజలు నకిలీ పదార్థాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.అక్రమ వ్యాపారాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు..

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎఇ వెంకటరమణ

**పలువురు ప్రశంసలు అభినందనలు.**

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ద్రాక్షారామం ఎలక్ట్రానిక్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న మేడిశెట్టి వెంకటరమణ కు జిల్లా ఉత్తమ ఎఇ గా 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 2026 సంవత్సరంలో జిల్లా స్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా ఎస్పీ , ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని



అందజేశారు. వెంకటరమణ ప్రస్తుతం రామచంద్రపురం మండలం ద్రాక్షారామం ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ లో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్నారు . వెంకటరమణ విధినిర్వహణలో ఆయన చేసిన సేవలకు ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు .ఈ సందర్భంగా రామచంద్రపురం మండల ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు ,సహసర ఉద్యోగులు అవార్డు గ్రహీత వెంకట రమణ ని అభినందించారు. అలాగే తన సేవలను ప్రోత్సాహించిన అందరికీ ఈసందర్భంగా వెంకటరమణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పల్లిపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాజులూరు మండలం పల్లెపాలెం గ్రామంలో రూ.84 లక్షల వ్యయంతో రెండు కీలక రోడ్డు పనులతోపాటు రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మంగళవారం శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామీణ ప్రజల అవసరాలే కేంద్రంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం స్పష్టం చేశారు. రోడ్లు, వైద్యం వంటి మౌలిక వసతులు బలోపేతం అయితేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి



పథంలో నడిపించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు.అదే క్రమంలో కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా సమస్యలు తీరడమే కాకుండా, రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలను ఇప్పుడు అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని వాసంశెట్టి సత్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జె. రాంబాబు, మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి. జె ఈ భవాని శంకర్, పల్లిపాలెం సర్పంచ్ వడ్డపాటి భాస్కరరావు, దుగ్గుదూరు సర్పంచ్ పోతు వెంకటలక్ష్మి జ్యోతి కుమార్ , పిఎసిఎస్ అధ్యక్షులు కళ నరసింహామూర్తి ,కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటీష్ వాళ్లు దేశాన్ని దోచుకుంటే.. జగన్ రెడ్డి రీ-సర్వేతో రాష్ట్రాన్ని దోచుకున్నాడు

**మాజీ మంత్రి సోమిరెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి-మంగళగిరి

వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక అత్యంత దుర్మార్గమైన చట్టమని, దీని ద్వారా సామాన్య ప్రజల ఆస్తి హక్కులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బలిపీఠం ఎక్కించిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసిందని, దీనిపై మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కేంద్రానికి లేఖ రాయడం సిగ్గుచేటని విమర్శించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీతి ఆయోగ్ మహారాష్ట్ర మోడల్ను అధ్యయనం చేయమని చెబితే, వైసీపీ ప్రభుత్వం దానికి పూర్తిగా విరుద్ధంగా ప్రజల హక్కులను హరించే సెక్షన్లను చేర్చింది. కేంద్రం 'ప్రభుత్వ అధికారులను' నియమించమంటే వైసీపీ మాత్రం 'ఏ వ్యక్తినైనా' నియమించవచ్చు అనే పదాన్ని చేర్చి తమ పార్టీకి అనుకూలంగా ఉండే రిటైర్డ్ అధికారులను కీలక పోస్టుల్లో కూర్చోబెట్టింది. భూ వివాదాల పరిష్కారానికి దశాబ్దాలుగా ఉన్న సివిల్ కోర్టుల అధికారాన్ని ఈ చట్టం తొలగించింది. ఒక సామాన్య రైతు తన భూమి కోసం జిల్లా కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేసి, నేరుగా హైకోర్టుకు వెళ్లాలని నిబంధన పెట్టడం పేద రైతులకు ఉరితాడు వేయడమనని విమర్శించారు. సర్వాధికారాలను ప్రభుత్వం నియమించే టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (౮=ా) చేతుల్లో పెట్టారు. రిటైర్డ్ ఆర్డీవోలను ఈ పోస్టుల్లో నియమించి, వారి సంతృప్తి మేరకు యజమాన్యాన్ని నిర్ణయించేలా చట్టం చేశారు. మీ భూమిపై ఎవడైనా దొంగ ఫిర్యాదు చేస్తే 15 రోజుల్లోగా మీరు టీఆర్వో దగ్గర నిరూపించుకోకపోతే ఆ ఆస్తి మీది కాకుండా పోతుంది. భూ యజమానుల వద్ద ఉండే ఒరిజినల్ డాక్యుమెంట్లకు విలువ లేకుండా చేసి, కేవలం ఆన్?లైన్ రికార్డులే ప్రామాణికమని చెప్పడం వెనుక భూములను కబళించే భారీ కుట్ర ఉంది. జగన్ ప్రభుత్వ హయాంలో రీ-సర్వే పేరుతో లక్షలాది ఎకరాలను 22ఏ (వివాదాస్పద భూములు) జాబితాలో చేర్చారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుచరులు మర్రిపల్లి, పర్లపల్లి వంటి గ్రామాల్లో వేల ఎకరాలను వివాదాల్లోకి నెట్టారు. ఫలితంగా నలుగురు తహసీల్దార్లు సస్పెండ్ అయ్యారు. ప్రజల సొమ్ము రూ. 700 కోట్లు కేవలం సర్వే రాళ్లపై, పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మలు వేసుకోవడానికే తగలేశారు. పొదలకూరు మండలంలోని మర్రిపల్లి గ్రామంలో 2023లో జరిగిన రీ-సర్వేలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఇక్కడ దాదాపు 566 ఎకరాల భూమిని వివాదాల్లోకి నెట్టారని పేర్కొన్నారు. ఈ గ్రామంలోని ఎఫ్.ఎల్.ఎమ్ నంబర్ల మార్పు వల్ల వందలాది మంది రైతులకు తమ సొంత భూములపై హక్కులు లేకుండా చేశారని అన్నారు. పొదలకూరు మండలం అప్పటి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంత మండలం అని, ఆయన కనుసన్నల్లోనే ఈ భూ దోపిడీ జరిగిందని మండిపడ్డారు. పర్లపల్లి గ్రామంలో 445 మంది రైతులకు సంబంధించిన 254 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా '22ఏ' (నిషేధిత జాబితా)లో పెట్టారు. ఒకే కుటుంబానికి చెందిన 57 ఎకరాల భూమిపై తప్పుడు రికార్డులు సృష్టించారని, ఒక్కొక్క రైతుకు ఉన్న 3.25 సెంట్లు, 25 సెంట్ల వంటి చిన్న చిన్న కమతాలను కూడా వదలకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. భూములను వివాదాల్లో పెట్టడం వల్ల రైతులు అత్యవసర సమయాల్లో బ్యాంకుల్లో తనఖా పెట్టుకుని అప్పులు పొందే అవకాశం కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పొదలకూరు మండలంలో జరిగిన ఈ అన్యాయాలపై కూటమి ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందని సోమిరెడ్డి తెలిపారు. జాయింట్ కలెక్టర్ ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి, మహందపురం, వెలిగంటిపాడు వంటి గ్రామాల్లోని భూ సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని చెప్పారు. రైతులకు వారి భూములపై తిరిగి పూర్తి హక్కులు కల్పించే ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు. నీతి ఆయోగ్ సూచించిన ముసాయిదాను కాదని, వైసీపీ నేతల ప్రయోజనాల కోసం చట్టాన్ని మార్చివేసినా, ఇప్పుడు మళ్లీ నీతి ఆయోగ్ పేరు చెప్పి సమర్థించుకోవడం సరికాదని మండిపడ్డారు. ధర్మాన ప్రసాదరావు రైతు కుటుంబం నుంచి వచ్చి, గతంలో రాజశేఖర్ రెడ్డి దగ్గర రెవెన్యూ మంత్రిగా పని చేసిన అనుభవం ఉన్న వ్యక్తి అయి ఉండి.. ప్రజల ఆస్తి హక్కులను హరించే ఇలాంటి దుర్మార్గమైన చట్టాన్ని ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. ఒక సీనియర్ నేతగా ధర్మాన తెచ్చిన ఈ చట్టం బ్రిటిష్ వారి కాలం నాటి నిబంధనల కంటే దారుణంగా ఉందని, సామాన్య రైతులు తమ భూముల కోసం హైకోర్టు చుట్టూ తిరిగేలా చేయడం ధర్మమేనా అని నిలదీశారు. ధర్మాన రాసిన లేఖపై కేంద్రం లోతుగా విచారణ జరిపితే వైసీపీ హయాంలో జరిగిన భూ అక్రమాలు, చేసిన పాపాలకు వారు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజల భూములు, ఆస్తుల హక్కులను కాలరాసేలా అత్యంత దుర్మార్గమైన చట్టాన్ని తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని మండిపడ్డారు. ఈ చట్టం వల్ల రాష్ట్ర ప్రజలు తమ సొంత ఆస్తుల రక్షణ కోసం అల్లాడిపోయారు. పాసుబుక్కులపై తన ఫోటోలు, సర్వే రాళ్లపై తన బొమ్మలు వేయించుకోవడాన్ని తప్పుబట్టారు. "మా తాతలు ఇచ్చిన ఆస్తులపై నీ ఫోటో ఏంటి? ఇది ఒక నియంత చేసే పని" అని ఎద్దేవా చేశారు. బ్రిటిష్ దొరల కంటే జగన్ పాలనే దారుణంగా ఉందన్నారు. అబద్ధాలతో పుట్టి, అబద్ధాలతో బతికే రాజకీయాలు జగన్‌వి అని ధ్వజమెత్తారు. రీ-సర్వేను తామే కనిపెట్టామని, మిగిలిన రాష్ట్రాలు తమను అనుసరిస్తున్నాయని జగన్ చెప్పడం



పచ్చి అబద్ధమని, వాస్తవానికి 2017లోనే టీడీపీ హయాంలో దీనికి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. రీ-సర్వే పేరుతో 700 కోట్లు ప్రజాధనాన్ని కేవలం ప్రచారం కోసం (బొమ్మల కోసం) తగలేశారని విమర్శించారు. ఈ సర్వే ద్వారా దేవాలయ భూములు, ప్రభుత్వ భూములు, సామాన్యుల భూములను తమ అనుచరుల ద్వారా కబ్జా చేయడానికే జగన్ ఈ చట్టాన్ని ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సివిల్ కోర్టులను కాదని, రిటైర్డ్ అధికారుల చేతిలో ప్రజల ఆస్తుల నిర్ణయాధికారాన్ని పెట్టడం జగన్ చేసిన పెద్ద పాపమని అన్నారు. జగన్ హయాంలో పనిచేసిన అధికారులు ఆయన చెప్పిన తప్పుడు పనులు చేసి ఇప్పుడు సస్పెండ్ అవుతున్నారని పేర్కొన్నారు. భూ రికార్డుల ఒరిజినల్ పత్రాలు యజమానులకు ఇవ్వకుండా, వాటిని ఏదో ప్రైవేట్ కంపెనీ ద్వారా అమెరికా సర్వర్లలో దాచాలనే ఆలోచన వెనుక ఉన్న అంతరార్థం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి భూ అక్రమాలు, దుర్మార్గమైన చట్టాల వల్లే ప్రజలు జగన్ పార్టీని 11 సీట్లకే పరిమితం చేశారని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని సోమిరెడ్డి హితవు పలికారు. ధర్మాన ప్రసాదరావు గారూ మీరు తెచ్చిన చట్టం ఎంత దారుణంగా ఉందో మా నియోజకవర్గంలోకి వచ్చి చూడండి. కేవలం ఒకే ఒక్క మండలంలో, మూడు గ్రామాల్లో కలిపి 1,073 ఎకరాలను వివాదాల్లోకి నెట్టారు. ఇది కాకుండా మహందపురం వంటి గ్రామాల్లో జరిగిన అన్యాయాలు వేరే ఉన్నాయి. ఇంత ఘోరమైన అక్రమాలు చేసి కూడా, ఇంకా ఈ చట్టాన్ని మీరు సమర్థించుకోవడం చూస్తుంటే జనం నవ్వుకుంటున్నారు. ఇది మీరు నవ్వులపాలు కావడం తప్ప మరోటి కాదన్నారు.

## డాక్టర్ మాధురిని సత్కరించిన జిల్లా కలెక్టర్ నాగరాణి



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు ఏరియా హాస్పిటల్ చీఫ్ సూపర్డెంట్ డాక్టర్ ఎర్ర మాధురి ని జిల్లా కలెక్టర్ సిహెచ్ నాగరాణి సత్కరించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఎట్ హోం కార్యక్రమంలో ఈ సత్కారం డాక్టర్ మాధురి అందుకున్నారు. జ్ఞాపికను రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అంజిబాబు, జిల్లా టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జిత్తుగ నాగరాజు, జిల్లా అదికారి పి సూర్యనారాయణ చేతుల మీదుగా అందజేసి అభినందించారు.

## విద్యుత్ చార్జీలపై.. ప్రజాభిప్రాయ సేకరణ



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

2026- 27 విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి ఏపీఈఆర్సి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామచంద్రపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు పేర్కొన్నారు . ఈమేరకు మంగళవారం ఈవిషయాన్ని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈనెల 20 వ తేది నుండి ప్రారంభించిన కార్యక్రమంలో బాగంగా ఏపీఈఆర్సి చైర్మన్ పివిఆర్ రెడ్డి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కే త్రినాథ్ రెడ్డి, ఎలక్ట్రిక్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే .రత్నాలరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు




ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలో తరచూ కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను పార్టీ కార్యకర్తలను కూటమి నాయకులను ఇబ్బందికి గురి చేస్తున్న వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది వివరాల్లోకి వెళితే ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామానికి చెందిన కొక్కెరపాటి రవీంద్ర తరచూ సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వంపై బురద చల్లి ప్రయత్నం చేస్తు నిరాధారణమైన ఆరోపణలు చేస్తూ కూటమి ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులపై అనేక విమర్శలు చేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నాడు ప్రస్తుతం మా కూటమి ప్రభుత్వం అభివృద్ధితో ముందుకు వెళుతున్న మా కూటమి ప్రభుత్వం చూసి ఓర్వలేక ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నాడని అతనిపై కూటమి ప్రభుత్వం బూతు ఇంచార్జీలు అందరూ కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## ఉపాధి హామీ పేరును మార్చి శ్రామికులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

**-ఫేస్ పద్ధతిని తొలగించాలి అంటున్న సిపిఎం..**




ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

కేంద్రంలో తరచు చట్టాలు ను సవరణ చేస్తూ పేదల పొట్ట కొడుతున్న ప్రభుత్వాలు జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం రాంజీ ఉపాధి హామీ పథకం రద్దు చేయాలి. రెండు పూటల ఫేస్ హాజరు విధానాన్ని తీసివేయాలి.సాగు చేస్తున్న ప్రతి గిరిజన పేద రైతు భూమిని ఉపాధి హామీ పథకం కింద బాగు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అభిచర్ల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య తో కలిసి పర్యటిం చారు.

## యాక్సిడెంట్‌లో మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్ వితరణ.

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం



మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ఉదయ భాస్కర్ కాలనీకి చెందిన మచ్చ నాగేష్ ( 25 ) మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్రం భద్రాచలం నుండి తన స్వగ్రామమైన కూనవరం ద్విచక్ర వాహనంపై వస్తున్న సమయంలో ఎటపాక మండలం బుట్టాయి గూడెం వద్ద ద్విచక్ర వాహనం ఆటోని ఢీకొనడంతో మచ్చ నగేష్ అక్కడి అక్కడే మృతి చెందడంతో అది తెలుసుకున్న మండల గ్రామ శాఖ అధ్యక్షుడు హెచ్చు రవి రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ సమాచారం అందించడంతో ఆమె వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అత్యవసరంగా 10,000 ( పది వేల రూపాయలు ) అందించడం జరిగింది.

# రాజధాని ముసుగులో అంతులేని దోపిడి

- దేశంలో ఎక్కడా లేని విధంగా నిర్మాణ వ్యయం
- రాష్ట్ర సమగ్రాభివృద్ధి వైయస్సార్‌సీపీ లక్ష్యం
- మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలి
- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి–తాడేపల్లి

రాజధాని అమరావతి నిర్మాణం పేరుతో అంచనాలు దారుణంగా పెంచేసి తెచ్చిన అప్పులన్నీ కమీషన్ల పేరుతో దోచుకోవడం తప్ప, సీఎం చంద్రబాబు చేస్తున్నదేమీ లేదని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో నిత్యం జరుగుతున్నది కంపచెట్లు తొలగించడం, గుంటల్లో నీరు తోడే పనులు మాత్రమేనని ఆయన తెలిపారు. మొదటిదశ భూసమీకరణలో భూములిచ్చిన రైతులకు ప్లాట్లు ఇవ్వకుండా, రెండో దశ భూసమీకరణకు పూనుకోవడం దారుణమని తేల్చి చెప్పారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధే తమ పార్టీ లక్ష్యమని, మూడు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతమని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వెల్లడించారు. జగన్‌గారి నామ జపం చేయకుండా కూటమి నాయకులకు రోజు గడవడం లేదని, అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కన పెట్టి, కేవలం కట్టుకథలతో డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడ్డారని ధ్వజమెత్తారు. ఇంకా, నాడు జగన్‌గారు చేసిన మంచి పనులను తనవిగా చెప్పుకుంటున్న సీఎం చంద్రబాబు, నిర్లజ్జగా క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని పా ర్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లా డిన కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆక్షేపించారు.

ప్రెస్‌మీట్‌లో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఏం మాట్లాడారంటే" భూములిచ్చిన రైతులకు న్యాయం చేయని చంద్రబాబు ప్రభుత్వం.. ఎప్పుడో దశాబ్దం క్రితం కట్టిన రెండు బిల్డింగులు చూపించి రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతోందంటూ ఎల్లో మీడియా ద్వారా కట్టుకథలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. పాత పనులకు అంచనాలు పెంచేసి మళ్లీ టెండర్లు పిలిచి దోపిడీ చేస్తున్నారు. రాజధానికి మొదటి విడతలో భూములిచ్చిన రైతులకు ఇంతవరకు ప్లాట్లు ఇచ్చిన పాపాన పోలేదు. సీఆర్డీఏ కార్యాలయానికి వెళ్లినా అధికారులు వారిని పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో మళ్లీ రెండో దశ భూసమీకరణ పేరుతో మరింత భూదోపిడీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో నిత్యం కంపచెట్లు తొలగించడం, నీళ్ల తోడే పనులు మాత్రమే జరుగుతున్నాయి. ఆ పనులకు దండిగా బిల్లులు చెల్లిస్తున్నారు. అంతకు మించి జరుగుతున్నదంతా అబద్ధం. భవిష్యత్తులోనూ అమరావతి అభివృద్ధి జరగదని తెలుసు కాబట్టే సాఫ్ట్‌వేర్ కంపెనీలకు అమరావతి కాకుండా, విశాఖ పేరు చెబుతున్నారు. విశాఖలో ఎంతో ఖరీదైన భూమిని ఎకరా కేవలం 99 పైసలకు ఇచ్చినట్లు అమరావతిలో ఎందుకు ఇవ్వడం లేదు అమరావతి పేరుతో జరుగుతున్న దోపిడీని, రైతులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తే వైయస్సార్‌సీపీ రాజధానికి వ్యతిరేకం అని ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలి. అలా రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే మా పార్టీ లక్ష్యం.

**అప్పులు చేసి తెచ్చిన నిధులన్నీ ఏమయ్యాయి:**

కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి 20 నెలల్లో ఏ ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం, కార్యక్రమం అమలు చేయకుండానే ఏకంగా రూ.3 లక్షల కోట్లకు పైగా అప్పు చేశారు. చివరకు ఎన్నికల్లో ఆర్భాటంగా ప్రచారం చేసిన సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ పథకాలు కూడా గాలికొదిలేశారు. ఎక్కడా, ఏ అభివృద్ధి కనిపించడం లేదు. కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేదు. మరి తెచ్చిన అప్పులన్నీ ఏమయ్యాయి ఆ నిధులన్నీ ఎక్కడికి పోయాయి.

**అందుకే డైవర్షన్ పాలిటిక్స్:**

ఏటా 4 లక్షల ఉద్యోగాల చొప్పున, 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు అన్నారు. మరి ఈ రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చూపించాలి. పాలనలో చంద్రబాబు పూర్తిగా వైఫల్యం చెందాడు. ప్రజలకు ఏ మేలు చేయక, చెప్పుకోవడానికి చేసిందేమీ లేక, కేవలం అబద్ధాలు సృష్టించి, ఎప్పటికప్పుడు ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. చంద్రబాబుకు దానిపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదు. వైయస్సార్‌సీపీ నాయకులపై కేసులు పెట్టడంలో చంద్రబాబు ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోంది. నిత్యం జగన్ గారి నామ స్మరణ చేయడం, ఆయనపై బురద చల్లడం, దుష్ప్రచారం చేయడం ఒక తంతుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. అంతే కాకుండా, నాడు జగన్‌గారు చేసిన అభివృద్ధి పనులన్నింటినీ నిర్లజ్జగా తన ఖాతాలో వేసుకుంటూ, క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు.

**మంచి చేసినా ప్రచారం చేసుకోలేదు:**

వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పుకోలేకపోయాం. చంద్రబాబులా ప్రజలకు అబద్ధాలు చెప్పలేదు. రెండేళ్లు కరోనా కష్టకాలంలో కూడా అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఆపలేదు. 17 మెడికల్ కాలేజీలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 6800 గ్రామాల్లో సమగ్ర భూసర్వే పూర్తి చేశాం. ఇంకా మా హయాంలో బెల్ట్ షాపులు మొత్తం రద్దు చేసి, మద్యం షాప్‌లు, మద్యం విక్రయ వేళలు తగ్గిస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు, పర్మిట్ రూముల ద్వారా మద్యం ఏరులై పారిస్తున్నారు. చివరకు రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పవిత్రమైన తిరుమల లడ్డూను కూడా వివాదంలోకి లాగారు. రాష్ట్రంలో మార్పు మొదలైందని, చంద్రబాబు మోసాలను ఒక్కొక్కటిగా ప్రజలు గుర్తిస్తున్నారని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చెప్పారు.

## ఘనంగా ఏ ఎమ్ సి చైర్మన్ బచ్చు శేఖర్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సమాజసేవకుడు బచ్చు శేఖర్ జన్మదిన వేడుకలు కాకినాడలో అత్యంత ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించబడ్డాయి. అభిమానుల అభినందనలు, బంధు మిత్రుల ఆశీర్వాదాలు, రాజకీయ నాయకుల ఆత్మీయ పలకరింపుల మధ్య కోలాహల వాతావరణంలో ఈ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమానికి స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండ బాబు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి బాసట గా నిలుస్తూ అధికారం లేని రోజుల్లో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు గా పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి ఎనలేని సేవలు అందించిన శేఖర్ అంకితభావ సేవలకు పార్టీ అధికారం లోకి రాగానే మార్కెట్ కమిటీ చైర్మన్ హోదాతో గౌరవించడం జరిగిందని తెలిపారు. సామాన్య కుటుంబాల సంక్షేమం, రైతుల అభివృద్ధి, మార్కెట్ వ్యవస్థ పటిష్టతే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా బచ్చు శేఖర్?కు ప్రత్యేక గుర్తింపు ఉంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రైతులకు న్యాయమైన ధరలు, సౌకర్యాల కల్పన, మార్కెట్ మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఎమ్మెల్యే కొండ బాబు ఈ సందర్భంగా కొనియాడారు. అలాగే ఆర్య వైశ్య సమాజ సంక్షేమం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని, విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక సేవ రంగాల్లో బచ్చు శేఖర్ నిరంతర శ్రమ జీవిగా నిలుస్తున్నారని నాయకులు ప్రశంసించారు. రాజకీయ జీవితంలో ఉన్నప్పటికీ సేవాభావాన్ని మరవకుండా ప్రజల మధ్య ఉండడం ఆయన ప్రత్యేకతగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ బచ్చు శేఖర్‌కు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో సేవ చేసే అవకాశం రావాలని ఆకాంక్షించారు. అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినాన్ని వ్యక్తిగత సంబరంగా కాకుండా సేవా కార్యక్రమాలకు అంకితం చేయాలనే భావనతో ముందుకు సాగుతున్న బచ్చు శేఖర్, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఈ వేడుకలు మరోసారి చాటిచెప్పాయి. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తనయుడు మోహన్ వర్మ, టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, భానులింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మళ్ళ చిన్నా, జిజి హెచ్ హెచ్ డి ఎస్ మెంబర్ అమన్ జైన్, ఏ పి స్టేట్ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గదుల సాయిబాబా, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఎనిమి రెడ్డి మాల కొండయ్య, దంగేటి సతీష్, అద్దెపల్లి గంగరాజు , చెక్కారమేష్, పక్కి మణి బాల తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ సేవా పురస్కార అవార్డు గ్రహీత తహశీల్దార్ దివాకర్ కు ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రెవెన్యూ సేవలను ముందంజలోకి తీసుకు వచ్చిన అమలాపురం తహసీల్దార్ వాసా సామ్యూల్ దివాకర్ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులు,ఉద్యోగులు, సిబ్బంది తహసీల్దార్ దివాకర్ ను దుస్సాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో రెవెన్యూ సిబ్బంది తోపాటు నాయకులు తిక్కిరెడ్డి నేతాజీ, ఆశెట్టి ఆదిబాబు పలువురు ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## ఉన్నత ఉద్యోగాల్లో బీసీ బిడ్డలు...ఇదే కూటమి లక్ష్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత
- త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్
- బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణిస్తాం
- గొల్లపూడి బీసీ భవన్ లో సివిల్స్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన మంత్రిసవిత
- అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ

ఉన్నత ఉద్యోగాల్లో బీసీ బిడ్డలు స్థిరపడి, పాలనలో కీలక భూమిక పోషించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసమే సివిల్ సర్వీసెస్, డీఎస్సీ, ఇతర పోటీ పరీక్షల కు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందజేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరం గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ కోచింగ్ సెంటర్ ను మంగళవారం మంత్రి సవిత సందర్శించారు. ఈ సందర్భంగా బీసీ అభ్యర్థులకు వివిధ సబ్జెక్టులకు చెందిన 43 రకాల మెటీరియల్ ను వారికి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలో ఉండే కీలక స్థానాల్లో బీసీ యువత ఉండాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమ న్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే సివిల్ సర్వీసెస్, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. 16,457 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయగా నే, బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఆఫ్ లైన్ కోచింగ్ ప్రారంభించామన్నారు. ఇంటి వద్ద ఉండే మహిళలకు, పార్ట్ టైమ్ ఉద్యోగం చేసు కునే బీసీ అభ్యర్థుల కోసం ఉచిత ఆన్ లైన్ కోచింగ్ కూడా నిర్వహించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 300ల మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారన్నారు. గతేడాది ఉచిత సివిల్స్ కోచింగ్ కూడా నిర్వహించామన్నారు. సివిల్స్ కోచింగ్ తీసుకున్నవారిలో పలువురు గ్రూప్ –1, రైల్వే, బ్యాంకులు వంటి



రంగాల్లో నూ ఉద్యోగాలు సాధించారన్నారు. గతేడాది మాదిరిగా ఈ ఏడాది కూడా వందమంది బీసీ అభ్యర్థులకు ఉచిత సివిల్స్ కోచింగ్ అందజే స్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో 700ల మంది పాల్గొనగా, వారిలో వంద మంది అర్హత సాధించారన్నారు. ఎంపిక మహిళ, పురుష అభ్యర్థులకు వేర్వేరుగా వసతి సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ కు చెందిన లా ఎక్స్ లెన్స్ ఐఎఎస్ అకాడమీ ద్వారా నిష్ణాతులైన అధ్యాపకులతో సివిల్స్ కోచింగ్ అందజేస్తున్నామన్నారు. కార్పొరేట్ సంస్థల కంటే ధీటుగా పౌష్టికాహారంతో కూడిన విద్యా బోధన అందిస్తున్నామన్నారు. ఏసీ తరగతి గదులు, డిజిటల్ లైబ్రరీ వంటి అధునాతన సదుపాయలు కల్పిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా వివిధ సబ్జెక్టులతో కూడిన మెటీరియ ల్ ను అభ్యర్థులకు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను వినియో గించుకుని, బీసీ అభ్యర్థులు ఐఎఎస్ లుగా ఎంపికవ్వాలని మంత్రి సవిత సూచించారు. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ రానుందని, ఈ పోటీ పరీక్షకు కూడా ఉచిత కోచింగ్ అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మంత్రి సవిత ముచ్చటించారు. శిక్షణ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకుని, ఐఎఎస్ లు స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున. ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు ఎం.ఈశ్వరరావు, పేరేపి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జేఏసీ అమరావతి ఆవిర్భావ మహాసభకు కాకినాడ జిల్లా నుండి భారీగా తరలి రండి ఉద్యోగులు ఉపాధ్యాయులు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఉద్యోగులు హాజరుకండి

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

ఏపీ జెఏసి అమరావతి ఏర్పడి ఇప్పటికి దశాబ్ద కాలం పూర్తి అయిన సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి ఆవిర్భావ మహాసభ విజయవాడ నగరం నందుగల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఫిబ్రవరి 5వ తారీఖున ఉదయం 9 గంటలకు జరగనుందని, ఉదయం 9 గంటల కు స్థానిక లెనిన్ సెంటర్ నుండి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ సభా ప్రాంగణం వరకు జరగనున్నదని, సదరు ర్యాలీ మరియు మహాసభకు ఏపీజేఏసీ అమరావతి అనుబంధ సంఘాలు లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు మరియు కార్మికులు వందలాదిగా కాకినాడ జిల్లా నుండి పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఏపీజేఏసీ అమరావతి కాకినాడ జిల్లా శాఖ చైర్మన్ మరియు జనరల్ సెక్రటరీలు కోరి యున్నారు.

ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం చే ఏర్పాటు చేయబడిన మంత్రుల కమిటీ సభ్యులైన రాష్ట్ర ఆర్థిక శాఖా మాత్యులు పయ్యావుల కేశవ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ అనేకమంది ఐఏఎస్ ఉన్నతాధికారులు పాల్గొననున్నారు.

ఉద్యోగులకు ప్రభుత్వం నుండి ఇప్పటివరకు రావలసిన పెండింగ్ బకాయిలు, 12వ పిఆర్సి మరియు ఐ ఆర్ లు ఆర్థిక మరియు ఆర్థికేతర ప్రయోజనాలు సాధించుకొనుటకు ఉద్యోగులు వేలాదిగా తరలివచ్చి మన ఐక్యతను మరియు బలాన్ని ప్రదర్శించి ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని రాయితీలు సాధించుకోవడానికి మహాసభ ను జయప్రదం చేసుకొనటం అత్యావశ్యకమని కావున సదరు మహాసభకు హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

# మహిళా ఉద్యోగినిపై ఎమ్మెల్యే అత్యాచారం చేయడం దుర్మార్గం

- అధికార మదంతో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బరితెగింపు
- మహిళా ఉద్యోగినిపై అత్యాచారం, అబార్షన్లు, బెదిరింపులు
- కూటమి ఎమ్మెల్యేలు మహిళల జీవితాలతో ఆడుకుంటున్నారు
- ఈ ప్రభుత్వంలో నిందితులు బయట... బాధితులపైనే కేసులు
- మహిళల జోలికి వస్తే తాట తీస్తానన్న పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదు
- మహిళా హోం మంత్రి ఉన్న రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు
- ప్రభుత్వం తప్పు చేసిన వారిని శిక్షించక పోవడంతో అరాచకాలకు అంతు లేదు
- ఈ ప్రభుత్వంలో మహిళలపై రోజుకు 70--80 దారుణ ఘటనలు జరుగుతున్నాయి
- అరవ శ్రీధర్‌పై సుమోటో కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలి
- ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

ప్రజాభూమి ప్రతినిధి–తాడేపల్లి

మహిళా ఉద్యోగినిపై ఏడాదిన్నర కాలంగా అత్యాచారం, బెదిరింపులు, మానసిక హింసకు పాల్పడిన రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చర్యలు అత్యంత దుర్మార్గమని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె, కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, అధికార మదంతో ఎమ్మెల్యేలు మహిళల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ధ్వజమెత్తారు.

ప్రెస్‌మీట్‌లో వరుదు కళ్యాణి ఇంకా ఏం మాట్లాడారంటే "రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కీచక పర్వం దేశం మొత్తం చూసింది. ఆయనపై విడుదలైన వీడియోలు జుగుప్సాకరంగా ఉన్నాయి. ఒక మహిళా ఉద్యోగినిని ట్రాప్ చేసి, లోబరుచుకొని అత్యాచారం చేయడం, గర్భవతి అయ్యాక అబార్షన్ చేయించడం, బెదిరింపులు, దాడులు చేయడం చూశాం. ఈ ఘటనలు చూస్తే కూటమి ఎమ్మెల్యేలు ఎంత బరితెగించారో అర్థమవుతోంది. గత 20 నెలలుగా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, ఆ పార్టీ కార్యకర్తలు తప్పుడు పనులు చేస్తే చట్టం శిక్షిస్తుందనే భయం లేకుండా మహిళల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, వేధింపులు జరుగుతున్నా ఒక్కరిపై కూడా గట్టి చర్యలు లేవు. బాధితులపైనే తప్పుడు కేసులు పెడుతున్నారు.

**ఒక్క ఘటనలోనూ గట్టి చర్యలు లేవు**

ఇటీవలే మంత్రి సంధ్యారాణి పీఏ వ్యవహారంలో ప్రభుత్వ ఉద్యోగినిని దారుణంగా లోబరుచుకొని వేధించిన ఘటన చూశాం. ఆ మహిళకు న్యాయం జరుగుతుందేమో అనుకున్నాం. కానీ నిందితురాలు జైల్లో ఉంది, నిందితుడు మాత్రం స్వేచ్ఛగా తిరుగుతున్నాడు. ఇదేనా మహిళలకు ఇచ్చే రక్షణ. సంక్రాంతి సందర్భంగా స్టేజీపై డ్యాన్స్ చేస్తున్న మహిళను బట్టలిప్పి డ్యాన్స్ చేయమని ఓ ఎమ్మెల్యే పబ్లిక్‌గా చెప్పాడు. ఆ ఎమ్మెల్యేపై ఏం చర్యలు తీసుకున్నారు రాప్తాడులో 14 ఏళ్ల దళిత బాలికపై ఆరు నెలల పాటు 14 మంది టీడీపీ కార్యకర్తలు అత్యాచారం చేస్తే సరైన చర్యలు లేవు. సత్యవేడు ఎమ్మెల్యే వేధింపులకు గురైన మహిళ న్యాయం కోసం పక్క రాష్ట్రంలో ప్రెస్‌మీట్ పెట్టాల్సి వచ్చింది. తిరుపతిలో జనసేన నేత కిరణ్ రాయల్ మహిళను మోసం చేశాడు. శ్రీకాళహస్తిలో కోటా వినూత విషయంలో టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యవహారం అందరికీ తెలిసిందే. తిరువూరులో, రాప్తాడులో, ఇతర ప్రాంతాల్లో మహిళలపై జరిగిన దారుణాలపై ఈ ప్రభుత్వం మౌనం పాటిస్తోంది. జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ అనుచరుల వేధింపులకు గురై ఒక మహిళ ఆత్మహత్య చేసుకుంది. తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు వేధింపులతో ఓ మహిళా వీఆర్వో ఆత్మహత్యాయత్నం చేసింది. ఒక్క ఘటనలోనూ గట్టి చర్యలు లేవు. అందుకే కూటమి నేతలు అధికార మదంతో మహిళల జీవితాలతో ఆడుకుంటున్నారు.

**పవన్ కళ్యాణ్..ముందు మీ ఎమ్మెల్యే తాట తీయండి**

రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఒక మహిళా ఉద్యోగినిని ట్రాప్ చేసి, పెళ్లి చేసుకుంటానని మోసం చేసి, బెదిరించి, కొట్టి, ఐదుసార్లు అబార్షన్ చేయించాడు. లొంగకపోతే మూడేళ్ల కుమారుణ్ని చంపుతానని బెదిరించాడు. ఆమె ఎంత బాధపడి ఇవాళ వీడియోలతో బయటకు వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. మహిళలపై చెయ్యి వేస్తే తాట తీస్తానని పవన్ కళ్యాణ్ పెద్ద పెద్ద డైలాగులు చెప్పారు. ఇప్పుడు మీ ఎమ్మెల్యే మహిళను ఇంత దారుణంగా వేధించాడు. ముందు మీ ఎమ్మెల్యే తాట తీయండి. సుమోటోగా కేసు నమోదు చేయండి. అరెస్ట్ చేయించండి.

**చంద్రబాబూ.. సినిమా డైలాగ్స్ వద్దు**

ఎవరైనా మహిళ జోలికి వస్తే అదే చివరి రోజు అని చంద్రబాబు అంటారు. ఇన్ని ఘటనల్లో ఎవరికది చివరి రోజు అయ్యింది సినిమా డైలాగులు కాదు... దోషులను శిక్షించాలి. ఇంకొకరికి భయం ఉండాలి. మహిళా హోం మంత్రి అనిత పదవి వైయస్ జగన్‌ను తిట్టడానికేనా వైయస్ఆర్‌సీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడానికేనా మహిళలపై ఇంత దారుణాలు జరుగుతుంటే హోం మంత్రి ఏం చేస్తున్నారు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై కేసు పెట్టండి. నడిరోడ్డుపై నడిపించండి.

**స్పీకర్ ఎందుకు స్పందించడం లేదు**

స్పీకర్ ప్రతి మీటింగ్‌లోనూ నో వర్క్, నో పే అంటూ ప్రవచనాలు చెబుతుంటారు. రాజ్యాంగంలోని సూత్రాల గురించి మాట్లాడుతుంటారు కదా. ఈ ప్రభుత్వంలో కూటమి ఎమ్మెల్యే ఒక మహిళపై ఇంత దారుణంగా వ్యవహరిస్తే స్పీకర్ ఎందుకు స్పందించడం లేదు. ప్రతిపక్ష నాయకులపై మాత్రమే మీరు కామెంట్స్ చేస్తారా మీ కూటమి ఎమ్మెల్యేల అరాచకాలపై స్పీకర్ స్పందించరా.

లోకేష్‌కు మహిళలపై గౌరవం ఉంటే శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలి. లోకేష్ మహిళలంటే మాకు గౌరవం అని ప్రతీ మీటింగ్‌లో గొప్పలు చెబుతుంటారు. మరి మీ కూటమి ఎమ్మెల్యేలు మహిళలపై ఇలాంటి దారుణాలకు పాల్పడుతుంటే ఏ చర్యలు తీసుకుంటారు అరవ శ్రీధర్‌ను సస్పెండ్ చేయాలి. ఎమ్మెల్యేగా డిస్క్వాలిఫై చేయాలి. బాధిత కుటుంబాలకు వైయస్ఆర్‌సీపీ వెన్నుదన్ను

మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై వైయస్ఆర్‌సీపీ ఎప్పుడూ పోరాడుతోంది. మా అధినేత వైయస్ జగన్ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. ఈ ఘటనలో బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు వైయస్ఆర్‌సీపీ వెన్నుదన్నుగా ఉంటుంది. అరవ శ్రీధర్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలి. జనసేన నుంచి సస్పెండ్ చేయాలి. ఎమ్మెల్యేగా డిస్క్వాలిఫై చేయాలి. మహిళా కమిషన్ సుమోటోగా చర్యలు తీసుకోవాలని "ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు.

ప్రజాభూమి
జనరల్ 15
బుధవారం 28, జనవరి 2026

# క్రీడలతో శారీరక మానసిక వికాసం సాధ్యం

**ఎం.ఎస్ఎన్ చారిటీస్ క్రీడా సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



మహదాత మల్లాడి సత్యలింగం నాయకర్ 111వ వర్ధంతిని పురస్కరించుకుని ఎం.ఎస్?.ఎన్ చారిటీస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు సిబ్బందికి వైభవంగా క్రీడా సంబరాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. పుస్తక విద్యతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరమన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించడం నేర్పేది క్రీడలేనని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని ప్రేరణాత్మకంగా అన్నారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ మ్యాచ్?ను ఎమ్మెల్యే ప్రారంభించారు. చైర్మన్ ఎలెవన్ మరియు ఈ.వో ఎలివన్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. విద్యార్థులకు పరుగు పందెం, క్రికెట్, షాట్?పుట్, కబడ్డీ, మ్యూజికల్ చైర్స్ వంటి పోటీలు నిర్వహించగా, సిబ్బందికి క్రికెట్, చెస్, క్యారమ్స్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్?.ఎన్ చారిటీస్ చైర్మన్ మల్లాడి కార్తిక నాయకర్, అసిస్టెంట్ కమిషనర్ కరస్పాండెంట్ చాగంటి సురేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు నులుకుర్తి సత్యసాయి, రాళ్ళపూడి ప్రకాష్, పి. లక్ష్మీప్రసన్న, పి. దుర్గాప్రసాద్, పి. రాంజీ, ఎం. దుర్గప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉషా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్. సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ సోమరాజు, ఎన్.టి.వి అవధాని, హోత చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు. క్రీడా కార్యక్రమాలను వ్యాయామ ఉపాధ్యాయులు వి. గోవింద, ఫిజికల్ డైరెక్టర్ మహాలక్ష్మీ సమర్థవంతంగా నిర్వహించారు. క్రీడాస్ఫూర్తితో విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కూటమి ప్రభుత్వం చేస్తున్నాన అరాచకాలను ప్రతి కార్యకర్త ప్రశ్నించాలి..

**జగ్గంపేట వైసిపి ఇంచార్జ్ నాయకులు మాజీ మంత్రి తోట నరసింహం.**

**ప్రజా భూమి ప్రతినిధి గండేపల్లి.**



మండల కేంద్రమైన గండేపల్లి లో మండల పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రతి కార్యకర్త ప్రశ్నించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి రెడ్ బుక్కు పాలన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ప్రజలకు అందించిన నవరత్నాలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని ప్రజలకు అనేక విధాలుగా నేరుగా ఎకౌంట్లో డబ్బులు వేసి పేదరికం రూపుమాపారని ప్రతివారు సంక్రాంతి వచ్చేసరికి జేబు నిండా డబ్బులు ఉండేయని పండుగలు ఎంతో వైభవంగా జరుపుకునే వారన్నారు. పార్టీకి పూర్వ వైభవం రావాలంటే గ్రామస్థాయి నుండి కార్యకర్తలను సమైక్య పరచాలని రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కొనే సత్తా ప్రతి కార్యకర్తకు మనోధైర్యం కల్పించాలనీ రాబోయే రోజుల్లో కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేసే వైఎస్ఆర్ పార్టీని విజయపథంలో నడిపించాలని కోరారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గత నాలుగు రోజుల క్రితం మాట్లాడుతూ తోటవారిని కించపరిచేలా మాట్లాడారని జగ్గంపేటకు తోటవారు ఏమీ చేయలేదని తోట వారు చేసింది సున్నా అని తేల్చి చెప్పారు అది చెప్పటానికి నియోజకవర్గంలో తోట వారు జగ్గంపేటకు చేసింది ఏమిటని ప్రజలు చెప్పుకోవాలని తమ డప్పు తమరు కొట్టుకోవడం తగదన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ,మంత్రిగా, ఎంపీగా కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందని ఉదాహరణకు డిగ్రీ కాలేజ్, ఫిల్టర్ వాటర్, సాగునీరు, పుష్కరకాల లిఫ్టులు ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జగ్గంపేటకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తోటరాంజి, ఎంపీపీ చల్లగళ్ల దొరబాబు, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షులు రావుల రాజా, పరిమి వెంకటేశ్వరరావు, కుంచే చినబాబు, తాళ్లూరి మధు కుమార్, కరటూరి శ్రీనివాస్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## చిల్లకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన చేసిన నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వెజంద్ల



**. రౌడీయిజంపై కఠిన చర్యలు**
**. ట్రాఫిక్ నిబంధనలు పై హెచ్చరిక**
**. మహిళల భద్రతే ప్రాధాన్యత**

**ప్రజా భూమి ప్రతినిధి – చిల్లకూరు**

నెల్లూరు జిల్లా చిల్లకూరు పోలీస్ స్టేషన్ ను మంగళవారం నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వెజంద్ల ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను తనిఖీ పెండింగ్?లో ఉన్న కేసుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.అనంతరం శాంతిభద్రత మరియు ప్రజల భద్రతపై పోలీసు సిబ్బందికి పలు కీలక సూచనలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో రౌడీయిజాన్ని, అసాంఘిక కార్యకలాపాలను ఎంతమాత్రం సహించే ప్రసక్తే లేదని, అల్లరి మూకలపై ఉక్కుపాదం మోపుతామని ఆమె హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.?మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.జిల్లాలో మహిళల రక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా తక్షణమే స్పందించాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి, వారి సమస్యలను పరిష్కరించే ఫ్రెండ్లీ పోలీస్ సిస్టమ్ ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తేలేదని ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ అజిత వెజెండ్ల కోరారు ఈ కార్యక్రమం లో గూడూరు డీఎస్పీ గీతా కుమారి, గూడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, చిల్లకూరు ఎస్సై సురేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ ను కలిసిన మాజీ మంత్రి జోగి రమేష్ ఆయన సోదరుడు జోగి రాము, కుటుంబసభ్యులు



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ ను మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రాము, కుటుంబ సభ్యులు తాడేపల్లి నివాసంలో కలిశారు. నకిలీ మద్యం కేసులో అరెస్టై 83 రోజుల పాటు జైల్లో ఉండి ఇటీవలే జోగి రమేష్, రాము విడుదలయ్యారు. తమను, తమ కుటుంబాన్ని అక్రమ కేసులతో టీడీపీ ప్రభుత్వం ఇబ్బందిపెట్టిన తీరును జోగి సోదరులు వైయస్? జగన్?కు వివరించారు. వైఎస్సార్సీపీ నాయకులు, క్యాడర్? ఎవరూ అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, ధీటూగా ఎదుర్కొందామని వైయస్? జగన్? భరోసానిచ్చారు. పార్టీ లీగల్ సెల్ నుంచి అవసరమైన న్యాయ సహాయం అందుతుందన్నారు. ఈ సందర్భంగా జోగి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకుని వారందరికీ వైయస్? జగన్? ధైర్యం చెప్పారు.

## ఏపీ జేఏసీ అమరావతి ఆవిర్భావ మహాసభకు కాకినాడ జిల్లా నుండి భారీగా తరలి రండి..

**ఉద్యోగులు ఉపాధ్యాయులు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు హాజరుకండి**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**

ఏపీ జెఏసి అమరావతి ఏర్పడి ఇప్పటికి దశాబ్ద కాలం పూర్తి అయిన సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి ఆవిర్భావ మహాసభ విజయవాడ నగరం నందుగల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఫిబ్రవరి 5వ తారీఖున ఉదయం 9 గంటలకు జరగనుందని, ఉదయం 9 గంటల కు స్థానిక లెనిన్ సెంటర్ నుండి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ సభ ప్రాంగణం వరకు జరగనున్నదని, సదరు ర్యాలీ మరియు మహాసభకు ఏపీజేఏసీ అమరావతి అనుబంధ సంఘాలు లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు మరియు కార్మికులు వందలాదిగా కాకినాడ జిల్లా నుండి పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఏపీజేఏసీ అమరావతి కాకినాడ జిల్లా శాఖ చైర్మన్ మరియు జనరల్ సెక్రటరీలు కోరి యున్నారు.

ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం చే ఏర్పాటు చేయబడిన మంత్రుల కమిటీ సభ్యులైన రాష్ట్ర ఆర్థిక శాఖా మాత్యులు పయ్యావుల కేశవ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ అనేకమంది ఐఏఎస్ ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం నుండి ఇప్పటివరకు రావలసిన పెండింగ్ బకాయిలు, 12వ పిఆర్సి మరియు ఐ ఆర్ లు ఆర్థిక మరియు ఆర్థికేతర ప్రయోజనాలు సాధించుకొనుటకు ఉద్యోగులు వేలాదిగా తరలివచ్చి మన ఐక్యతను మరియు బలాన్ని ప్రదర్శించి ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని రాయితీలు సాధించుకోవడానికి మహాసభ ను జయప్రదం చేసుకొనుట అత్యావశ్యకమని కావున సదరు మహాసభకు హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీల స్వాధీనం

**జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి ఫణి భూషణ్ రెడ్డి**

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



జిల్లా గనులు భూగర్భ శాఖ వారి ఆధ్వర్యంలో, శాఖకు చెందిన సాంకేతిక సిబ్బంది, స్థానిక రెవెన్యూ మరియు పోలీసు శాఖ బృందాలతో కలిసి మంగళవారం దేవరపల్లి గ్రామంలో ఆకస్మిక సంయుక్త తనిఖీలు నిర్వహించడం జరిగిందనీ జిల్లా గనులు & భూగర్భ శాఖ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి తెలియ చేశారు.

ఈ తనిఖీల సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏపీ 39 డబ్ల్యూ ఈ 4149 మరియు ఏపీ 39 డబ్ల్యూ బి 8555 నంబర్లతో ఉన్న రెండు లారీలను గుర్తించి తనిఖీ చేయడం జరిగిందన్నారు. వాహనాల డ్రైవర్లను వే బిల్లులు చూపమని అడగగా, తమ వద్ద ఎటువంటి బిల్లులు లేవని తెలిపారు.జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయ రికార్డుల పరిశీలనలో, సదరు రెండు వాహనాలు అంతరాష్ట్ర ఇసుక అక్రమ రవాణా కార్యకలాపాలలో పాల్గొన్నట్లు నిర్ధారణ కావడంతో, తెలంగాణ రాష్ట్రంలో ఆయా వాహనాలపై ఎఫ్.ఐ.ఆర్?లు నమోదు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఏపీ ఎస్ఎంఎస్ పోర్టల్?లో కూడా ఆ రెండు వాహనాలను బ్లాక్ చేయడం జరిగింది. అనంతరం, అక్రమ ఇసుక రవాణా చేసినందుకు తదుపరి చర్యల నిమిత్తం సదరు రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని, దేవరపల్లి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్?కు భద్రపరచుటకు అప్పగించడం జరిగింది. ఈ వాహనాలపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయబడుతుందని అధికారులు తెలిపారు.ఇకపై ఏ వాహనమైనా అంతరాష్ట్ర ఇసుక అక్రమ రవాణాలో పాల్గొన్నట్లయితే, సంబంధిత వాహనాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సంయుక్త తనిఖీలలో రాజమహేంద్రవరం జ్యోతిర్మయి, రాయల్టీ ఇన్స్పెక్టర్, మనీషా, శైలజ, గనులు భూగర్భ శాఖ సిబ్బంది, స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు మరియు దేవరపల్లి పోలీస్ స్టేషన్?కు చెందిన ఏఎస్?ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి**

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మి ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహము, ఎస్టీ బాలికల వసతి గృహము, ఆర్ట్స్ కాలేజ్ వద్ద గల బీసీ బాలికల వసతి గృహము మరియు గణేష్ చౌక్ వద్ద గల బీసీ బాలికల వసతి గృహాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న విద్యార్థినులతో మాట్లాడి వారి బాగోగులు, వసతి సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. వసతి గృహాలలో సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా, ఆహార పట్టిక ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.క్రమశిక్షణ, సహనశీలత మనిషికి ఉండవలసిన ముఖ్యమైన లక్షణాలని, వీటిని అలవరుచుకుంటే జీవితంలో మంచి స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలలో ఏవైనా సమస్యలు ఉన్నా, లేదా న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్?లైన్ నెంబర్ 15100 ను సంప్రదించాలని సూచించారు.

## ట్రూ అప్ చార్జెస్ సమస్యలపై వినతులు స్వీకరణ

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



ఏపీ ఈ ఆర్ సి ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ఆఖరి రోజు అయిన మంగళవారం తూర్పుగోదావరి సర్కిల్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో విద్యుత్ బిల్లులు మరియు ట్రూ అప్ చార్జెస్?కు సంబంధించిన సమస్యలను లాయర్ డి. వెంకటేశ్వరరావు తెలియ చేయడం జరిగిందని ఏపీఈపి డీసిఎల్ ఎస్ ఈ కే.తిలక్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రూ అప్ చార్జెస్ అంశంలో ముఖ్యంగా అద్దెకు నివసించే వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. గతంలో అదే ఇంటిలో నివసించిన వినియోగదారులు వినియోగించిన అధిక విద్యుత్ వినియోగం కారణంగా ఏర్పడిన ట్రూ అప్ చార్జెస్ ప్రస్తుతం అద్దెకు నివసిస్తూ తక్కువ విద్యుత్ వినియోగం కలిగిన వినియోగదారులపై భారం పడుతున్నందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ ట్రూ అప్ చార్జెస్?ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయవలసినదిగా ఆయన ఏపీ ఈ ఆర్ సి ను కోరారు. దీనిపై స్పందించిన ఏపీ ఈ ఆర్ సి చైర్మన్ ఈ అంశాన్ని సానుకూలంగా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు

## వైభవంగా ఫేర్వెల్ పార్టీ



కడప జిల్లా, బి.మటం మండలం, కందిమల్లాయపల్లెలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ అద్భుతంగా, సంతోషకరంగా జరిగింది. ఈ కార్యక్రమం సోమవారం రాత్రి ఇక్కడ జోడించండిరి మధ్యాహ్నం స్కూల్ ప్రాంగణంలో నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ.లక్ష్మణస్వామి రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం విజయవంతమైంది.



కార్యక్రమంలో ఎఫ్ఎస్సి ప్రధానోపాధ్యాయులు వై.విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ పి.డి.పుష్పలత, స్కూల్ అసిస్టెంట్ సుమత, పి.ఎస్.పరిమళ, బి.ఎస్.కమల్ బి, ఇంగ్లీష్ అసిస్టెంట్ సంధ్యారాణి, ఇంగ్లీష్ అసిస్టెంట్ కళాభారతి వంటి అధ్యాపకులు అందరూ పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు భారీ సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రధానోపాధ్యాయులు ఓ.లక్ష్మణస్వామి రెడ్డి విద్యార్థులకు ప్రసంగిస్తూ, "మన పాఠశాల గతంలో చాలా మంచి ఫలితాలు సాధించింది. మీరు మరింత కష్టపడి చదువుకుంటే, రాష్ట్రవ్యాప్తంగా మొదటి స్థానం సంపాదించవచ్చు. శిక్షణ, క్రమశిక్షణ, స్వాతంత్ర్యం మీరు అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. ఎఫ్ఎస్సి ప్రధానోపాధ్యాయులు వై.విజయలక్ష్మి గారు "పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రోజూ టైమ్ టేబుల్ పాటించండి.





ఆరోగ్యం, ఆహారం, విశ్రాంతికి శ్రద్ధ పెట్టండి. మీ స్వప్నాల కోసం కష్టపడండి" అని సలహా ఇచ్చారు. ఫిజికల్ డైరెక్టర్ పి.డి.పుష్పలత శారీరక ఆరోగ్యం, క్రీడలపై ఒత్తిడి చేస్తూ, స్కూల్ అసిస్టెంట్లు సుమత పి.ఎస్.పరిమళ, బి.ఎస్.కమల్ బి, ఇంగ్లీష్ అసిస్టెంట్లు సంధ్యారాణి, కళాభారతి గారులు కూడా విద్య, భాషా నైపుణ్యాలు, జీవిత విలువలపై విలువైన సూచనలు అందించారు. విద్యార్థులంతా సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని, తెలుగు భక్తిగీతాలు, ఫ్యూషన్ నృత్యాలు, స్కిట్లు, గ్రూప్ సాంగ్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుని, సాంస్కృతిక విలువలను ప్రదర్శించింది. చివరిగా అధ్యాపకులు విద్యార్థులకు స్మృతి చిహ్నాలు, శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఏ ఎమ్ సి చైర్మన్ బచ్చు శేఖర్ జన్మదిన వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ**



కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సమాజసేవకుడు బచ్చు శేఖర్ జన్మదిన వేడుకలు కాకినాడలో అత్యంత ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించబడ్డాయి. అభిమానుల అభినందనలు, బంధు మిత్రుల ఆశీర్వాదాలు, రాజకీయ నాయకుల ఆత్మీయ పలకరింపుల మధ్య కోలాహల వాతావరణంలో ఈ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమానికి స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండ బాబు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి బాసట గా నిలుస్తూ అధికారం లేని రోజుల్లో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు గా పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి ఎనలేని సేవలు అందించిన శేఖర్ అంకితభావ సేవలకు పార్టీ అధికారం లోకి రాగానే మార్కెట్ కమిటీ చైర్మన్ హోదాతో గౌరవించడం జరిగిందని తెలిపారు. సామాన్య కుటుంబాల సంక్షేమం, రైతుల అభివృద్ధి, మార్కెట్ వ్యవస్థ పటిష్టత లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా బచ్చు శేఖర్?కు ప్రత్యేక గుర్తింపు ఉంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్?గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రైతులకు న్యాయమైన ధరలు, సౌకర్యాల కల్పన, మార్కెట్ మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఎమ్మెల్యే కొండ బాబు ఈ సందర్భంగా కొనియాడారు. అలాగే ఆర్య వైశ్య సమాజ సంక్షేమం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని, విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక సేవ రంగాల్లో బచ్చు శేఖర్ నిరంతర శ్రమ జీవిగా నిలుస్తున్నారని నాయకులు ప్రశంసించారు. రాజకీయ జీవితంలో ఉన్నప్పటికీ సేవాభావాన్ని మరవకుండా ప్రజల మధ్య ఉండడం ఆయన ప్రత్యేకతగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ బచ్చు శేఖర్?కు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో సేవ చేసే అవకాశం రావాలని ఆకాంక్షించారు. అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినాన్ని వ్యక్తిగత సంబరంగా కాకుండా సేవా కార్యక్రమాలకు అంకితం చేయాలనే భావనతో ముందుకు సాగుతున్న బచ్చు శేఖర్, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఈ వేడుకలు మరోసారి చాటిచెప్పాయి. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తనయుడు మోహన్ వర్మ, టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, భానులింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మళ్ళ చిన్నా, జిజి హెచ్ హెచ్ డి ఎస్ మెంబర్ అమన్ జైన్, ఏ పి స్టేట్ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గరగ సాయిబాబా, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఎనిమి రెడ్డి మాల కొండయ్య, దంగేటి సతీష్, అద్దెపల్లి గంగరాజు , చెక్కా రమేష్, పక్కి మణి బాల తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారిచే జారీ చేసిన నోటిఫికేషన్లకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రికార్డ్ అసిస్టెంట్ (నోటిఫికేషన్ నెం.1/2026), డేటా ఎంట్రీ ఆపరేటర్ (నోటిఫికేషన్ నెం.2/2026), ఫ్రంట్ ఆఫీస్ కో--ఆర్డినేటర్ (నోటిఫికేషన్ నెం.3/2026) పోస్టులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ జనవరి 30 తేది సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.